సూర్య 19వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 28 డిసెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 19 | సంచిక 68
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం శుక్లపక్షం అష్టమి ఉ.7.35, రేవతి తె.4.03, వర్జ్యం సా.4.36 నుంచి 6.08 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.53 నుంచి 4.37 వరకు

## కాంగ్రెస్‌లో దిగ్విజయ్
# ప్రకంపనలు

● బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై దిగ్విజయ్ ప్రశంసలు ● మరో తలనొప్పిగా మారిన డిగ్గుభాయ్ వ్యవహారం ● మొన్నటివరకు కేంద్రం, మోడీపై ప్రశంసలు కురిపిస్తూ వచ్చిన శశిథరూర్


6 లో

కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ హస్తం పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టింది. ప్రధాని నరేంద్ర మోడీ పాత ఫొటోను షేర్ చేస్తూ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత బలాన్ని ఆయన ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ ఈ పోస్ట్ చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకొన్నది. కాంగ్రెస్ సీనియర్ నేత అయిన దిగ్విజయ్ సింగ్ 1990ల నాటి ఓ అరుదైన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అందులో బీజేపీ దిగ్గజం ఎల్కే అద్వాణి కుర్చీలో కూర్చొని ఉండగా, ఆయన పాదాల చెంతలో నేలపై ఒక సామాన్య కార్యకర్తలా (నేటి ప్రధాని) నరేంద్ర మోదీ కూర్చొన్నారు. ఆ చిత్రం కింద దిగ్విజయ్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు.

## రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు
# పెద్ద ఎత్తున తీరుస్తాం


2 లో

● వారం వారం ఇందిరమ్మ ఇల్లుల బిల్లులు చెల్లిస్తున్నాం ● గత పాలకులు అందరినీ తాకట్టు పెట్టి 8.50 లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు చేపట్టలేదు ● ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ అల్లకల్లోలం చేసింది ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని అనంతనగర్‌లో 33/ 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించి మరో సబ్ స్టేషన్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రభుత్వం మన అందరిదీ వనరులు, సంపద పోగు చేసి ప్రతి పైసా ప్రజలందరికీ పంచుతాం తప్ప దోపిడీదారులు, పాలకుల కోసం కాదు అని అదే మా ముందున్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

## 'హెచ్1-బీ' వీసాలపై
# మోసపోవద్దు


6 లో

### అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు

వీసా దరఖాస్తుదారులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది.

## తైవాన్‌కు ఆయుధాలు
# అమ్మొద్దు


6 లో

● అమ్మితే మూల్యం చెల్లించుకుంటారు ● అమెరికాకు చైనా హెచ్చరిక ● ఇప్పటికే ఆయుధాల సరఫరాలో సహకరించిన 20 అమెరికా కంపెనీలపై ఆంక్షలు

## నాడు రాజకీయ తరగతులు
# నేడు విద్యా బుద్ధులు

● గండిపేట గుర్తులు... అలనాటి స్మృతులు ● విలువలతో కూడిన విద్యను అభ్యసించండి ● కార్యకర్తల పిల్లలకు చదవు చెప్పేందుకు విద్యా సంస్థలు స్థాపించాం ● దేశం మెచ్చే విద్యా సంస్థగా ఎన్టీఆర్ విద్యా సంస్థలు వెలుగొందాలి ● ఎన్టీఆర్ పట్టుదలే నారా భువనేశ్వరికి వచ్చింది ● ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు


3 లో

గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు.

## 2027 నాటికి 40 శాతానికి
## బంగ్లాదేశ్ ముస్లింలు


6 లో

● అసోం సీఎం హిమంత వ్యాఖ్యలు ● అసోంలో సగటున 4శాతం పెరుగుతున్న బంగ్లా ముస్లింలు ● ఇది అసోం అస్థిత్వానికి ముప్పుగా పరిణమిస్తోంది ● ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడి హెచ్చరిక

అసోం జనాభాలో వేగంగా మార్పులు జరుగు తున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

## పర్యాటక మంత్రి జూపల్లి
# వినూత్న ఆలోచన

● ఆదివాసీ గూడెం నుంచి మహానగరం వైపు.. ఆదివాసీలకు హైదరాబాద్ విజ్ఞాన యాత్ర! ● అక్కడి చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, నగర జీవన విధానాన్ని చూపిస్తాం ● ఆదివాసీ గూడేల్లో పక్కా ఇళ్ల నుంచి పలక, బలపం దాకా..అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం ● కుమ్మరికుంట ఆదివాసీలతో మంత్రి జూపల్లి ముచ్చట! ● సాంస్కృతిక మార్పిడి ద్వారా గిరిజన గూడెల వికాసం


2 లో

దివాసీలను ఆధునిక ప్రపంచంతో మమేకం చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రకృతి ఒడిలో ఉన్న మినీ కాశ్మీర్ గా పిలిచే ఉమ్మడి ఆదిలాబాద్ ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటారు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకపోవడం నన్ను కలచివేసింది. అందుకే, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు వద్ద గల కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




అవార్డు వచ్చింది అప్రకటిత కోతలకా, అధిక బిల్లులకా !

## ఎంజీనరేగా రద్దుకు దేశవ్యాప్తంగా
# ఉద్యమం

● కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్ణయం ● ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళిక ● ఉద్దేశపూర్వకంగానే ఎస్ఐఆర్‌ను తీసుకొచ్చారన్న ఖర్గే


6 లో

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా) రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు.

## దేవాలయాల అభివృద్ధికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

● అయ్యప్ప స్వాములతో కలిసి 'పేటతుళ్లి' ఆడిన మంత్రి పొన్నం ● కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు ● శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాస్త్రోక్తంగా మండల పూజ ప్రముఖ వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## హిందువులు
# ఏకమవ్వండి


6 లో

● బంగ్లాలో పరిస్థితిపై బీజేపీ ఆందోళన ● బంగాల్లో కాగడాల ర్యాలీ

బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనలకు నిరసనగా బీజేపీ శ్రేణులు బంగాల్లోని సిలిగురిలో కాగడాల ర్యాలీ నిర్వహించాయి.




## రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తాం

# ప్రతి పైసా ప్రజలకు పంచుతాం



- వారం వారం ఇందిరమ్మ ఇల్లుల బిల్లులు చెల్లిస్తున్నాం
- గత పాలకులు అందరినీ తాకట్టు పెట్టి 8.50 లక్షల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు చేపట్టలేదు
- ఆర్థిక వ్యవస్థను బీఆర్ఎస్ అల్లకల్లోలం చేసింది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాబోయే రోజుల్లో ప్రజల అవసరాలు పెద్ద ఎత్తున తీరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లోని అనంతనగర్ లో 33/ 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించి మరో సబ్ స్టేషన్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రభుత్వం మన అందరిదీ వనరులు, సంపద పోగు చేసి ప్రతి పైసా ప్రజలందరికీ పంచుతాం తప్ప దోపిడీదారులు, పాలకుల కోసం కాదు అని అదే మా ముందున్న లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుంది ఉచితంగా 200 యూనిట్ల కరెంటు, తినడానికి సన్న బియ్యం, ఉండడానికి ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు, ఎక్కడికన్నా ప్రయాణం చేయాలంటే ఉచిత బస్సు సౌకర్యం, రైతులు పంటలు సాగు చేసేందుకు 24 గంటలు ఉచిత కరెంటు అన్నదాతలు పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 చొప్పున బోనస్, పనిచేసుకుంటాము అంటే వందరోజుల ఉపాధి కూలీ, ఆరోగ్యం బాగోలేదు అంటే ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచాం అన్ని సదుపాయాలు కల్పించి ఇది ప్రజల ప్రభుత్వం అనే నమ్మకం కలిగించాం కాబట్టే మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో 65% నుంచి 70 శాతం వరకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించారని తెలిపారు. ఆనాడు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఒక గదిలో అల్లుడు వస్తే ఎక్కడ పడుకోవాలి, మేకలను ఎక్కడ కట్టివేయాలని అవహేళన చేసిన కేసీఆర్ మాయ మాటలు చెప్పి 10 సంవత్సరాలు పరిపాలించి అదిగో ఇదిగో అని ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని డిప్యూటీ సీఎం విమర్శించారు. కానీ ఇచ్చిన మాట మేరకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐదు లక్షలతో ఒక్కో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నాం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్లు ఖర్చు చేసి నాలుగున్నర లక్షల ఇళు నిర్మిస్తున్నాం ప్రతి వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మన వనరులు మన ప్రజలకు పంచుకోవచ్చు, వాడుకోవచ్చు అని శ్రీమతి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే గత పాలకులు చేయాల్సిన పనులు చేయకుండా ఈ రాష్ట్రాన్ని, ప్రజలందరినీ తాకట్టు పెట్టి ఎనిమిదిన్నర లక్షల కోట్ల అప్పు తెచ్చి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు వంటి పథకాలు చేపట్టలేకపోయారని విమర్శించారు. తెచ్చుకున్న రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే అది కాంగ్రెస్తోనే సాధ్యమని గత ఎన్నికల్లో మేమందరం విజ్ఞప్తి చేయగా రాష్ట్ర ప్రజలు ఆలోచించి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చారని తెలిపారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం చేశారు,

పాలన వ్యవస్థ ను గాడి తప్పించారు వారు అల్లకల్లోలం చేసినా కూడా ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా చేపడుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రాష్ట్రంలోని 96 లక్షల కుటుంబాలకు ఒక్కో మనిషికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం 13,500 కోట్లు ప్రజల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. మహిళలంతా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి ప్రతి నెల 8,600 కోట్లు చెల్లిస్తుంది అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టుపెట్టి పంపిణీ చేస్తున్నాం, మహిళలను మహాలక్ష్మిలుగా చూసే ప్రభుత్వం వారికి మొదటి సంవత్సరం 26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేసిందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో 65 శాతం కుటుంబాలకు 200 యూనిట్ల కింద ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని తెలిపారు.

## ఉప ఎన్నిక వస్తే మళ్లీ విజయమే

### దానం నాగేందర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాజీనామా అంశం, ఉపఎన్నికల్లో పోటీ చేయడంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హిమాయత్‌నగర్ డివిజన్ కార్యకర్తలతో ఆయన సమావేశమై మాట్లాడారు. రాజీనామా చేసి ఉపఎన్నికలకు వెళ్లేందుకు తనకు ధైర్యం ఉందని.. అది కార్యకర్తల ద్వారా వచ్చిందని చెప్పారు. కార్యకర్తల అండతోనే ఆరు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినట్లు చెప్పారు. ఉపఎన్నిక వస్తే మళ్లీ గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. సీఎం పదవికి గౌరవం ఇవ్వడం మరిచింది బీఆర్ఎస్ నేతలే అని విమర్శించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో అగౌరవంగా మాట్లాడింది ఆ పార్టీ వాళ్లేనని మండిపడ్డారు. విమర్శలు చేస్తే.. ప్రతివిమర్శలూ ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## బ్రిటిష్ పాలన విభజించు పాలించు అన్నట్లు కొనసాగింది




- వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తి
- ఈ గీతం స్వతంత్ర పోరాటానికి ఊపిరి పోసింది
- రచించిన బంకిన్ చంద్ర చటోపాధ్యాయ ఆదర్శ ప్రాయుడు
- కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వందేమాతర నినాదం ఈ రెండు పదాలు మాత్రమే కాదు..దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించేందుకు మన పెద్దలు పడిన తపన, తాపత్రయానికి, ఇందుకోసం వారు చేసిన స్వార్థం లేని త్యాగానికి ప్రతి కానీ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అన్నారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివేక వర్ధిని కాలశాలలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడారు. మన భరతజాతి ఆత్మగౌరవానికి ప్రతీక. భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో దేశభక్తి భావనను పెంపొందించేందుకు వందేమాతరం ఒక ప్రేరణాత్మకమైన రణనినాదం. ఆ తర్వాత దేశాన్ని నిరంతరం ముందుకు నడిపిస్తున్న స్ఫూర్తి మంత్రం అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సంకల్పించిన 'వికసిత భారత' నిర్మాణ దిశలోనూ.. వందేమాతరం కొత్త శక్తిని మనకు అందిస్తుందన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ భారతమాత ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మిక వైభవాన్ని, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబించేలా 'వందేమాతరం' పదాన్ని సృష్టించారన్నారన్నారు. బ్రిటిష్ పాలకులు 'విభజించి పాలించు' విధానంతో దేశాన్ని చీల్చాలని చూసినప్పుడు, వందేమాతరం భారతీయులను ఏకం చేసిందన్నారు కులం, మతం, ప్రాంతం అన్న భేదాల్ని మరిచిపోయి 'దేశమే ప్రథమం.. మిగిలినవన్నీ తర్వాతే' అన్న భావనను పెంచిందన్నారు. ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రాణం పోసింది. 1905 బెంగాల్ విభజన ఉద్యమం నుంచి, 1942 క్విట్ ఇండియా ఉద్యమం వరకు.. ప్రతి పోరాటంలోనూ వందేమాతరం గర్జన మార్మోగిందన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చివరి శ్వాస విడిచే క్షణంలో కూడా ఉచ్చరించిన నినాదం వందేమాతరం. అది ఒక పాట కాదు అది ఒక త్యాగస్ఫూర్తి అని అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో వందేమాతరం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ.. 'ఈ ఒక్క పదంలో దేశభక్తి, ఐక్యత, త్యాగం అన్నీ దాగి ఉన్నాయి' అని చెప్పారు. దురదృష్టవశాత్తు, కొన్ని సందర్భాల్లో ఈ పవిత్ర గీతాన్ని రాజకీయంగా వివాదాస్పదం చేసే ప్రయత్నాలు జరిగాయి. వందేమాతరం అనేది ఓ పార్టీ నినాదం కాదు.

దేశ సమైక్యతను ప్రతిబింబించే స్ఫూర్తివంతమైన గేయం వందేమాతరం.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత మన గడ్డపై త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడేలా చేసిన సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కి మనం ఎప్పటికీ రుణ పడి ఉంటాం అని స్పష్టం చేశారు.

## దేవాలయాల అభివృద్ధికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- అయ్యప్ప స్వాములతో కలిసి 'పేటతుల్లి' ఆడిన మంత్రి పొన్నం
- కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధుల మంజూరు
- శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన సిద్దేశ్వర గుట్టపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం జరిగిన ఈ వేడుకకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాస్త్రోక్తంగా మండల పూజ

ప్రముఖ వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అయ్యప్ప స్వాములతో కలిసి మంత్రి భక్తిశ్రద్ధలతో 'పేటతుల్లి' (భజన నృత్యం) ఆడటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

ఆలయ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ కావాలని అయ్యప్ప స్వాములు కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. దేవాలయం మరియు భక్తి విషయాల్లో ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలి అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తామని, భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# వార్షిక నివేదిక విడుదల చేసిన సజ్జనార్



- హైదరాబాద్‌లో 15% తగ్గిన నేరాల సంఖ్య
- చట్టాన్ని ఎవరు అతిక్రమించినా వారిపై కఠిన చర్యలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ వార్షిక నివేదికను విడుదల చేశారు. హైదరాబాదులో నేరాల సంఖ్య 15% తగ్గినట్లు వెల్లడించారు. మహిళల పై నేరాలు, ఫోక్సో కేసుల సంఖ్య పెరిగాయని తెలిపారు. ఈ ఏడాది 30,690 ఎఫ్ఐఆర్ లు నమోదు కాగా గతేడాది 35944 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని వెల్లడించారు. ఈ ఏడాది176 హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి.. 166 కిడ్నాప్ కేసులు 4536 చీటింగ్ కేసులు నమోదయ్యాయన్నారు.

ఈ ఏడది మహిళలపై జరిగిన నేరాలు ఆరు శాతం పెరిగాయి. అందులో 405 అత్యాచారం కేసులు, 119 కిడ్నాప్ కేసులు నమోదయ్యాయి. చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకూడదని.. చట్టాన్ని ఎవరు ఉపేక్షించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హైదరాబాద్ పోలీసులు చాలా గట్టిగా యాక్షన్ తీసుకుంటారునన్నారు. పెట్రోలింగ్ మెరుగుగా చేయడం, నిఘా పెంచడంతో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే గ్యాంగులు కూడా తెలంగాణలోకి రావాలంటే భయపడుతున్నారు.. నగరంలో ఎక్కడ దొంగతనం చేసిన పట్టు పడతామన్న భయం ఇతర రాష్ట్రాల్లో దొంగల్లో ఉంది.. అందుకే చాలామంది నేరస్తులు నగరానికి రావాలంటే భయపడుతున్నారు.. సైబర్ క్రైమ్ పై అవేర్నెస్ తీసుకురావడంతో చాలా వరకు కేసుల సంఖ్య తగ్గాయని సీపీ తెలిపారు. సోషల్ మీడియాలో అన్ని నేరాలపై అవేర్నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. సైబర్ క్రైమ్ టీమ్ లు మెరుగ్గా పనిచేశారు.. ఈ ఏడాది 566 మంది సైబర్ నేరస్తులని అరెస్టు చేశామన్నారు. ప్రతి మంగళవారం, శనివారం ప్రజల్లోకి వెళ్లి అవేర్నెస్ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము.. హైదరాబాద్ వాసుల నుండి మంచి స్పందన ఉంది. అత్యాశకు హద్దు ఉండదు అందులో భాగంగానే కొంతమంది సైబర్ నేరస్తుల బారిన పడుతున్నారు.. డబ్బులు ఊరికే రావు అనేది ప్రజలందరూ గుర్తుంచుకోవాలి.. ఎవరు కూడా సైబర్ నేరస్తుల బారిన పడి బలి కావద్దు అని సూచించారు. 120 అకౌంట్లను సీజ్ చేసామన్నారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం తెలంగాణ ప్రభుత్వం గోల్ పెట్టుకుంది.

ఆ గోల్‌కు తగ్గట్టుగా హైదరాబాద్ పోలీసులు నార్కోటిక్స్ టాప్ ప్రయారిటీగా పెట్టుకొని పని చేస్తున్నాము.. అందుకోసమే చిన్న విందును ఏర్పాటు చేసి ఓడిసిపి ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నాము. ఈ ఏడాది 368 డ్రగ్స్ కేసులు నమోదు అయ్యాయి. ఆరున్నర కోట్ల రూపాయల డ్రగ్స్ ని సీజ్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో టీంల సంఖ్యను పెంచుతామని తెలిపారు. డ్రగ్స్ సప్లై చేసే నెట్‌వర్క్ నిషేధించేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాము. డ్రగ్స్ కు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ఉక్కు పాదం మోపపోతున్నాము.. పట్టుకున్న వారికి తగిన శిక్ష పడేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నాను. రాబోయే రోజుల్లో ఎన్‌డీపీఎస్ వింగ్ ఏర్పాటు చేసి డీసీపీ స్థాయి అధికారిని పెట్టబోతున్నాము ఈ ఏడాది 4463 మందికి శిక్షపడేలాగా చేశామన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ నగరవాసులకు పెద్ద సమస్యగా మారింది. ఈ ఏడాది రోడ్డు యాక్సిడెంట్ చాలావరకు తగ్గాయి. డ్రంక్ అండ్ డ్రైవ్ పై చాలాకాలంగా అవేర్నెస్ చేస్తూ వస్తున్నాము. 49732 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.. న్యూ ఇయర్ సందర్భంగా 126 ప్రత్యేక టీం లు పనిచేయబోతున్నాయని సజ్జనార్ వెల్లడించారు. న్యూ ఇయర్ రోజు తాగి వాహనాలు నడపొద్దని కోరుతున్నాము.. హైదరాబాద్ వాసు లు పోలీసులకు అన్ని విధాలుగా సహకరిస్తున్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా సహకరించాలని సీపీ కోరారు. డేంజరస్ డ్రైవింగ్ పై 5518 మంది పై కేసు నమోదు చేసి చార్జిషీట్లు దాఖలు చేశాము.. రాబోయే రోజుల్లో మెరుగైన పోలీసింగ్ చేయ దానికి కసరత్తు చేస్తున్నాము.. ఈ ఏడాది మాదిరిగానే 2026 ఏడాదిలో హైదరాబాద్ వాసులందరూ కూడా పూర్తిస్థాయిలో సహకరించాలని కోరుతున్నాము.. రోడ్డు ఎ హెడ్ అని వచ్చే ఏడాదికి ప్రత్యేక కార్యాచరణ పెట్టుకున్నాము.. సైబర్ క్రైమ్ ద్వారా ఈ ఏడాది 251.14 కోట్లు కొల్లగొట్టారు.. 30 కోట్లు రికవరీ చేశాం.. హైదరాబాద్ లో ఆహార పదార్థాల కల్తీ ఎక్కువగా మారింది.. ఎక్కడ అసలైందో ఏది నకలీయో తెలియని పరిస్థితి చోటు చేసుకుంది ఇందుకోసం ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశా ము.. తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ పోలీసు, దేశంలోనే నెంబర్ వన్ పోలీస్ గా మంచి పేరుగాంచింది. ఆర్థిక సంబంధాలే మానవ సంబంధాలు కావు భార్యాభర్తలు ఇష్టముంటే ఒకరికొకరు కలిసి ఉండాలి లేదా విడిపోవాలి అంతేగాని ఒకరినొకరు చంపుకోవడం కరెక్ట్ కాదని సీపీ సజ్జనార్ తెలిపారు

## అన్ని క్రీడలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం

### తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్ : రాష్ట్రంలో అన్ని క్రీడలకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని తెలంగాణ క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. యువత పెడదోవ పట్టకుండా క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. పుణె వేదికగా జరగబోతున్న గ్లోబల్ సైక్లింగ్ ఈవెంట్ ట్రోఫీ టూర్ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ టూర్ కు సంబంధించిన ట్రోఫీ , జెర్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇలాంటి గ్లోబల్ ఈవెంట్ ఇండియాలో జరగడం గర్వకారణమన్నారు బజాజ్ పుణే గ్రాండ్ టూర్ భారత్ లో తొలి క్లాస్ 2.2 అంతర్జాతీయ స్టేజ్ సైక్లింగ్ రేస్ రూపకల్పన చేసిన నిర్వాహకులను అభినందించారు. పూణే నుండి ప్రారంభం అయిన ఈ పోటీలో లో నమోదు అయిన జాతీయ, అంతర్జాతీయ జట్లు పాల్గొంటున్నాయని,

కార్యక్రమం ద్వారా భారత్ ప్రొఫెషనల్ గ్లోబల్ రోడ్ సైక్లింగ్ వ్యవస్థలో అధికారికంగా అడుగుపెట్టడం సంతోషదాయకన్నారు. ముమ్మందు తెలంగాణ రాష్ట్రం నుండి కూడా ఈ పోటీలను ప్రారంభించడానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి తెలిపారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పూణే గ్రాండ్ టూర్ ప్రారంభించడం అభినందనీయమని, ప్రభుత్వాలు ఏవైనా క్రీడలను ప్రోత్సహిస్తున్నందుకు అభినందనలు తెలపాల్సిందేనన్నారు. భవిష్యత్తులో భారత్..ప్రపంచ స్థాయి ఆమోదిత స్టేజ్ రేస్‌లను నిర్వహించగల సామర్థ్యాన్ని సాధించేందుకు ఇది తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. బజాజ్ పుణే గ్రాండ్ టూర్‌కు 40కి పైగా దేశాల నుంచి పాల్గొనడం గర్వకారణం అని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో క్రీడలకు , క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం ఇస్తున్నారని గుర్తు చేశారు.

# పర్యాటక మంత్రి జూపల్లి వినూత్న ఆలోచన



- ఆదివాసీ గూడెం నుంచి మహానగరం వైపు.. ఆదివాసీలకు హైదరాబాద్ విజ్ఞాన యాత్ర!
- అక్కడి చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద, ఆకాశహర్మ్యాలు, నగర జీవన విధానాన్ని చూపిస్తాం
- ఆదివాసీ గూడేల్లో పక్కా ఇళ్ల నుంచి పలక, బలపం దాకా.. అన్ని సౌకర్యాలు సమకూరుస్తాం
- కుమ్మరికుంట ఆదివాసీలతో మంత్రి జూపల్లి ముచ్చట!
- సాంస్కృతిక మార్పిడి ద్వారా గిరిజన గూడెల వికాసం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆదివాసీలను ఆధునిక ప్రపంచంతో మమేకం చేసేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రకృతి ఒడిలో ఉన్న మినీ కాశ్మీర్ గా పిలిచే ఉమ్మడి ఆదిలాబాద్ ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు వస్తుంటారు. కానీ, ఇక్కడే పుట్టి పెరిగిన అడవి బిడ్డలకు ఆధునిక ప్రపంచం ఎలా ఉంటుందో తెలియకపోవడం నన్ను కలచివేసింది. అందుకే, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు వద్ద గల కుమ్మరికుంట గూడెం ఆదివాసీలను ప్రత్యేక బస్సుల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, వారసత్వ సంపద,ఆకాశహర్మ్యాలు, మెట్రో రైళ్లు నగరవాసుల జీవన విధానాన్ని చూపిస్తాం అని మంత్రి ప్రకటించారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచేలా హైదరాబాద్ లో వారికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటలను కూడా చూపిస్తామని చెప్పారు. మీరు కేవలం అడవికి పరిమితం కాకూడదు, బయటి ప్రపంచాన్ని చూడాలి, జ్ఞానంతో మీ బతుకులను, మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలి అని మంత్రి ఆకాంక్షించారు. ఈ పర్యటనకు అయ్యే రవాణా, భోజన, వసతి ఖర్చులన్నీ పర్యాటక, సాంస్కృతిక శాఖ భరిస్తుందని హామీ ఇచ్చారు.

శనివారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం కుమ్మరికుంట ఆదివాసీ గూడెన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నాగరికతకు ఆమడ దూరంలో, కొండ కోనల మధ్య బతుకులీడుస్తున్న గిరిజనులతో ఆయన నేరుగా ముచ్చటించి, వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 వసంతాలు గడిచినా, నేటికీ ఆదివాసీ గూడెల్లో దుర్భర పరిస్థితులు కొనసాగడం విచారకరమనిమంత్రి జూపల్లి కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీల జీవన ప్రమాణాలు ఇంకా మెరుగుపడకపోవడంపై అధికారులతో చర్చించి, జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మీ పిల్లలను బడికి పంపి గొప్పగా చదివించాలి, అది వారి భవిష్యత్తును మారుస్తుంది. దాంతో పాటు, మీరు కూడా కనీసం సంతకం పెట్టడం నేర్చుకోవాలి. అక్షర జ్ఞానం ఉంటే అది మీకు మరింత భరోసానిస్తుంది,

అక్షరాస్యత సాధించి, జీవనప్రమాణాలను మెరుగుపరుచుకోవడమే కుమ్రం భీం, రాంజీ గోండు లాంటి మహనీయులకు మనమిచ్చే అసలైన ఘన నివాళి అని వారిలో స్ఫూర్తిని నింపారు.

చదువుకోవడానికి కావాల్సిన పలక, బలపం, ఇతర సౌకర్యాలు ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదివాసీలకు కూడు, గూడు, విద్యా, వైద్యం వంటి ప్రాథమిక అవసరాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకుంటాం అని మంత్రి స్పష్టం చేశారు. వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## కాళేశ్వరంపై కవిత సంచలన వ్యాఖ్యలు..

- బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆరోపణలు
- కృష్ణా జలాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కల్వకుంట్ల కవిత కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల పనులపై తీవ్ర విమర్శలు చేశారు. కృష్ణా జలాల్లో అన్యాయం, కాంగ్రెస్ హామీలపై అనుమానాలు వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రయోజనాలపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన జనం బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, సొంత పార్టీ నేతలు చెప్పుకుంటున్న గణాంకాలపైనే విమర్శనాస్త్రాలు సంధించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో సుమారు 25 లక్షల ఎకరాల సాగు భూమి అందుబాటులో ఉండగా, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 6.5 లక్షల ఎకరాలకు మాత్రమే నీటి పారుదల సౌకర్యం కల్పించగలిగామని ఆమె కుండబద్దలు కొట్టారు. ఈ వాస్తవ పరిస్థితిని విస్మరించి, బీఆర్ఎస్ నేతలు ప్రాజెక్టు గురించి గొప్పలు చెప్పుకోవడం ఏమాత్రం సరికాదని ఆమె ఘాటుగా హెచ్చరించారు. వట్టెం రిజర్వాయర్, పంప్ హౌస్‌లను పరిశీలించిన అనంతరం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అధికార, ప్రతిపక్ష పార్టీల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

కృష్ణా జలాల్లో తీవ్ర అన్యాయం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణా నది భౌగోళికంగా సుమారు 300 కిలోమీటర్ల మేర ప్రవహిస్తున్నప్పటికీ, ఈ ప్రాంతానికి జరగాల్సిన న్యాయం జరగలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 ఏళ్లు గడుస్తున్నా, కృష్ణా జలాల్లో మన వాటా అయిన 550 టీఎంసీలను దక్కించుకోవడంలో వెనుకబడిపోయామని పేర్కొన్నారు. కనీసం అందుబాటులో ఉన్న 299 టీఎంసీల నీటిని కూడా మనం సమర్థవంతంగా వినియోగించుకోలేకపోయామని, ఇది ఈ ప్రాంత రైతాంగానికి తీరని లోటని ఆమె అభిప్రాయపడ్డారు. నదీ జలాలు పక్కనే పారుతున్నా పొలాలకు మళ్లించలేకపోవడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# బాగా కావల్సిన వారే ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదు

- రాష్ట్ర మహిళా కమిషన్ ఎదుట హాజరైన నటుడు శివాజీ
- ఇకపై మహిళల పట్ల జాగ్రత్తగా మాట్లాడాలని సూచించిన కమిషన్
- శివాజీ చేసిన కామెంట్స్‌ను తప్పు పట్టిన నాగబాబు



హైదరాబాద్ః ఓ సినిమా ఈవెంట్లో మహిళల వస్త్రధారణ పట్ల చేసిన వ్యాఖ్యలపై నటుడు శివాజీ హైదరాబాద్లోని మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. మహిళలపై అవమానకర వ్యాఖ్యల వ్యవహారంలో శివాజీకి తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ ఇటీవల నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు శివాజీ వ్యక్తిగతంగా హాజరయ్యారు. దాదాపు 3 గంటల పాటు విచారణ : విచారణకు హాజరైన శివాజీ మహిళలపై వ్యాఖ్యల అంశంలో వివరణ ఇచ్చారు. మహిళల పట్ల జాగ్రత్తగా మాట్లాడాలని కమిషన్ సూచించింది. దాదాపు 3 గంటల పాటు విచారించిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, విచారణ అనంతరం వివరణ పత్రం అయన నుంచి తీసుకుని పంపించారు. మరో సారి ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని స్పష్టం చేశారు. కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అడిగిన వాటికి సమాధానం చెప్పానని వెల్లడించారు. ఇకపై మహిళల పట్ల చులకనగా మాట్లాడబోనని శివాజీ తెలిపారు. మాట్లాడిన మాటల్లో తప్పులు దొర్లాయి : విచారణ అనంతరం శివాజీ మాట్లాడుతూ తన పైన కుట్ర జరుగుతుందని ఆరోపించారు. తనతో పాటు సినిమా కెరియర్ ప్రారంభించిన వారె ఇదంతా చేస్తున్నారని తెలిపారు. వాఖ్యాలు చేసిన తర్వాత ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకున్నారని చెప్పారు. తనకు బాగా కావల్సిన వారు ఇంత కుట్ర చేస్తారని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరినీ నొప్పించాలని మాట్లాడలేదని జరిగిన పరిస్థితుల్లో మాట్లాడిన మాటల్లో తప్పులు దొర్లాయని చెప్పారు. తాను ఏం తప్పు చేశానని తనపై ఇంత కోపమా అని ఆవేదన వ్యక్తం చేశారు. మీ అమ్మ నాన్న మీకు ఇంట్లో మీకు జాగ్రత్తలు చెప్పరా? అని అడిగారు. ఇంతకు ముందు ఇలాంటి వాఖ్యలు ఎవరూ చేయలేదా? వారి మీద ఇలానే మాట్లాడారా అని ప్రశ్నించారు. కమిషన్ అడిగిన వాటికి సమాధానం వివరణ ఇచ్చానని తెలిపారు. ఇంకా విచారణ ఉంటే కమిషన్ ముందుకు వస్తానని వెల్లడించారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేద్దాం అని శివాజీ విజ్ఞప్తి చేశారు. నాతో కెరీర్ మొదలుపెట్టిన వారికి నాపై కోపం ఉంది. నన్ను ఇబ్బంది పెట్టాలని కొందరు జూమ్ మీటింగ్ పెట్టుకున్నారు. మీ తల్లిదండ్రులు మీకు జాగ్రత్తలు చెప్పరా?. నేను అనవసరంగా సలహాలు ఇచ్చాను. సలహాలు ఇవ్వడం మానుకోవాలని అర్థమైంది. మహిళా కమిషన్ అడిగిన వాటికి సమాధానం చెప్పాను. విచారణ కోసం మహిళా కమిషన్ మళ్లీ పిలిచినా వస్తా.– శివాజీ, సినీ నటుడు

శివాజీ చేసిన కామెంట్స్‌ను తప్పు పట్టిన నాగబాబు : శివాజీ చేసిన కామెంట్స్‌ను సినీ నటుడు, ఏపీ ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు తప్పు పట్టారు. సమాజం పురుషాధిక్య ఆలోచనలతో నడుస్తోందని, వాటి నుంచి బయటకు రావాలని, మోడ్రన్ దుస్తులు ధరించడం తప్పు కాదని అన్నారు. మహిళలపై జరుగుతోన్న అత్యాచారాలు వారి డ్రెస్‌ల వల్ల కాదని, మగవాళ్ల క్రూరత్వం వల్ల అని అన్నారు. ఈ అంశంపై తన అభిప్రాయాన్ని తెలుపుతూ ఇన్‌స్టా వేదికగా స్పందించారు.




# వందేమాతరం స్ఫూర్తితో వికసిత భారత్

● జాతి నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి ● అరుదైన చిత్రాలతో వందేమాతరం 150 ఏళ్ల గుర్తులు ● ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సంకల్పాన్ని తెలియజేసేలా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు ● ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, 27 డిసెంబర్ 2025 : వందేమాతరం అనేది కేవలం ఒక గీతం కాదని, అది భారత స్వాతంత్య్ర పోరాటానికి ప్రాణం పోసిన త్యాగస్ఫూర్తి, దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీక అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల సందర్భాన్ని గుర్తుచేసే అరుదైన చిత్రాలతో పాటు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సంకల్పాన్ని తెలియజేసేలా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కోఠిలోని వివేక వర్ధిని విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఛాయాచిత్ర ప్రదర్శనను కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

వీవీ కళాశాలలో నిర్వహించిన వందేమాతరం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగిస్తూ, వందేమాతరం నినాదం భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్యోద్యమంలో వారి తపన–త్యాగాలకు ప్రతిరూపమని పేర్కొన్నారు. సుమారు 150 సంవత్సరాల క్రితం మహాకవి బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం భారతమాత ఔన్నత్యం, ఆధ్యాత్మిక వైభవం, సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.

బ్రిటిష్ పాలకుల "విభజించి పాలించు" విధానానికి వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకం చేసిన శక్తి వందేమాతరమేనని, కులం, మతం, ప్రాంత భేదాలు మరిచి "దేశమే ప్రథమం" అన్న భావనను పెంపొందించిందని మంత్రి అన్నారు.

1905 బెంగాల్ విభజన ఉద్యమం నుంచి 1942 క్విట్ ఇండియా ఉద్యమం వరకు ప్రతి స్వాతంత్య్ర పోరాటంలోనూ వందేమాతరం నినాదం మార్మోగిందని గుర్తు చేశారు.

దేశానికి స్వాతంత్య్రం వచ్చిన 13 నెలల తర్వాత హైదరాబాద్ గడ్డపై త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడేలా చేసిన సర్దార్ వల్లభ భాయ్ పటేల్ కి మనం ఎప్పటికీ రుణ పడి ఉంటాం. 1938లో నాటి హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమాన్ని నిజాం ప్రభుత్వం నిషేధించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. వందేమాతరం గీతాన్ని ఆలపించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకున్నారని, ఆ ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, మేధావులు త్యాగాలు చేశారని మంత్రి అన్నారు.

వందేమాతరం నినాదంతో నిజాం పాలనకు వ్యతిరేకంగా వివిధ సామాజిక, జాతీయ సంస్థలు రాజకీయ భేదాలను పక్కనపెట్టి ఐక్యపోరాటం చేసిన చరిత్ర హైదరాబాదుకు గర్వకారణమని పేర్కొన్నారు. వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకుని దేశ పునర్నిర్మాణంలో, వికసిత భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు.

శ్రీమతి శృతి పాటిల్, అదనపు డైరెక్టర్ జనరల్, సీబీసీ, పీఐబీ, తన ప్రారంభ ప్రసంగంలో వందే మాతరం శాశ్వత శక్తి, భారత జాతీయ గుర్తింపును తీర్చిదిద్దడంలో దాని కీలక పాత్రను ప్రస్తావించారు. ఈ పదాలు ఆత్మ చరిత్ర పుటలను మించి విస్తరించి, తరతరాలుగా ప్రజలను ప్రేరేపిస్తూ దేశవ్యాప్తంగా లోతైన దేశభక్తి భావాన్ని పెంపొందించిందని ఆమె పేర్కొన్నారు. పార్లమెంటులో ఇటీవల గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాన్ని ఉటంకిస్తూ, భారత్ సహనశక్తి, అంతర్గత బలాన్ని ఆమె పునరుద్ఘాటించారు. ప్రతి సవాలును అధిగమించే దేశ సామర్థ్యాన్ని ప్రతిబింబించేదే వందే మాతర సారమని ఆమె వ్యాఖ్యానించారు.

వందే మాతరం ప్రయాణానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ఆమె తెలిపారు. ఈ ప్రయత్నం వందే మాతరం అసాధారణ వారసత్వాన్ని ప్రదర్శించడమే కాక, జాతీయ వాదాన్ని పునరుద్ధరింపజేయడం, పౌరులు భారతదేశంతో భావోద్వేగపరంగా, సాంస్కృతికంగా మళ్లీ అనుసంధానమయ్యేలా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆమె అన్నారు.

వందేమాతరం 150 ఏళ్ల సందర్భాన్ని గుర్తుచేసే అరుదైన చిత్రాలతో పాటు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సంకల్పాన్ని తెలియజేసేలా చేసిన ఈ ప్రత్యేక ప్రదర్శన డిసెంబర్ 31 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. సందర్శకుల కోసం



ఇంటరాక్టివ్ స్పాట్ ఆన్‌లైన్ క్విజ్‌ను ఏర్పాటు చేసి, అర్హత సాధించిన వారికి వెంటనే సర్టిఫికేట్‌ను ఇమెయిల్, మొబైల్ లేదా క్యూఆర్ ద్వారా అందించే సౌకర్యం కల్పించారు. యువతను ఆకర్షించేందుకు డిజిటల్ సెల్ఫీ కియోస్క్, సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ రాకేష్ జైస్వాల్, కార్పొరేటర్, జాంబాఘ్ డివిజన్, శ్రీ నాగేశ్ వి. రావు, జాయింట్ సెక్రటరీ, వీవీఈఎస్, శ్రీ డా. డి. విద్యాధర్, ప్రిన్సిపాల్, వి.వి. కాలేజ్,సిబిసి, పిఐబి అధికారులు, వీవీఈఎస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాడు రాజకీయ తరగతులు... నేడు విద్యా బుద్ధులు







హైదరాబాద్ : గండిపేట ప్రాంగణానికి రాగానే పాత స్మృతులు... అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ లోని గండిపేటలో శనివారం ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కాలినడకన తిరుగుతూ ఎన్టీఆర్ స్కూల్ ప్రాంగణాన్ని సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ఎన్టీఆర్ ఎడ్యుకేషనల్ సంస్థకు చెందిన విద్యార్థులు గాడ్ ఆఫ్ ఆనర్ సమర్పించారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను సీఎం చంద్రబాబు దంపతులు ఆసక్తిగా తిలకించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."గండిపేటకు వస్తే పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గండిపేట తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంగా ఉండేది. ఒకప్పుడు రాజకీయ నాయకులకు శిక్షణ ఇచ్చే కేంద్రంగా గండిపేట ఉండేది.. ఇప్పుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తోంది. గండిపేటలో భావితరాల కోసం నాయకత్వాన్ని తయారు చేశాం. ఇప్పుడు విద్యార్థులు చదువుకుంటున్న తరగతుల్లోనే నాడు నాయకత్వ శిక్షణ శిబిరాలు నిర్వహించాం. ఫ్యాక్షన్ గొడవలు, రోడ్డు ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబాల్లోని పిల్లలకు పెద్ద దిక్కుగా ఉండేలా ఎన్టీఆర్ విద్యా సంస్థలు ప్రారంభించాం. చిన్న మొక్కగా ప్రారంభించిన విద్యా సంస్థలను పెద్ద వృక్షంగా మార్చారు. ఎన్టీఆర్ ట్రస్టు, విద్యా సంస్థలను నారా భువనేశ్వరి సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో చదువుకున్న వారు గ్రూప్-1 పరీక్షల్లో నలుగురు పాస్ అయ్యారు, ముగ్గురు జూనియర్ సివిల్ జడ్జీలుగా ఎంపికయ్యారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించిన వారికి దేశంలోని వివిధ ప్రముఖ విద్యా సంస్థల్లో 29 మందికి సీట్లు వచ్చాయి. 131 మంది విద్యార్థులతో విద్యా సంస్థను ప్రారంభించాం... ఇప్పుడు 1641 మంది చదువుతున్నారు. సంస్థ ఈ స్థాయికి ఎదగడానికి నారా భువనేశ్వరినే కారణం."అని ముఖ్యమంత్రి అన్నారు.

**చదువు ముఖ్యం... విలువలు మరింత ముఖ్యం**

" 11 బ్యాచులు, 8 బ్యాచులు, ఇంటర్ 9 బ్యాచులు, డిగ్రీ 7 బ్యాచులు ఎన్టీఆర్ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చాయి. నల్సార్, ఎన్.ఎల్.యూ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో సీట్లు సాధించారు. సమాజంలో సమానత్వం కోసం పరితపించే వ్యక్తి ఎన్టీఆర్. ట్రస్ట్ పెట్టి పిల్లలకు చదువు చెప్పించే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశమే. మన సంస్కృతి-సంప్రదాయాలను మరిచిపోవద్దు. ఆధునాతన విధానాల్ని అందిపుచ్చుకోవాలి... విలువలను కాపాడుకోవాలి. విద్యార్థులందరూ లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి... టెక్నలాజీని అందిపుచ్చుకోవాలి. ఆన్ లైన్, ఆఫ్ లైన్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి.



ఎడిషనల్ కోర్సులు చేయండి. నిరంతరం నేర్చుకునే అంశంపై ఫోకస్ పెట్టండి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చు... అప్పుడు సంపద తనంతట వస్తుంది. ప్రాణత్యాగాలు చేసిన కార్యకర్తల కుటుంబాల పిల్లలకు ఈ విద్యా సంస్థల ద్వారా విద్యను అందిస్తున్నాం. దేశం మెచ్చే విధంగా విద్యా సంస్థలను రన్ చేయాలి. విద్యార్థులు చక్కగా చదువుకుని సమాజంలో గుర్తింపు దక్కించుకోవాలి... ఎన్టీఆర్ విద్యా సంస్థలకు విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 10 లక్షల మందికి రక్తదానం చేశారు. 273 మంది తలసేమియా బాధిత చిన్నారులకు ఉచితంగా రక్త మార్పిడి చేశారు. సంజీవని క్లినిక్ ల ద్వారా 22 లక్షల మందికి ఆరోగ్య సేవలు అందించారు. ప్రకృతి విపత్తుల్లో బాధితులను ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్నారు. ట్రస్ట్ ద్వారా రక్షిత తాగునీటిని అందిస్తున్నారు."అని సీఎం అన్నారు.

**స్ఫూర్తినిచ్చారు... కెరీర్ తీర్చిదిద్దారు...**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో ఆ సంస్థలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పలువురు ప్రసంగించారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించి... చక్కటి భవిష్యత్తు కల్పించిన సీఎం చంద్రబాబు దంపతులకు పూర్వ విద్యార్థి హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం తాను సినాప్సిస్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నట్టు హరికృష్ణ వెల్లడించారు. అలాగే ఎన్టీఆర్ విద్యా సంస్థలే తన కెరీర్ ను తీర్చిదిద్దాయని మరో పూర్వ విద్యార్థిని ఉమ శ్రీ చెప్పారు. ఎయిర్ హోస్టెస్ అయిన తాను ఎంటర్ ప్రెన్యూయర్ గా కొనసాగుతున్నట్టు ఉమ శ్రీ వెల్లడించారు. ఎన్టీఆర్ విద్యా సంస్థల ఎన్యూవల్ రిపోర్టులను స్కూల్, కాలేజీ ప్రిన్సిపాల్స్ జోజి రెడ్డి, రామరావు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్, హెరిటెజ్ ఫుడ్స్ సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్ఫూర్తితో సేవలందిస్తున్నాం : భువనేశ్వరి**

ఎన్టీఆర్ విద్యా సంస్థల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మాట్లాడుతూ..."విద్యార్థుల ఆశలకు అనుగుణంగా వారి భవిష్యత్తును రూపుదిద్దుతున్నాం. మానవ సేవే మాధవ సేవ అని ఎన్టీఆర్ నమ్మారు.. దానికి అనుగుణంగానే ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది. ఎన్టీఆర్ ట్రస్ట్ నుంచి హెల్త్ కేర్ సర్వీసులు, తలసేమియా సెంటర్, ఎన్టీఆర్ సంజీవని క్లినిక్కులు పని చేస్తున్నాయి. పేద, అనాథ పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నాం. సివిల్ సర్వీసెస్ అకాడెమీ ద్వారా యూపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి శిక్షణ ఇప్పిస్తున్నాం. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు... ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో ఉన్నప్పుడు వారిని అన్ని విధాలా



ఆదుకుంటున్నాం. స్త్రీశక్తి ద్వారా పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాం. ఎన్టీఆర్ సుజల ద్వారా రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నాం. పేదల జీవితాల్ని బాగుపరిచేలా, విద్యార్థులకు అండగా నిలిచేలా, కుటుంబాలను ఆదుకునేలా ఎన్టీఆర్ ట్రస్ట్ పని చేస్తోంది... ఇదే ఎన్టీఆర్ కు మేం ఇచ్చే నివాళి. ఎన్టీఆర్ విద్యా సంస్థల ద్వారా చదువుకున్న వారు వివిధ ప్రాధాన్యత రంగాల్లో రాణిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే టీచర్లు ఎన్టీఆర్ విద్యా సంస్థల్లో ఉన్నారు. బాహ్య ప్రపంచంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది... దానికి ఇక్కడి నుంచే సంసిద్ధమవ్వండి. కోట్లాది మంది హృదయాలను ఎన్టీఆర్ గెలుచుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. ఆయన చూపిన దారిలో ఎన్టీఆర్ విద్యా సంస్థలను, ఎన్టీఆర్ ట్రస్టును నడుపుతున్నాం."అని భువనేశ్వరి అన్నారు.





**నేను టెక్నాలజీ గురించి చెబుతోంటే... భువనేశ్వరి టెక్నాలజీని వాడుతున్నారు**

"నన్ను చాలా మంది ఐఏఎస్ చేయమన్నారు. కానీ రాజకీయాల్లోకి రావాలని డిసైడ్ అయ్యాను. యూనివర్శిటీ నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచాను. రెండేళ్లల్లో మంత్రిని అయ్యాను. ఆ తర్వాత సీఎం.. ఇప్పుడు నాలుగో సారి సీఎంగా విధులు నిర్వహిస్తున్నాను. నేను రాజకీయాల్లో బిజీగా అయ్యాక... హెరిటేజ్ బాధ్యతలు చూడమని నారా భువనేశ్వరిని కోరాను. అయిష్టంగా హెరిటెజ్ బాధ్యతలు తీసుకున్న నారా భువనేశ్వరి ఆ సంస్థను అద్భుతంగా అభివృద్ధి చేశారు. పట్టుదలతో హెరిటేజ్ సంస్థను నడిపించారు. నేను ఇంకా పేపర్ చూసి స్పీచ్ ఇస్తున్నాను... భువనేశ్వరి ట్యాబ్ చూసి స్పీచ్ ఇస్తున్నారు. నేను టెక్నాలజీ గురించి మాట్లాడుతున్నాను... భువనేశ్వరి టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఎన్టీఆర్ మాదిరిగా భువనేశ్వరికి పట్టుదల ఉంది... మొండితనమూ ఉంది. భువనేశ్వరి ఏదైనా చేయాలని సంకల్పం తీసుకుంటే పట్టుదలతో చేస్తారు. భార్యగా, తల్లిగా, గృహిణిగా, ట్రస్టీగా, హెరిటెజ్ ఎండీగా భువనేశ్వరి చాలా విజయాలు సాధించారు. నేను సీఎంగా, పార్టీ అధ్యక్షునిగా పని చేస్తున్నాను... కానీ భువనేశ్వరి చాలా పాత్రలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. భువనేశ్వరి చేస్తున్న కృషికి లండన్ లో ఇన్సిటిట్యూట్ ఆఫ్ డైరెక్టర్ సంస్థ రెండు అవార్డులు ఇచ్చింది. వ్యక్తిగత అవార్డుతోపాటు... హెరిటెజ్ సంస్థను అద్భుతంగా నడిపిస్తున్నందుకు గోల్డెన్ పీకాక్ అవార్డు ఇచ్చారు."అని ముఖ్యమంత్రి చెప్పారు.



# కక్షి దారులకు సత్వర న్యాయం, రాజ్యాంగ హక్కులు కల్పించాలి

● జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ ● మహబూబ్ నగర్ లో నూతన కోర్టు భవన సముదాయానికి శంకుస్థాపన

● జిల్లా కేంద్రంలో రూ. 81 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కోర్టు భవనం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కక్షిదారులకు సత్వర న్యాయం అందాలని,రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కు కృషి చేయాలని న్యాయవాదులు, న్యాయ మూర్తులను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, మహబూబ్ నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ కోరారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రూ. 81 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన కోర్టు భవన సముదాయానికి హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ కె. లక్ష్మణ్, జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి, జస్టిస్ టి.మాధవి, జస్టిస్ నందికొండ నర్సింగరావు లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో జస్టిస్ ఎన్.వి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కోర్టు భవనం 2 ఎకరాల 5 గుంటల స్థలంలో సరిపోని విధంగా ఉందని,నూతన కోర్టు భవన సముదాయం విశాలంగా నిర్మించాలని ప్రభుత్వం 14 నవంబర్ 2024 లో ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

మహబూబ్ నగర్ జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని,వ్యవసాయం జీవనోపాధి గా, పట్టణీకరణ తో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని అన్నారు.నవంబర్ 30 నాటికి మహబూబ్ నగర్ లో 18, 446 కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు.మౌలిక సదుపాయాలు కల్పన తో కోర్టులో పెండింగ్ కేసులు తగ్గించే విధంగా న్యాయవాదులు కృషి చేయాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, ప్రధాన న్యాయ మూర్తిగా మహిళలు ఉండడం గొప్ప విషయమని పేర్కొన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసులు తగ్గించుకోవాలి. న్యాయవాదులు,కమ్యూనిటీ పెద్దలకు మధ్యవర్తిత్వం శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. కేసులు పెండింగ్ సంవత్సరాల తరబడి



పెండింగ్ లో ఉంటే ప్రజలు వ్యవస్థ పై విశ్వాసం కోల్పోతారని తెలిపారు . ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ఎన్.ప్రేమలత, కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి, అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహ శర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ భుజంగ రావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మహబూబ్ నగర్ బార్ అసోసియేషన్ చైర్మన్ అనంత రెడ్డి, ప్రధాన కార్య దర్శి శ్రీధర్ రావు పాల్గొన్నారు.

**IN THE SUPREME COURT OF INDIA**
**EXTRA-ORDINARY APPELLATE JURISDICTION**
**Petition for Special Leave to Appeal (Civil) No(s) 26996-27007 OF 2024**
**WITH PRAYER FOR INTERIM RELIEF**

MATURI SRIKANTH AND OTHERS ...Petitioner(s)

VERSUS

STATE OF TELANGANA AND OTHERS ...Respondent(s)

To,

| | | |
|---|---|---|
| 1. | D PRAVEEN, S/o RAMAN SC, REG NO 1675354 MARKS 117 5 REG, H.NO. 431 VILLAGE I GNADIPET KOUTALA MANDAL ASIFABAD DISTRICT, TELANGANA | PID: 291903/2025 FOR R[21] IN IN SLP(C) NO. 26996/2024 @SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 2. | B MAHENDER, S/o NARASIMHA ST, REG NO 1178141 MARKS124 5 REG, H.NO. 343 VILLAGE REDYANAYAK THANDA MADDUR MANDAL, WARANGAL DISTRICT, TELANGANA | PID: 291904/2025 FOR R[24] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 3 | L SRIDHAR, S/o SAMMAIAH ST, REG NO.1049375 MARKS 119 REG, H.NO. 4137/1 VILLAGE TIMMAPUR KARIMNAGAR MANDAL KARIM NAGAR DISTRICT, TELANGANA | PID: 291905/2025 FOR R[26] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 4 | NALLAGASU THIRUPATHAIAH, S/o RAMASWAMI BCD, R/O H.NO. 22 VILL GOWRARAM MAN GUNDLA-PALLY DIST NALGONDA-508258, TELANGANA | PID: 291906/2025 FOR R[44] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 5 | RAVULA ANIL, S/o SRINAIAH BCB, R/0 H.NO. 523 VILL CHITRIYALA MAN CHANDAMPET DIST NALGONDA-502255, TELANGANA | PID: 291907/2025 FOR R[45] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 6 | JATAVATH GAJANAND, S/o NAMDEV ST, R/O H.NO. 755 VILL BALANAGAR MAN BALANAGAR DIST MAHABUB-NAGAR- 509202, TELANGANA | PID: 291908/2025 FOR R[46] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 7 | N SRINIVASULU, S/O KRISHNA BCD, R/O H.NO. 1939/3 VILL ALAMPUR MAN ALAMPUR DIST JOGULAM-BAHA GADWAL-509152, TELANGANA | PID: 291909/2025 FOR R[62] IN IN SLP(C) NO. 26996/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 8 | CHENNARAM MAHIPAL, S/O AM-BAPPA, R/O H.NO. 133 IMDAPUR DOUTHABAAD VIKARABAD, TELANGANA | PID: 291910/2025 FOR R[8] IN IN SLP(C) NO. 26998/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 9 | GODHA GOPICHAND, S/O RAMA-RAO, R/O H.NO. 359 THIRUMALLA-PURAM KHAMMAM DISTRICT, TELANGANA | PID: 291911/2025 FOR R[15] IN IN SLP(C) NO. 26999/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 10 | JADHAV PRAVEEN, S/O AMBAJI, R/O H.NO. 141/1 SWERGON ADILABAD DISTRICT, TELANGANA | PID: 291912/2025 FOR R[24] IN IN SLP(C) NO. 26999/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 11 | GODHA GOPCHAND, S/O RAMARAO, R/O. H.NO. 354 THIRUMALAPURAM KHAMMAM, DISTRICT, TELANGANA | PID: 291913/2025 FOR R[26] IN IN SLP(C) NO. 26999/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 12 | G BALRAJU, S/O SAYANNA, HALL NO 170807508 MAINS MARKS 91, TELANGANA | PID: 291914/2025 FOR R[29] IN IN SLP(C) NO. 26999/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 13 | T MAHESH, S/O VENKATASWAMY, R/O H.NO.246 GUMMADAM VLG PEBBAIR M WANAPARTHY DIST COMMUNITY BC C, TELANGANA | PID: 291915/2025 FOR R[54] IN IN SLP(C) NO. 26999/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 14 | U SURESH, S/O ANANTHAIAH, H.NO. 25 SOMANGURTHY PUDUR MANDAL VIKARABAD DISTRICT 501501, TELANGANA | PID: 291916/2025 FOR R[10] IN IN SLP(C) NO. 27000/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 15 | S NARESH, S/O YADAIAH, R/O KANA-GAL VILLAGE KANAGAL MANDAL NALGONDA DISTRICT, TELANGANA | PID: 291917/2025 FOR R[12] IN IN SLP(C) NO. 27001/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 16 | V SURESH, S/O THIMMANNA, R/O H.NO. 11/C/14 KONDAPUR MASID-BANDA VILLAGE SHERILINGAM-PALLY MANDAL RANGA REDDY DISTRICT 500084, TELANGANA | PID: 291918/2025 FOR R[8] IN IN SLP(C) NO. 27002/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 17 | B ARAVIND, S/O B LAKSHMI BABU, R/O H.NO. 399 WADDEPALLI JOGU-LAMBA GADWAL 509135, TELAN-GANA | PID: 291919/2025 FOR R[13] IN IN SLP(C) NO. 27004/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 18 | ANDIMALLA HEMAKALAIAH, S/O VENKAIAH, R/O H.NO. PEDDAMULA CHANDAMPET NALGONDA 508248, TELANGANA | PID: 291920/2025 FOR R[89] IN IN SLP(C) NO. 27004/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |
| 19 | Y RAVI, S/O Y RAMUDU, R/O H.NO. 11 MAILARAM KODAIR NAGAR KURNOOL 509102, TELANGANA | PID: 291921/2025 FOR R[91] IN IN SLP(C) NO. 27004/2024 @ SLP(C) NO.26996-27007/2024 (SEC XII-A) |

WHEREAS the Petition for SPECIAL LEAVE PETITION (CIVIL) to Appeal with application for **EXEMPTION FROM FILING C/C OF THE IMPUGNED JUDGMENT, PERMISSION TO FILE ADDITIONAL DOCUMENTS / FACTS / ANNEXURES, INTERVENTION/ IMPLEADMENT,** above mentioned (copy enclosed) filed in the Registry by Mr. VIKAS MEHTA, Advocate on behalf of the Petitioner above named was listed for hearing before this Court on 09th December, 2024, when the Court was pleased to pass the following order:-

**"Application seeking exemption from filing a certified copy of the impugned order is allowed.**

**Issue notice, returnable on 27th January, 2025.**

**All steps taken by the official respondents shall be subject to further orders which may be passed by this Court."**

AND WHEREAS the Petition for SPECIAL LEAVE PETITION (CIVIL) to Appeal with application for **PERMISSION TO FILE ADDITIONAL DOCUMENTS/FACTS/ANNEXURES,** above mentioned was listed for hearing before this Court on **01st December, 2025,** when the Court was pleased to pass the following order:-

" 1. As per Office Report dated 28.11.2025, following respondents are unserved:

(i) SLP (C) 26996/2024- Respondent Nos -21, 24, 26, 44- 46, 62.

(ii) SLP (C) No. 26998/2024 Respondent No. 8

(iii) SLP (C) No. 26999/2024-Respondent Nos 15, 24, 26, 29, 54

(iv) SLP (C) No. 27000/2024- Respondent No. 10

(v) SLP (C) No. 27001/2024-Respondent No. 12

(vi) SLP (C) No. 27002/2024-Respondent No. 8

(vii) SLP (C) No. 27004/2024-Respondent Nos 13, 89, 91

2. The learned Counsel for the petitioners prays for opportunity to serve the unserved respondents by substituted mode of service i.e. paper publication.

3. In view of the above prayer, we deem it appropriate to allow the petitioners to take steps to serve the unserved respondents through paper publication.

4. Necessary steps in that regard be taken within two weeks.

5. Affidavit of service may be filed within two weeks thereafter.

6. List these petition(s) in the third week of January 2026."

NOW, THEREFORE, TAKE NOTICE that the above petition will be posted for hearing before this Court on **19th January, 2026 at 10.30 0' Clock** in the forenoon or so soon thereafter as may be convenient to the Court when you may appear before the court either in person or through Counsel and show cause to the Court as to why Special Leave and interim relief as prayed for be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that this Court has passed an interim order pending for disposal of SLP after notice as quoted above.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court on the aforesaid date.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out in the SLPs and may produce such pleadings and documents filed before the Court/Tribunal against whose order the SLP is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absence.

**Dated :04th December, 2025**

**ASSISTANT REGISTRAR**

Copy to:-

1. Mr. Vikas Mehta (adv.)
59, Supreme Court of India, New Delhi
2. Mr. Manish Tiwari (adv.)
380, Block Ii, Lawyers' Chambers, Delhi High Court, Sher Shah Marg, New Delhi - 110503
3. Ms. Devina Sehgal (adv.)
S-465, Basement Greater Kailash I, New Delhi-110048

**ASSISTANT REGISTRAR**

**Important Notice**
**LEGAL AID**

(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants. For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353,23116354 (Additional Building Complex) and 011-23381257 (Front Office))

**MEDIATION**

(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court. For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel No. 011-23071432)

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## డ్రాగన్ విస్తరణవాదాన్ని భారత్ తిప్పి కొడుతుందా?

ప్రపంచ వజ్రాల వాణిజ్యంలో అత్యంత కీలకమైన కింబర్లీ ప్రాసెస్ సర్టిఫికేషన్ స్కీమ్ అధ్యక్ష బాధ్యతలను 2026 జనవరి 1 నుండి భారతదేశం చేపట్టబోతోంది. ఈ ప్రతిష్ఠాత్మక బాధ్యతను మన దేశం చేపట్టడం ఇది మూడవసారి కావడం విశేషం. 2025 డిసెంబర్ 25 నుండే భారతదేశం ఈ వ్యవస్థకు ఉపాధ్యక్ష దేశంగా బాధ్యతలు స్వీకరించింది. కింబర్లీ ప్రాసెస్ అనేది అంతర్జాతీయంగా ముడి వజ్రాల వ్యాపారంలో పారదర్శకతను పెంచడానికి మరియు ఘర్షణలు కలగడానికి కారణమయ్యే వజ్రాల క్రయవిక్రయాలను అరికట్టడానికి ఏర్పడిన ఒక అంతర్జాతీయ ఒప్పందం. ప్రపంచవ్యాప్తంగా అక్రమంగా తవ్విన వజ్రాల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరుగుబాటు దళాలు లేదా తీవ్రవాద సంస్థలు యుద్ధాలకు ఉపయోగించకుండా చూడటమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం.

కింబర్లీ ప్రాసెస్ ఆవిర్భావం వెనుక ఒక బలమైన కారణం ఉంది. 1990వ దశకంలో ఆఫ్రికాలోని అంగోలా మరియు సియెర్రా లియోన్ వంటి దేశాలలో అంతర్యుద్ధాలు జరుగుతున్నప్పుడు అక్కడ లభించే వజ్రాలను విక్రయించి తిరుగుబాటుదారులు ఆయుధాలను కొనుగోలు చేసేవారు. వీటినే రక్తం అంటిన వజ్రాలు అని పిలిచేవారు. ఈ అమానవీయ పోకడలను ఆపడానికి 2000వ సంవత్సరంలో దక్షిణాఫ్రికాలోని కింబర్లీ పట్టణంలో వివిధ దేశాలు సమావేశమై ఒక చర్చను ప్రారంభించాయి. ఆ చర్చల ఫలితంగా 2003 జనవరి 1న ఐక్యరాజ్యసమితి మద్దతుతో కింబర్లీ ప్రాసెస్ అధికారికంగా అమలులోకి వచ్చింది. ఈ విధానం ప్రకారం ఒక దేశం నుండి మరొక దేశానికి ముడి వజ్రాలు వెళ్తున్నప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చాయో తెలిపే ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలి.

భారతదేశం ఈ పదవిని చేపట్టడం మన దేశ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యంగా వజ్రాల పరిశ్రమకు ఎంతో కీలకం. ప్రపంచవ్యాప్తంగా లభించే ప్రతి 15 ముడి వజ్రాలలో 14 వజ్రాలు మన దేశంలోని సూరత్ వంటి ప్రాంతాలలోనే సానపెట్టబడతాయి. వజ్రాల తయారీ మరియు ఎగుమతుల్లో భారతదేశం అగ్రగామిగా ఉన్నందున ఈ నిర్ణయాధికార పీఠంపై భారత్ కూర్చోవడం వల్ల మన దేశ గౌరవం అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతుంది. ఈ రెండేళ్ల కాలంలో డిజిటల్ ధృవీకరణ మరియు వజ్రాల మూలాలను గుర్తించే సాంకేతికతను అభివృద్ధి చేయడంపై భారత్ దృష్టి పెట్టనుంది. దీనివల్ల వజ్రాల వ్యాపారంలో పారదర్శకత పెరగడమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ వజ్రాలకు నమ్మకం పెరుగుతుంది.

ఈ వ్యవస్థలో సభ్యత్వ దేశాల గురించి చూస్తే అమెరికా మరియు చైనా వంటి అగ్రరాజ్యాలు ఇందులో కీలక భాగస్వాములుగా ఉన్నాయి. రష్యా కూడా ఇందులో సభ్య దేశమే అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో రష్యా వజ్రాల ఎగుమతులపై కొన్ని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాలని కోరుతున్నాయి. కింబర్లీ ప్రాసెస్లో ప్రస్తుతం మొత్తం 60 మంది భాగస్వాములు ఉండగా యూరోపియన్ యూనియన్ తన సభ్య దేశాల తరపున ఒకే ఒక్క సభ్యునిగా వ్యవహరిస్తుంది. మొత్తంగా 85 కంటే ఎక్కువ దేశాలు ఈ ఒప్పందంలో భాగస్వాములుగా ఉన్నాయి. ప్రపంచంలోని ముడి వజ్రాల వాణిజ్యంలో సుమారు 99 శాతానికి పైగా వ్యాపారం ఈ కింబర్లీ ప్రాసెస్ పరిధిలోనే జరుగుతుంది.

భారతదేశం తన అధ్యక్ష పదవీ కాలంలో ముడి వజ్రాల వ్యాపారంలో నియమ నిబంధనలను మరింత పటిష్టం చేయడానికి ప్రయత్నించనుంది. వజ్రాల పరిశ్రమ కేవలం వ్యాపారానికే కాకుండా లక్షలాది మంది కార్మికుల జీవనోపాధికి మూలం కాబట్టి నైతిక విలువలతో కూడిన వాణిజ్యాన్ని ప్రోత్సహించడం భారతదేశ బాధ్యత. పారదర్శకమైన విధానాల ద్వారా మరియు డేటా ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ పరిణామం వల్ల ప్రపంచ వేదికపై బాధ్యతాయుతమైన వాణిజ్య భాగస్వామిగా భారతదేశ పరపతి మరింత పెరుగుతుంది.

భారతదేశం 2026లో కింబర్లీ ప్రాసెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రధానంగా దృష్టి సారించబోయే అంశం వజ్రాల వాణిజ్యాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయడం. ప్రస్తుతం చాలా వరకు వజ్రాల ధృవీకరణ పత్రాలు కాగితం రూపంలోనే ఉండటం వల్ల వాటిని నకిలీ చేయడం లేదా మార్చడం వంటి ముప్పులు ఉన్నాయి. దీనిని అరికట్టడానికి భారత్ తన హయాంలో బ్లాక్‌చెయిన్ సాంకేతికతను ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల ఒక వజ్రం గని నుండి బయటకు తీసినప్పటి నుండి వినియోగదారుడి చేతికి చేరే వరకు ప్రతి అడుగును డిజిటల్ పద్ధతిలో నమోదు చేయవచ్చు. ఇలా చేయడం వల్ల వజ్రం ఎక్కడ పుట్టింది మరియు అది ఏ ఏ దేశాల గుండా ప్రయాణించిందనే వివరాలు అత్యంత పారదర్శకంగా మారుతాయి. ఇది కేవలం భద్రతనే కాకుండా అంతర్జాతీయంగా భారతీయ వజ్రాల పరిశ్రమపై ఉన్న విశ్వసనీయతను రెట్టింపు చేస్తుంది.

వజ్రాల ప్రపంచంలో మన దేశానికి ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుంటే ఈ పదవి భారత్‌కు ఒక గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. ప్రపంచంలోని పది వజ్రాలలో తొమ్మిది వజ్రాలు మన దేశంలోనే సానపెట్టబడుతున్నాయి మరియు ఈ రంగం ద్వారా లక్షలాది మందికి ఉపాధి లభిస్తోంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ పరిస్థితుల్లో రష్యా మరియు ఉక్రెయిన్ యుద్ధం కారణంగా రష్యా వజ్రాల ఎగుమతులపై అనేక దేశాలు ఆంక్షలు విధిస్తున్నాయి. రష్యా ప్రపంచంలోనే అత్యధికంగా ముడి వజ్రాలను ఉత్పత్తి చేసే దేశాలలో ఒకటి మరియు ఇందులో సభ్యురాలు కూడా. ఇలాంటి సున్నితమైన సమయంలో భారత్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం వల్ల రష్యా వంటి ఉత్పత్తి దేశాలకు మరియు అమెరికా, ఐరోపా వంటి వినియోగదారు దేశాలకు మధ్య ఒక వారధిలా వ్యవహరించే అవకాశం ఉంటుంది. ప్రపంచ వాణిజ్యంలో సమతుల్యతను కాపాడుతూ అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవడంలో భారత్ కీలక పాత్ర పోషించనుంది.

కింబర్లీ ప్రాసెస్లో సభ్యత్వం లేని దేశాల నుండి వజ్రాలను కొనుగోలు చేయడానికి లేదా విక్రయించడానికి అనుమతి ఉండదు. అందుకే అమెరికా, చైనా, రష్యా, ఆస్ట్రేలియా మరియు అనేక ఆఫ్రికా దేశాలు ఇందులో క్రియాశీలకంగా ఉన్నాయి. భారతదేశం 2026లో ఈ వ్యవస్థకు నేతృత్వం వహించడం ద్వారా వజ్రాల పరిశ్రమలో నైతిక విలువలను పెంపొందించడమే కాకుండా పర్యావరణ హితమైన మైనింగ్ పద్ధతులను కూడా ప్రోత్సహించనుంది. దీనివల్ల వజ్రాల కొనుగోలుదారులు తాము కొనే వజ్రం ఏ యుద్ధాలకు లేదా మానవ హక్కుల ఉల్లంఘనలకు కారణం కాలేదని నిశ్చింతగా ఉండవచ్చు. సానపెట్టే పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న భారత్ ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ప్రపంచ వజ్రాల మార్కెట్లో తన ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకోబోతోంది. కింబర్లీ ప్రాసెస్ అధ్యక్ష పదవిలో భారతదేశం నిర్వహించబోయే పాత్ర కేవలం పరిపాలనకు మాత్రమే పరిమితం కాదు, ఇది మన దేశ ఆర్థిక భవిష్యత్తును మరియు అంతర్జాతీయ దౌత్యాన్ని ప్రభావితం చేసే ఒక గొప్ప అవకాశం. 2026 నాటికి భారత ప్రభుత్వం వజ్రాల పరిశ్రమలో నైతిక ప్రమాణాలను మరింత పటిష్టం చేయడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఏర్పడిన అనిశ్చితిని తొలగించడానికి భారత్ ఒక మధ్యవర్తిగా వ్యవహరించనుంది. ప్రపంచవ్యాప్తంగా ముడి వజ్రాల ఉత్పత్తిలో రష్యా అగ్రస్థానంలో ఉండగా, అమెరికా మరియు ఐరోపా దేశాలు అతిపెద్ద వినియోగదారులుగా ఉన్నాయి. ఈ రెండు వర్గాల మధ్య సమతుల్యతను కాపాడటం, మన దేశంలోని లక్షలాది మంది వజ్రాల కార్మికుల జీవనోపాధి దెబ్బతినకుండా చూడటం భారతదేశం ముందున్న ప్రధాన సవాలు. భారతదేశం తన హయాంలో ప్రవేశపెట్టబోయే డిజిటల్ ట్రేసబిలిటీ (వజ్రాల మూలాలను గుర్తించే సాంకేతికత) వల్ల వజ్రాల వ్యాపారంలో నకిలీ సర్టిఫికెట్లకు అడ్డుకట్ట పడనుంది. దీనివల్ల వజ్రాల నాణ్యత మరియు వాటి పుట్టుకపై అంతర్జాతీయ కొనుగోలుదారులకు పూర్తి నమ్మకం ఏర్పడుతుంది. సూరత్ వంటి నగరాల్లో సానపెట్టబడే వజ్రాలు ఎటువంటి హింసకు లేదా మానవ హక్కుల ఉల్లంఘనలకు తావు లేకుండా వచ్చినవేనని ప్రపంచానికి చాటి చెప్పడానికి ఈ అధ్యక్ష పదవి ఒక వేదికగా మారుతుంది. ఇది భారతీయ వజ్రాల ఎగుమతులను పెంచడమే కాకుండా, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి కూడా దోహదపడుతుంది. కింబర్లీ ప్రాసెస్లో అమెరికా, చైనా మరియు రష్యా వంటి దేశాలు భాగస్వాములుగా ఉండటం వల్ల, ఈ వ్యవస్థ ద్వారా ప్రపంచ దేశాల మధ్య ఆర్థిక సహకారం బలపడుతుంది. యుద్ధ పీడిత ప్రాంతాల నుండి వచ్చే వజ్రాలను అడ్డుకోవడం ద్వారా ఆఫ్రికా వంటి దేశాల్లో శాంతిని నెలకొల్పడానికి ఈ వ్యవస్థ ఎంతో కృషి చేస్తోంది. 2026లో భారత్ చేపట్టబోయే ఈ బాధ్యత వల్ల కేవలం మన దేశానికే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న వజ్రాల వినియోగదారులకు మరియు ఉత్పత్తిదారులకు పారదర్శకమైన, నైతికమైన వ్యాపార వాతావరణం లభిస్తుంది. అంతర్జాతీయ వాణిజ్య రంగంలో భారతదేశం ఒక బాధ్యతాయుతమైన నాయకత్వ శక్తిగా ఎదగడానికి ఇది ఒక కీలకమైన మైలురాయి.

# 2025 ఎంటర్టైన్మెంట్ మెరిసిందా? లేదా?

■ బహుళ బిలియన్ డాలర్ల పరిశ్రమగా సినిమా రూపాంతరం ■ ప్రతి సామాన్యుడి అరచేతిలోకి చేరిన వినోదం ■ డిజిటల్ వేదికలపై కూడా పెరిగిన భారీ పెట్టుబడులు ■ ప్రకటనపైనా లక్షలాది రూపాయల ఆదాయం ■ మీడియాలోనూ ప్రకటనలకు 5 వేల కోట్ల వరకు ఖర్చు



తేజస్విని
హైదరాబాద్

2025 సంవత్సరం భారతీయ వినోద చరిత్రలో ఒక విప్లవాత్మక మలుపుగా నిలిచిపోయింది. గతంలో వినోదం అంటే కేవలం సినిమా థియేటర్లు లేదా టీవీ సీరియల్స్ మాత్రమే అనే భావన ఉండేది, కానీ ఈ ఏడాది ఆ నిర్వచనం పూర్తిగా మారిపోయింది. భారతీయ వినోద రంగం ఇప్పుడు టెక్నాలజీ, క్రీడలు, మరియు సృజనాత్మకత కలగలిసిన ఒక బహుళ బిలియన్ డాలర్ల పరిశ్రమగా రూపాంతరం చెందింది. స్మార్ట్ ఫోన్ల వినియోగం పెరగడం, అతి తక్కువ ధరకే హై-స్పీడ్ ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం వల్ల వినోదం అనేది ప్రతి సామాన్యుడి అరచేతిలోకి చేరింది. ఫలితంగా, సినిమా నిర్మాతలు మరియు కార్పొరేట్ సంస్థలు తమ పెట్టుబడులను కేవలం వెండితెరపైనే కాకుండా డిజిటల్ వేదికలపై కూడా భారీగా పెంచారు.

మరోవైపు, బాక్సాఫీస్ సమీకరణాల్లో కూడా ఊహించని మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరో ఉంటే వసూళ్లు గ్యారెంటీ అనే నమ్మకం ఉండేది, కానీ 2025లో ప్రేక్షకులు కంటెంట్ లేని భారీ బడ్జెట్ సినిమాలను నిర్దాక్షిణ్యంగా తిరస్కరించారు. అదే సమయంలో, పటిష్టమైన కథాబలం ఉన్న చిన్న సినిమాలు వేల కోట్ల లాభాలను ఆర్జించి పరిశ్రమకు కొత్త దిశను చూపించాయి. దీనికి తోడు ఐపీఎల్ వంటి క్రీడా ఈవెంట్లు వినోద రంగానికి వెన్నెముకగా నిలిచి, ప్రకటనల ద్వారా ఆదాయాన్ని కురిపించాయి. ఈ ఏడాది వినోద రంగం సాధించిన వృద్ధి భారత ఆర్థిక వ్యవస్థలో కూడా కీలక పాత్ర పోషించడం విశేషం.

**ఐపీఎల్ మరియు ప్రకటనల సునామీ:**

క్రికెట్ కేవలం ఆటగానే కాకుండా అతిపెద్ద ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీగా అవతరించింది. 2025 ఐపీఎల్ సీజన్ ప్రకటనల ప్రపంచంలో కొత్త చరిత్ర సృష్టించింది. రికార్డు ధరలు: కేవలం 10 సెకన్ల టీవీ యాడ్ కోసం కంపెనీలు 15 నుండి 18 లక్షల రూపాయలు వెచ్చించాయి. డిజిటల్ ఆదాయం: ఐపీఎల్ ప్రసారాలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లపై ఉచితంగా అందించడం వల్ల వ్యూయర్ షిప్ పెరిగి, డిజిటల్ ప్రకటనల ద్వారానే సుమారు 12,000 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది.కనెక్టెడ్ టీవీ: స్మార్ట్ టీవీల ద్వారా ఐపీఎల్ చూసే వారి సంఖ్య 30 శాతం పెరగడంతో, బ్రాండ్లు తమ టార్గెట్ ఆడియన్స్‌ను సులభంగా చేరుకోగలిగాయి.

**డిజిటల్, ప్రింట్ మరియు ఓటిటి ప్రకటనల విప్లవం**

2025లో ప్రకటనల బడ్జెట్‌లో సింహభాగం డిజిటల్ వైపు మళ్లింది. డిజిటల్ మార్కెట్: సోషల్ మీడియా మరియు సెర్చ్ ఇంజన్ ప్రకటనల విలువ 49,000 కోట్ల రూపాయలను తాకిందిఓటిటి హైబ్రిడ్ మోడల్: నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్ వంటి వేదికలు కేవలం చందాల మీద కాకుండా, ప్రకటనల ద్వారా ఆదాయం వచ్చేలా తమ వ్యాపారాన్ని మార్చుకున్నాయి. దీనివల్ల ఓటిటి ప్రకటనల ఆదాయం 19,000 కోట్లకు చేరింది. ప్రింట్ మీడియా: వార్తాపత్రికలు కూడా తమ విశ్వసనీయతను నిలుపుకుంటూ 4,200 కోట్ల రూపాయల యాడ్ రెవెన్యూను దక్కించుకున్నాయి.

**బాలీవుడ్ హవా: కేవలం రెండు హిట్లతో అగ్రస్థానం ఎలా?**

2025లో బాలీవుడ్ మొత్తం 4,800 కోట్ల రూపాయల వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది బాలీవుడ్ నుండి సుమారు 180 సినిమాలు విడుదలయ్యా యి. అయితే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇందులో విజయవంతమైనవి కేవలం కొన్ని చిత్రాలే. ముఖ్యంగా దురంధర్, ఛావా వంటి రెండు మెగా హిట్లు బాలీవుడ్ జాతకాన్ని మార్చేశాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై థ్రిల్లర్ దురంధర్ సుమారు 1,000 కోట్ల రూపాయల వసూళ్లతో బాలీవుడ్‌లో ఈ ఏడాది అతిపెద్ద హిట్‌గా నిలిచింది. చారిత్రక నేపథ్యంలో వచ్చిన ఛావా (శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర) సుమారు 800 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించింది.

| విభాగం | విడుదలైన సినిమాలు (సుమారు) | సక్సెస్ | రేటు |
|---|---|---|---|
| ప్రధాన ఆదాయ వనరు | చిన్న సినిమాలు | 450+ | 60% |
| ఓవర్సీస్ & ఓటిటి హక్కులు | భారీ చిత్రాలు | 35 | 20% |
| మౌత్ టాక్ & సోషల్ మీడియా | రీమేక్ చిత్రాలు | 42 | 15% |
| శాటిలైట్ హక్కులు | డిజిటల్ కంటెంట్ | 800+ (వెబ్ సిరీస్) | 45% |
| బ్రాండ్ ఇంటిగ్రేషన్ & యాడ్స్ | | | |

బాలీవుడ్ టాప్‌లో ఉండటానికి ప్రధాన కారణం దాని మార్కెట్ విస్తృతి. హిందీ సినిమాలు కేవలం ఉత్తరాదినే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల్లో మరియు ఓవర్సీస్ (అమెరికా, యూరప్, గల్ఫ్) మార్కెట్లలో భారీగా వసూలు చేస్తాయి. హృతిక్ రోషన్ నటించిన వార్ 2 మిశ్రమ స్పందన పొందినా, దాని బ్రాండ్ ఇమేజ్ వల్ల వసూళ్లు గణనీయంగా వచ్చాయి. ఈ ఏడాది బాలీవుడ్ లో 15 రీమేక్ సిని మాలు విడుదలవ్వగా, అందులో కేవలం 3 మాత్రమే ఓ మోస్తరు విజయాన్ని సాధించాయి. దక్షిణాది నుండి రీమేక్ చేసే ట్రెండ్ తగ్గి, ఒరిజినల్ కథలపై బాలీవుడ్ దృష్టి పెట్టడం వల్ల వసూళ్లు పెరిగాయి.

టాలీవుడ్ సత్తా: హిట్ల సంఖ్య ఎక్కువైనా రెండో స్థానం ఎందుకు?

టాలీవుడ్ (తెలుగు పరిశ్రమ) ఈ ఏడాది 2,000 కోట్ల వసూళ్లతో రెండో స్థానంలో నిలిచింది. తెలుగులో ఈ ఏడాది సుమారు 220 సినిమాలు విడుదలయ్యాయి. బాలీవుడ్ తో పోలిస్తే టాలీవుడ్‌లో సక్సెస్ రేటు చాలా ఎక్కువ. దాదాపు 25 నుండి 30 సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి లేదా పెట్టుబడిని తిరిగి రాబట్టాయి. పవన్ కళ్యాణ్ నటించిన ఓజి () మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం ఫ్యామిలీ ఆడియన్స్‌ను థియేటర్లకు రప్పించింది.

హిట్ల సంఖ్య ఎక్కువగా ఉన్నా టాలీవుడ్ రెండో స్థానంలో ఉండటానికి కారణం స్క్రీన్ల సంఖ్య మరియు టికెట్ ధరల పరిమితి. హిందీ సినిమాకు ఉన్నంత పాన్-ఇండియా మార్కెట్ తెలుగు సినిమాలకు (రాజమౌళి వంటి వారి సినిమాలు తప్ప) ఇంకా పూర్తిస్థాయిలో లభించలేదు. అయితే, పెట్టుబడిపై లాభం విషయంలో టాలీవుడ్ బాలీవుడ్‌ను మించిపోయింది. తెలుగులో ఈ ఏడాది కేవలం 5 రీమేక్ చిత్రాలు మాత్రమే వచ్చాయి, అందులో 2 సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. ప్రేక్షకులు ఎక్కువగా వైవిధ్యమైన కథలకే ప్రాధాన్యత ఇచ్చారు.

| సినిమా పేరు | బడ్జెట్ | వసూళ్లు (గ్రాస్) | ఫలితం |
|---|---|---|---|
| దురంధర్ (హిందీ) | 150 కోట్లు | 960 కోట్లు | ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ |
| ఛావా (హిందీ) | 90 కోట్లు | 808 కోట్లు | బ్లాక్ బస్టర్ |
| కాంతార 1 (కన్నడ) | 100 కోట్లు | 724 కోట్లు | బ్లాక్ బస్టర్ |
| సికందర్ (హిందీ) | 200 కోట్లు | 182 కోట్లు | ఫ్లాప్ |
| సంక్రాంతికి వస్తున్నాం | 50 కోట్లు | 250 కోట్లు | సూపర్ హిట్ |
| టూరిస్ట్ ఫ్యామిలీ (తమిళ్) | 7 కోట్లు | 90 కోట్లు | మెగా హిట్ |
| లిటిల్ హార్ట్స్ (తెలుగు) | 5 కోట్లు | 65 కోట్లు | హైయెస్ట్ ప్రాఫిట్ |

**మాలీవుడ్ -కోలీవుడ్: కంటెంట్ పరంగా అగ్రగాములు**

2025లో మలయాళ పరిశ్రమ (మాలీవుడ్) బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టించింది. మోహన్‌లాల్ నటించిన ఎల్2: ఎంపురాన్ మరియు లోక: చాప్టర్ 1 వంటి సినిమాలు మలయాళ సినిమా స్థాయిని పెంచాయి. ఈ ఏడాది మాలీవుడ్ నుండి 140 సినిమాలు రాగా, అందులో 10 సినిమాలు ఇతర భాషల్లోకి డబ్ అయి భారీ లాభాలను ఆర్జించాయి. మలయాళ సినిమాలు రీమేక్‌లకు దూరంగా ఉంటూ కేవలం ఒరిజినాలిటీని నమ్ముకోవడం వల్ల వీటికి దేశవ్యాప్తంగా క్రేజ్ పెరిగింది.

తమిళ పరిశ్రమ (కోలీవుడ్) ఈ ఏడాది 1,600 కోట్ల వసూళ్లతో మూడో స్థానంలో నిలిచింది. రజనీకాంత్ కూలీ మరియు అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ వంటి పెద్ద సినిమాలు వసూళ్ల వర్షం కురిపించాయి. కోలీవుడ్ లో ఈ ఏడాది 190 సినిమాలు విడుదలయ్యాయి. ఇక్కడ కూడా రీమేక్ ట్రెండ్ తగ్గి, డార్క్ థ్రిల్లర్లు మరియు సోషల్ డ్రామాలకు ప్రేక్షకులు మొగ్గు చూపారు.

| పరిశ్రమ | వసూళ్లు (సుమారుగా) | హిట్ల సంఖ్య (ఓ మోస్తరు - బ్లాక్ బస్టర్) | ప్రధాన సినిమాలు |
|---|---|---|---|
| బాలీవుడ్ | 4,800 కోట్లు | 12 | దురంధర్, ఛావా, వార్ 2 |
| టాలీవుడ్ | 2,000 కోట్లు | 28 | ఓజి, సంక్రాంతికి వస్తున్నాం |
| కోలీవుడ్ | 1,600 కోట్లు | 18 | కూలీ, గుడ్ బ్యాడ్ అగ్లీ |
| మాలీవుడ్ | 1,000 కోట్లు | 15 | ఎంపురాన్, లోక |

**చిన్న సినిమాల మ్యాజిక్: తక్కువ పెట్టుబడి.. భారీ లాభాలు**

2025లో చిన్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద పెద్ద శబ్దం చేశాయి. ముఖ్యంగా తెలుగులో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన లిటిల్ హార్ట్స్ సినిమా ఏకంగా 1223 శాతం లాభాలను ఆర్జించి అందరినీ విస్మయానికి గురిచేసింది. కేవలం 5 కోట్ల బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రం 65 కోట్లు వసూలు చేయడం ఒక అద్భుతం. అలాగే తమిళంలో వచ్చిన టూరిస్ట్ ఫ్యామిలీ కేవలం 7 కోట్ల బడ్జెట్‌తో 90 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. చిన్న సినిమాలు ఈ ఏడాది సుమారు 40 శాతం బాక్సాఫీస్ వాటాను దక్కించుకున్నాయి. పెద్ద సినిమాలకు లభించని మౌత్ టాక్ ఈ చిన్న సినిమాలను విజయ తీరాలకు చేర్చింది. ఓటిటిలో ముందే చూసే అవకాశం ఉన్నప్పటికీ, అద్భుతమైన భావోద్వేగాలు ఉన్న సినిమాలను మాత్రమే జనం థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నారని ఈ విజయాలు నిరూపించాయి.

**భారీ బడ్జెట్ చిత్రాల వైఫల్యం: స్టార్ పవర్ ఎందుకు పనిచేయలేదు?**

2025లో చిత్ర పరిశ్రమకు తగిలిన అతిపెద్ద దెబ్బ భారీ బడ్జెట్ చిత్రాల పరాజయం. సుమారు 2,500 కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టిన దాదాపు 10 పెద్ద సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాయి. సల్మాన్ ఖాన్ నటించిన సికందర్ దీనికి ప్రధాన ఉదాహరణ. 200 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ఈ చిత్రం కేవలం 182 కోట్లు మాత్రమే వసూలు చేసి నిర్మాతలకు నష్టాలను మిగిల్చింది. ప్రేక్షకులు ఇప్పుడు కేవలం హీరో ముఖం చూసి థియేటర్లకు రావడం లేదని, కథలో కొత్తదనం లేకపోతే ఎంత పెద్ద స్టార్ సినిమానైనా తిరస్కరిస్తున్నారని ఈ ఫలితం నిరూపించింది.అలాగే, కంగనా రనౌత్ రాజకీయ డ్రామా ఎమర్జెన్సీ మరియు టైగర్ ష్రాఫ్ నటించిన బాఘీ 4 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా విఫలవయ్యాయి. దక్షిణాదిలో కూడా రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కినప్పటికీ, కథనంలో వేగం లేకపోవడం వల్ల మిశ్రమ స్పందన పొందింది. ఈ చిత్రాల వైఫల్యం వల్ల దర్శకులు మరియు నిర్మాతలు ఇకపై కేవలం యాక్షన్ సీన్ల మీద లేదా గ్రాఫిక్స్ మీద కాకుండా, భావోద్వేగాల మీద మరియు స్క్రిప్ట్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఏర్పడింది.

**రీమేక్ సినిమాల పతనం:**

గతంలో ఒక భాషలో హిట్టయిన సినిమాను మరో భాషలో రీమేక్ చేసి సులభంగా డబ్బు సంపాదించేవారు. కానీ 2025లో ఈ ట్రెండ్ పూర్తిగా ముగిసిపోయింది. ఈ ఏడాది విడుదలైన సుమారు 40 రీమేక్ సినిమాల్లో 85 శాతం విఫలమయ్యాయి. దీనికి ప్రధాన కారణం ఓటిటి విప్లవం. మలయాళంలో లేదా తెలుగులో హిట్టయిన సినిమాను ప్రేక్షకులు సబ్‌టైటిల్స్‌తో ముందే చూసేస్తున్నారు. ఫలితంగా, అదే కథను మళ్ళీ హిందీలోనో లేదా తమిళంలోనో చూసేందుకు ప్రేక్షకులు ఆసక్తి చూపడం లేదు.

ముఖ్యంగా బాలీవుడ్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. గతంలో దక్షిణాది సినిమాల రీమేక్‌లతో కాలం గడిపిన హిందీ పరిశ్రమ, ఈ ఏడాది ఆ వ్యూహం ఫలించకపోవడంతో ఆత్మరక్షణలో పడింది. దీనివల్ల ఒరిజినల్ కంటెంట్‌కు డిమాండ్ పెరిగింది. రీమేక్‌లు కేవలం 5 శాతం వసూళ్లను మాత్రమే రాబట్టగా, కొత్త కథలతో వచ్చిన సినిమాలు 95 శాతం బాక్సాఫీస్ వాటాను దక్కించుకున్నాయి. ఇది భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

**ఓటిటి ప్రకటనలు -మారుతున్న వ్యాపార నమూనా**

2025లో ఓటిటి ప్లాట్‌ఫారమ్‌లు తమ వ్యాపార శైలిని పూర్తిగా మార్చేశాయి. గతంలో కేవలం సబ్‌స్క్రిప్షన్ల ద్వారా మాత్రమే ఆదాయం వచ్చేది, కానీ ఇప్పుడు యాడ్-సపోర్టెడ్ ప్లాన్స్ విప్లవాన్ని తెచ్చాయి. తక్కువ ధరకే ప్లాన్‌లు అందిస్తూ మధ్యలో ప్రకటనలు చూపించడం ద్వారా నెట్‌ఫ్లిక్స్, జియోహాట్‌స్టార్ వంటి సంస్థలు తమ యూజర్ బేస్‌ను 50 కోట్లకు పెంచుకున్నాయి. భారతదేశంలో ఓటిటి మార్కెట్ విలువ ప్రస్తుతం 19,000 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఈ కొత్త నమూనా వల్ల ప్రకటనదారులకు పెద్ద ఊరట లభించింది. టెలివిజన్ ప్రకటనలతో పోలిస్తే ఓటిటి ప్రకటనలు తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను చేరుకోగలుగుతున్నాయి. అలాగే, భారీ బడ్జెట్ సినిమాలు థియేటర్ల తర్వాత ఓటిటి హక్కుల ద్వారానే తమ పెట్టుబడిలో 40 శాతం వరకు వెనక్కి రాబట్టుకుంటున్నాయి. 2025లో థియేటర్ మరియు ఓటిటి మధ్య ఉన్న బంధం మరింత బలోపేతం కావడమే కాకుండా, కంటెంట్ సృష్టికర్తలకు ఇది ఒక పెద్ద ఆదాయ వనరుగా మారింది. 2025 సంవత్సరం భారత వినోద రంగానికి ఒక గ్రేట్ రిసెట్ లాంటిది. అహంకారాన్ని వీడి కథను నమ్ముకున్న వారే ఈ ఏడాది విజేతలుగా నిలిచారు. సినిమాలతో పాటు ఐపీఎల్ మరియు డిజిటల్ ప్రకటనలు ఈ రంగాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినోద మార్కెట్‌గా నిలబెట్టాయి.

# పల్లెపోరులో కాంగ్రెస్ ప్రభంజనం

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి పురుడుపోసుకున్నట్లు కనిపిస్తోంది. తాజాగా జరిగిన రాజకీయ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత మూడోసారి జరిగిన ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త తరహా రాజకీయాలకు తెరలేపిందని చెప్పాలి. సీఎం రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పరిపాలన మార్కులో పేరు సంపాదించుకుని 42 శాతం రిజర్వేషన్ల పంచాయతీ ఉన్నప్పటికీ భాజాగా 50% పైగా సర్పంచ్ పదవులను కైవసం చేసుకుని ముందు వరసలో ఉన్నారు.ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జనం అసలే దేకట్లేదన్నారు. రెండేళ్ల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ గ్రాఫ్ ఘోరంగా పడిపోయిందన్నారు. కానీ అవేవీ నిజం కాదని నిరూపిస్తూ సర్పంచ్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ దుమ్మురేపింది. దమ్ము చూపింది. పల్లెలపై తమకెంత పట్టు ఉందో నిరూపించుకుంది. రాష్ట్రంలో మెజారిటీ గ్రామాలు తమతోనే ఉన్నాయని స్టేట్ మొత్తం రీసౌండ్ వచ్చేలా చేసింది కాంగ్రెస్. హస్తం పార్టీ మద్దతుదారులు ఇంత భారీ స్థాయిలో గెలవడానికి రీజనేంటి? ఈ ఫలితాలతో వచ్చిన జోష్ కాంగ్రెస్ పరిషత్ ఎన్నికల్లోనూ కంటిన్యూ చేస్తుందా అన్నా అనుమానం కలుగుతుంది. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు వినిపిస్తున్నది ఒక్కటే.. కాంగ్రెస్ తీన్‌మార్. విపక్షాల విమర్శలు, సోషల్ మీడియా ట్రోల్స్, ప్రజా వ్యతిరేకత ఉందన్న ప్రచారాలన్నింటిని పటాపంచలు చేస్తూ.. పల్లె పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో.. కాంగ్రెస్ మద్దతుదారులు తిరుగులేని విజయాలను నమోదు చేశారు. మొత్తం 12 వేల 702 పంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో 7,050 స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించి.. గ్రామాల్లో తమకు తిరుగులేదని నిరూపించారు. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన హస్తం పార్టీ..మూడో విడతలోనూ అదే డామినేషన్ కంటిన్యూ చేసింది. మూడో విడతలో మొత్తం 4 వేల 159 గ్రామాలకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగరేసింది. ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ మద్దతుదారులు 2,286 స్థానాలు గెలిచారు. బీఆర్ఎస్ మూడు విడతల్లో కలిపి 3500 స్థానాల్లో గెలుపొందింది. బీజేపీ 708 స్థానాల్లో, ఇతరులు 1440కి పైగా స్థానాల్లో గెలిచారు. 31 జిల్లాల్లో ఎన్నికలు జరిగితే ఒక్క సిద్దిపేట మినహా.. మిగతా 30 జిల్లాల్లోనూ కాంగ్రెస్ ఆధిక్యం కనబర్చింది. రాష్ట్రంలో రెండేళ్ల పాలన తర్వాత.. సహజంగానే కాంగ్రెస్ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత ఉంటుందని భావించినప్పటికీ.. సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలు మాత్రం పూర్తి భిన్నంగా వచ్చాయి. ఈ భారీ విజయం వెనుక కొన్ని కీలక కారణాలు కనిపిస్తున్నాయ్. అందులో మొదటిది..గ్రౌండ్ లెవెల్‌లో సంక్షేమ పథకాలు చూపిన ప్రభావం ఒకటి. రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు గ్రామీణ ఓటర్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ముఖ్యంగా మహిళా ఓటర్ల శాతం.. ఈ ఎన్నికల్లో పెరగడం కాంగ్రెస్‌కు బిగ్ ప్లస్ పాయింట్. ఇక కాంగ్రెస్ అధికారంలో ఉండటం కూడా కొంత కలిసొచ్చింది. సాధారణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంలో ఉన్న పార్టీ వైపే గ్రామీణ ప్రజలు మొగ్గు చూపుతారు. గ్రామాల అభివృద్ధికి నిధులు కావాలన్నా, పథకాలు అందాలన్నా అధికార పార్టీ సర్పంచ్ ఉంటేనే మేలనే భావన ఓటర్లలో బలంగా ఉంది. ఈ తరహా ఆలోచన కూడా గట్టిగానే పనిచేసింది. ఇక.. సామాజిక సమీకరణాలు కూడా కొంత హస్తం పార్టీకి ప్లస్ అయ్యాయ్. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం కార్డుని.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తోందనే భావన ప్రజల్లో ఉంది. ఈఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు, దళిత, గిరిజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన ప్రాధాన్యత.. ఆయా వర్గాల ఓట్లని భారీగా కొల్లగొట్టేలా చేసింది. విపక్షాల బలహీనతతోనూ భారీ స్థాయిలో కాంగ్రెస్‌కు స్థానాలు ఇక విపక్షాల బలహీనత కూడా కాంగ్రెస్ ఈ స్థాయిలో స్థానాలు కొల్లగొట్టేందుకు మరో కారణం. బీఆర్ఎస్‌కు పట్టున్న కొన్ని జిల్లాల్లో మినహాయిస్తే మిగిలిన చోట్ల ఆ పార్టీ శ్రేణుల్లో నైరాశ్యం స్పష్టంగా కనిపించింది. ఇక బీజేపీ కేవలం అర్బన్ ఏరియాలకే పరిమితం కావడం, గ్రామాల్లో గట్టి క్యాడర్ లేకపోవడం కూడా కాంగ్రెస్‌కు కలిసొచ్చింది. కాంగ్రెస్ నాయకత్వం సమిష్టి వ్యూహం.. గ్రామాల్లో 3 రంగుల జెండా రెపరెపలాడేలా చేసింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులంతా.. ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గ్రామాల్లో తమ పార్టీకి చెందిన వారి మధ్య విభేదాలు తలెత్తకుండా, అభిప్రాయ భేదాలు రాకుండా చూసుకున్నారు. రెబల్స్ బెడద తక్కువ ఉండేలా జాగ్రత్తపడ్డారు. ఈ విషయంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. జిల్లాలవారీగా చూస్తే 31 జిల్లాల్లో 30 జిల్లాల్లో కాం గ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని కనబర్చింది. నల్గొండ, ఖమ్మం, వరంగల్‌లో కాంగ్రెస్ తన పట్టుని మరింత పటిష్టం చేసుకుంది. గతంలో బీఆర్ఎస్, బీజేపీ బలంగా ఉన్న నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోనూ హస్తం పార్టీ దుమ్మురేపింది. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్ జిల్లాల్లోనూ కాంగ్రెస్ ఫుల్ స్వింగ్‌లో కనిపించింది. సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూశాక రైజ్ అవుతున్న క్వశ్చన్ ఒకటే. పరిషత్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ కంటిన్యూ అవుతుందా? లేదా? అని! సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కేవలం గ్రామ స్థాయి విజయాలే కాదు రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు ఎగ్జాంపుల్‌గా మారనున్నాయి. మెజారిటీ గ్రామాల్లో విజయాలతో కాంగ్రెస్ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వచ్చింది. ఇది పరిషత్ ఎన్నికల ప్రచారంలో కీలకపాత్ర పోషిస్తుంది. ఇక సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయిన వారు, స్వతంత్రంగా గెలిచిన అభ్యర్థులు ఇప్పుడు అధికార పార్టీ వైపు చూస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో.. బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన వారు కూడా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు. ఇది జిల్లా, మండల పరిషత్ పీఠాలను కైవలం చేసుకునేందుకు కాంగ్రెస్‌కు రూట్ క్లియర్ చేస్తుంది. ఈ గెలుపుతో.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి.. ప్రజలు తమవైపే ఉన్నారనే బలమైన నమ్మకాన్నిచ్చింది. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందనే విమర్శలకు పల్లె జనం బ్యాలెట్ బాక్సుల ద్వారా స్ట్రాంగ్ మెసేజ్ పంపారు. ఇదే ఊపుని కొనసాగిస్తే రాబోయే పరిషత్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసే అవకాశాలుం టాయ్. తెలంగాణలో కాంగ్రెస్ మెజారిటీ సర్పంచ్ స్థానాల్లో జయకేతనం ఎగరేసింది. కానీ కొన్ని చోట్ల మాత్రం ఊహించని ఫలితాలు వచ్చాయ్. ఎమ్మెల్యేల సొంత ఊళ్లలోనే కాంగ్రెస్ మద్దతుదారులు ఓటమిపాలయ్యారు. పాలకుర్తి లాంటి చోట్ల.. రెబల్స్ భారీగా విజయం సాధించారు. ఇలాంటి సీన్లు చూశాక.. కాంగ్రెస్‌లో కొందరు నేతలు కచ్చితంగా తీరు మార్చుకోవాల్సిన అవసరముందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. ఎందుకంటే ఈ తరహా పరిస్థితులకు ఇప్పుడే చెక్ పెట్టకపోతే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంటుందనే చర్చ జరుగుతోంది. సర్పంచ్ ఎన్నికల నుంచి కొందరు కాంగ్రెస్ నేతలు నేర్చుకోవాల్సిన పాఠమేంటి? గెలుపు తమతోనే ఉండాలంటే చేయాల్సిన పనులేంటి? పంచాయతీ ఎన్నికల ఫలితాలు అధికార కాంగ్రెస్ పార్టీకి ఎంతటి విజయోత్సాహాన్ని ఇచ్చాయో.. అదే సమయంలో కొన్ని హెచ్చరికలను కూడా పంపాయ్. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నప్పటికీ ఒకరిద్దరు ఎమ్మెల్యేల సొంత గ్రామాల్లోనే ఎదురుదెబ్బలు తగలడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా.. పాలకుర్తి లాంటి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నుంచి రెబల్స్ ఎక్కువగా విజయం సాధించడం హాట్ టాపిక్‌గా మారింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ సొంత గ్రామం వీర్లపల్లిలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి గెలుపొందారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సొంత గ్రామం రంగారెడ్డి గూడలోనూ బీజేపీకి బలపర్చిన అభ్యర్థి విజయం సాధించారు. ఇంకొందరు నేతల ఇలాఖాల్లోనూ ఇతర పార్టీలకు చెందిన వారు గెలుపొందడం కాంగ్రెస్ శ్రేణులను నిరాశకు గురిచేసింది. అందువల్ల క్షేత్రస్థాయిలో పట్టు కోల్పోకుండా ఉండాలంటే కాంగ్రెస్ నేతలు నేర్చుకోవాల్సిన పాఠాలు, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలు చాలానే ఉన్నాయ్. ఎందుకంటే సొంత ఇలాకాలోనే పట్టు తప్పితే దాని ఎఫెక్ట్ భవిష్యత్తులో మామూలుగా ఉండదు. అది కొట్టే దెబ్బ నుంచి కోలుకోవడం కష్టమవుతుంది. ప్రత్యర్థులకు చేజేతులా ఓ అవకాశం ఇచ్చినట్లవుతుంది. ఏ పార్టీ ఎమ్మెల్యేలకైనా సొంత ఊరు అనేది బలమైన కోట లాంటిది. అక్కడే ఓటమి ఎదురైందంటే అది కేవలం సర్పంచ్ అభ్యర్థి ఓటమి కాదు. ఆ ఎమ్మెల్యే నాయకత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తికి సంకేతం. పాలకుర్తి లాంటి నియోజకవర్గంలో అధికార పార్టీ మద్దతిచ్చిన అభ్యర్థులు కాకుండా రెబల్స్ గెలవడమంటే పార్టీలో అంతర్గత విభేదాలు తారాస్థాయికి చేరాయని అర్థం. టికెట్ ఆశించిన వారికి నచ్చజెప్పడంలో గానీ, సరైన అభ్యర్థిని బరిలోకి దించడంలో గానీ నేతలు విఫలమయ్యారు. పాలకుర్తి కాంగ్రెస్ మహిళా నేత ఝాన్సీ రెడ్డి ఎప్పటి నుంచో పార్టీలో ఉన్న నాయకులకు కాకుండా.. తనకు నచ్చినవారికి, తన వర్గం వారిని సర్పంచ్ ఎన్నికల్లో ప్రోత్సహించారు. దాంతో ఏళ్లుగా పార్టీనే నమ్ముకొని ఉన్న నేతలు రెబల్స్‌ని బరిలోకి దించారు. దాంతో ఫలితాలు తారుమారు అయ్యాయి. ఇప్పుడు గెలిచినవారు తమకు సమయం వచ్చినప్పుడు ఎమ్మెల్యేలకు ఎన్నికల్లో సహకరించకుండా పక్కకు తప్పుకునే వీలుంటుంది. అందువల్ల స్థానిక ఎన్నికల్లో అన్నీ లెక్కలు బేరీజు వేసుకొని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఈ ఎఫెక్ట్ అసెంబ్లీ ఎన్నికలప్పుడు గట్టిగా తగులుతుంది. ఎమ్మెల్యేలు కూడా సొంత గ్రామాల్లో అభివృద్ధి పనులు కేవలం కాగితాల మీద కాకుండా జనం కళ్ల ముందు కనబడేలా చేయాలి. స్థానిక ప్రజలతో నిత్యం టచ్‌లో ఉండాలి. మా ఎమ్మెల్యే మాకు అందుబాటులో ఉంటారనే నమ్మకాన్ని కల్పించాలి. నియోజకవర్గాల్లో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడం వల్ల చివరికి అది పార్టీకే నష్టం చేకూరుస్తుంది. అందువల్ల ఎన్నికలకు ముందే అసమ్మతి నేతలతో మాట్లాడి వారిని బుజ్జగించాలి. పార్టీ క్రమశిక్షణను కచ్చితంగా అమలు చేయాలి. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలు అయిపోయాయ్. వీటికి పార్టీల గుర్తులతో సంబంధం ఉండదు కాబట్టి ఎవరు గెలిచినా తర్వాత వారిని తమ దారిలోకి తెచ్చుకునే అవకాశం ఉంటుంది. అయితే రాబోయేవి పరిషత్ ఎన్నికలు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పార్టీల గుర్తుల మీద జరుగుతాయ్. కాబట్టి కాంగ్రెస్ నాయకులు ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని నిర్లక్ష్యం చేయొద్దనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపు కోసం రాత్రింబవళ్లు కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు సరైన గుర్తింపు లేకపోతే.. వారు రెబల్స్‌గా మారతారు. కార్యకర్తల మనోభావాలను పట్టించుకోకపోతే.. వారు ఎన్నికల సమయంలో సైలెంట్‌గా ఉండిపోవడం గానీ, ప్రత్యర్థులకు మద్దతివ్వడం గానీ చేస్తారు. దాంతో జరిగే నష్టం ఒక్కోసారి ఊహకు కూడా అందదు. కష్టపడే కార్యకర్తలకు.. పదవులు, నామినేటెడ్ పోస్టులతో పాటు స్థానిక సంస్థల ఎన్ని కల్లో పోటీ చేసేందుకు అవసరమైన మద్దతు, సహకారం అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి.

రాష్ట్రంలో కొన్ని చోట్ల.. అధికారంలో ఉన్నాం కాబట్టి.. ఏ అభ్యర్థిని పెట్టినా గెలుస్తామనే ధీమా కూడా దెబ్బతీసింది. ప్రజలు ఇప్పుడు పార్టీతో పాటు పోటీ చేసే అభ్యర్థి వ్యక్తిత్వాన్ని, లోకల్‌గా వారికున్న ఇమేజ్‌ను కూడా చూస్తున్నారు. అన్నిసార్లు పార్టీ గుర్తు, మద్దతు మాత్రమే గెలిపించవు. అభ్యర్థి పర్సనల్ ఇమేజ్ కూడా ముఖ్యమే. అందువల్ల.. రాబోయే పరిషత్ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేసే ముందు ప్రజాభిప్రాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ హామీలు, రైతు రుణమాఫీ లాంటి పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా? లేదా? అన్నది పరిశీలించాలి. పథకాలు అందుతున్నా.. అందులో వివక్ష, పక్షపాతం ఉందని ప్రజలు భావిస్తే అది ఓట్ల రూపంలో వ్యతిరేకతగా మారుతుంది. అందువల్ల పార్టీ, వర్గం, గ్రూపు అనేవేవీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా చేస్తే ప్రభుత్వంపై జనంలో సానుకూలత పెరుగుతుంది. ఈ సర్పంచ్ ఎన్నికల్లో అక్కడక్కడా జరిగిన పొరపాట్లు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఓ వేకప్ కాల్ లాంటిది. ఇప్పుడు జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోకపోతే వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి.. చిన్న, చిన్న అసంతృప్తులు పెద్ద తుపానుగా మారే అవకాశం ఉంది. నాయకులు ఇప్పుడైనా తమ పనితీరు మార్చుకొని ప్రజల్లోకి వెళితే మరోసారి విజయం వరిస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# బిజినెస్

### ఈస్ట్‌మన్ ఆటో అండ్ పవర్ లిమిటెడ్ ద

## సోలార్ ఆవిష్కరణలు




విజయవా : ఎనర్జీ ట్రాన్సిషన్ సొల్యూషన్స్‌లో ప్రపంచ అగ్రగామిగా ఉన్న ఈస్ట్‌మన్ ఆటో & పవర్ లిమిటెడ్, లాస్ట్-మైల్ ఇ-మొబిలిటీ సొల్యూషన్స్, సోలార్ సొల్యూషన్స్ మరియు కంటిన్యూడ్ ఎనర్జీ సొల్యూషన్స్ అనే మూడు కీలక విభాగాలలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. క్లీన్ మరియు పునరుత్పాదక శక్తి వైపు మార్పును వేగవంతం చేయడానికి ఆవిష్కరణలను ముందుకు తీసుకువెళుతోంది. ఈ కంపెనీ 2025 డిసెంబర్ 19 నుండి 21 వరకు విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆర్ ఈ -ఎన్ ఎక్స్ టి 2025 సోలార్ రెన్యూవబుల్ ఎనర్జీ ఎక్స్‌పోలో పాల్గొన్నట్లు ఈరోజు ప్రకటించింది. పునరుత్పాదక ఇంధనం మరియు కొత్త సాంకేతికతల భవిష్యత్తుపై చర్చించడానికి ప్రముఖ పరిశ్రమ వేదిక ప్రముఖ వాటాదారులు, ఆవిష్కర్తలు మరియు విధాన రూపకర్తలను ఒకచోట చేర్చింది. ఈ ఎక్స్‌పోలో, ఈస్ట్‌మన్ విభిన్న అనువర్తనాల్లో శక్తి సామర్థ్యం, విశ్వసనీయత మరియు స్థిరత్వాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిన అధునాతన సౌర సాంకేతికతల సమగ్ర పోర్ట్‌ఫోలియోను ప్రదర్శించింది. నివాస, వాణిజ్య మరియు పారిశ్రామిక విభాగాల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా అనుకూలీకరించిన సౌర పరిష్కారాలను అందించడంలో కంపెనీ తన నిబద్ధతను పునరుద్ఘాటించింది, భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ పరివర్తనలో విశ్వసనీయ భాగస్వామిగా తన పాత్రను బలోపేతం చేసింది.

## రూ.8కి చేరిన కోడిగుడ్డు

**డిసెంబర్ - జనవరి మధ్య పీక్ డిమాండ్..ఫిబ్రవరి నుంచి కాస్త తగ్గే అవకాశం..దాణా, రవాణా ఖర్చులతో కోడిగుడ్డు ధరలపై ప్రభావం..**



గతంలో రూ. 6, రూ. 7 లకు దొరికే 'కోడిగుడ్డు' ధర ఇప్పుడు రూ. 8కి చేరింది. అయితే, ఇలా ఎందుకు పెరుగుతున్నాయని సాధారణ వినియోగదారుడి మదిలో ఒక ప్రశ్న మాత్రం ఉత్పన్నమవుతోంది. దేశంలోని చాలా ప్రాంతాల్లో, నగరాల్లో ఎగ్స్ రేట్లు పెరిగాయి. దీనికి ముఖ్యంగా, చలి కాలమే కారణమని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్-జనవరి మధ్య గుడ్ల వినియోగం ఎక్కువగా ఉంటుంది. చలికాలంలో ప్రొటీన్ రిచ్ ఫుడ్స్‌కు డిమాండ్ ఉంటుంది. స్కూల్ హాస్టల్స్, రోడ్ సైడ్ తిరుబండారాల షాపులు, ఇళ్లలో గుడ్ల వినియోగం పెరిగింది.

ప్రస్తుత పరిస్థితుల్లో కోడిగుడ్ల రేట్లు జనవరి చివరి వరకు ఇలాగే ఉండే అవకాశం ఉంది. ఫిబ్రవరి నుంచి డిమాండ్ తగ్గుతుంది. దీంతో ధరలు కూడా దిగి వచ్చే అవకాశం ఉంది. అయితే, గతంలోలాగా రూ. 5 లేదా రూ. 6కు ఎగ్స్ వచ్చే పరిస్థితి మాత్రం ఉండచపోచ్చు. ఇతర ప్రొటీన్ ఫుడ్స్‌తో పోలిస్తే ఎగ్స్ అందరికి అందుబాటులో ఉంటాయి. దీంతోనే వీటికి డిమాండ్ అధికంగా ఉంది.సరఫరా పెరిగినా, సరిపోవడం లేదు: గతేడాదితో పోలిస్తే దేశంలో ఎగ్స్ సరఫరా స్థిరీకరించబడింది. అయినా కూడా అనేక ప్రాంతాల్లో కొరత నమోదైంది. డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా పెరగలేదు. గత రెండేళ్లలో అనేక చిన్న, మధ్యతరహా యూనిట్లు దీర్ఘకాలిక నష్టాల వల్ల మూతపడ్డాయి. దీనికి తోడు కోళ్ల దాణాలో ముఖ్యమైన మొక్కజొన్న, సోయాబీన్ ధరలు పెరిగాయి. దీనికి వాతావరణ కారణాలు, అధిక ఇన్‌పుట్ ఖర్చులు పెరగడం వంటివి కారణం అవుతున్నాయి. ఫౌల్ట్రీ రైతు ఖర్చుల్లో కోళ్ల దాణాకే ఎక్కువగా 60 శాతం కన్నా ఎక్కువ వాటా కలిగి ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో, కోడిగుడ్ల ధరలు రూ. 6.5 నుంచి రూ. 7 కన్నా తక్కువగా ఉంటే రైతులకు ఆర్థికంగా స్థిరంగా ఉండవని పరిశ్రమ వర్గాలు సూచిస్తున్నాయి. రవాణా ఖర్చులు, ఎగ్స్ కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడటం కూడా ధరలు పెరగడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర్ ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, తూర్పు భారతదేశంలోని చాలా రాష్ట్రాలు దక్షిణ భారతదేశం నుంచి కోడిగుడ్ల సరఫరాపై ఆధారపడ్డాయి. రవాణా ఖర్చులు, ఇంధన ధరలు, లాజిస్టిక్స్ అడ్డంకులు వల్ల రిటైల్ మార్కెట్లకు సరఫరా చేరే సమయానికి గుడ్డుకు 20 నుండి 40 పైసలు పెరుగుతున్నాయి. ఈ కారణాల వల్ల ఎగ్స్ ధరలు పెరుగుతున్నాయని ఫౌల్ట్రీ ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నారు.

## 2026లో ఐపిఓ జాతర

**రేసులో జియో, ఎన్ ఎస్‌ఈ- రూ.2.50లక్షల కోట్ల సమీకరణకు సిద్ధం!**

**దేశంలోనే అతిపెద్ద ఐపీఓకు జియో సన్నాహాలుం-పబ్లిక్ ఇష్యూకు వాల్‌మార్ట్ సారథ్యంలోని ఫ్లిప్‌కార్ట్, ఫోన్‌పే**

**జూన్‌లోగా ఎస్‌బీఐ మూచువల్ ఫండ్ ఐపీఓ-అందరి చూపు ఎన్ఎస్ఈ, ఓయో, బోట్ వైపు!**




కొత్త ఏడాది 2026లోనూ భారత స్టాక్ మార్కెట్‌లో ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌ల (ఐపీఓ) జాతర జరగబోతోంది. ఫిన్‌టెక్, ఇంటర్నెట్ సేవలు, టెలికాం, పేమెంట్ యాప్స్, స్టాక్ ఎక్స్ఛేంజ్, ఆన్‌లైన్ రిటైలర్లు, ఆన్‌లైన్ ఆతిథ్య రంగ వేదికలు, గృహోపకరణాల విభాగాల కంపెనీలు ఇందుకు క్యూ కడుతున్నాయి. ఐపీఓ కోసం ఇప్పటికే 84 కంపెనీలు స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి క్లియరెన్స్ పొందాయి. ఈ కంపెనీలు దాదాపు రూ.1.46 లక్ష కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. మరో 108 కంపెనీలు కూడా 2026లోనే ఐపీఓకు వచ్చేందుకు సకల ప్రయత్నాలు చేస్తున్నాయి. వాటికీ లైన్ క్లియర్ అయితే, కంపెనీలు సమీకరించే నిధుల లక్ష్యం రూ.2.50 లక్షలకు పెరిగిపోతుంది. 2025 డిసెంబరు 29 నుంచి 2026 జనవరి 2లోగా మార్కెట్‌లో పలు కీలక పరిణామాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఓకు రానున్న ప్రముఖ అగ్రశ్రేణి కంపెనీలపై ఓ లుక్కేద్దాం.

**రిలయన్స్ జియో :** ఈసారి ఐపీఓల జాతరలో అందరి చూపు రిలయన్స్ జియో వైపే ఉండనుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఈ కంపెనీ టెలికాం, డిజిటల్ వ్యాపారాల్లో సత్తా చాటుతోంది. ఇది దాదాపు రూ.12 లక్షల కోట్లను సమీకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. ఇదే జరిగితే, భారత్‌లోనే అతిపెద్ద ఐపీఓ నిధుల సమీకరణను సాధించిన కంపెనీగా జియో రికార్డును సాధిస్తుంది. 2026లోనే జియో ఐపీఓ ఉంటుందని గతంలోనే ముకేశ్ అంబానీ సంకేతాలు ఇచ్చారు. అయితే అధికారికంగా నిర్దిష్ట తేదీని ప్రకటించలేదు.

**ఎన్ఎస్ఈ :**ప్రపంచ ప్రఖ్యాత నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) కూడా 2026 ఐపీఓల జాతరకు రెడీ అవుతోంది. అయితే సెబీ నుంచి కొన్ని అనుమతులు రావాల్సి ఉంది. ఈక్రమంలో పలు పెండింగ్ వివాదాల సత్వర పరిష్కారానికి రూ.1,300 కోట్లను ఎన్ఎస్ఈ సిద్ధంగా ఉంచినట్లు తెలుస్తోంది. సెబీ నుంచి దీనికి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ లభించడమే తరువాయి.

**ఫ్లిప్‌కార్ట్ :** ఫ్లిప్‌కార్ట్ గ్రూపులోని వివిధ సంస్థల విలీనానికి ఇటీవలే నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ జరుగుతోంది. 2026లో ఐపీఓకు వచ్చేందుకే ఈ ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారికమైన క్లారిటీ లేదు. అమెరికా దిగ్గజ కంపెనీ వాల్‌మార్ట్ సారథ్యంలో ఫ్లిప్‌కార్ట్ నడుస్తోంది. రూ.6 లక్షల కోట్ల మార్కెట్ వ్యాల్యుయేషన్‌ను ఈ కంపెనీ ఆశిస్తోంది.

**ఫోన్‌పే :** డిజిటల్ పేమెంట్ల రంగంలో రారాజుగా ఫోన్‌పే వెలుగొందుతోంది. ఇందులోనూ మెజారిటీ వాటా అమెరికా కంపెనీ వాల్‌మార్ట్‌కే ఉంది. ఐపీఓకు సన్నాహాలు చేసుకునే క్రమంలో, ఇప్పటికే డ్రాఫ్ట్ పత్రాలను సెబీకి ఫోన్‌పే సమర్పించింది. రూ.1.34 లక్షల కోట్ల వ్యాల్యుయేషన్‌ను ఈ కంపెనీ ఆశిస్తోంది. రూ.13వేల కోట్లను ఐపీఓ ద్వారా సమీకరించాలని భావిస్తోంది. ఈ ఐపీఓ తేదీపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**ఓయో :** ఓయో పూర్తి పేరు ఓరావెల్ స్టేస్. ఈ ప్రఖ్యాత ఆతిథ్యరంగ కంపెనీ కూడా ఐపీఓకు రెడీ అవుతోంది. జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్‌కు ఓయోలో దాదాపు 40 నుంచి 46 శాతం వాటా ఉంది. కంపెనీ వ్యవస్థాపకుడు రితేశ్ అగర్వాల్‌కు ఓయోలో దాదాపు 30 శాతం వాటా ఉంది. ఐపీఓ ద్వారా రూ.7వేల కోట్లను సమీకరించాలని ఓయో భావిస్తోంది. భారత స్టాక్ మార్కెట్‌లో నెలకొన్న భారీ అస్థిరత కారణంగా ఐపీఓకు రావడంలో ఈ కంపెనీ జాప్యం చేసింది.

**హీరో ఫిన్‌కార్ప్ :** 2026లో ఐపీఓకు వచ్చేందుకు హీరో ఫిన్‌కార్ప్ రెడీగా ఉంది. ఇప్పటికే డ్రాఫ్ట్ పత్రాలను సెబీకి సమర్పించింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.3,668 కోట్లను సమీకరించాలని ఈ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కొత్తగా షేర్ల జారీ ద్వారా రూ.2,100 కోట్లను, పాత షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా మిగతా మొత్తాన్ని సమీకరించనుంది.

**బోట్ :**బోట్ కంపెనీకి పేరెంట్ సంస్థగా ఉన్న ఇమేజిన్ మార్కెటింగ్ ఐపీఓకు వస్తోంది. ఇది ఇప్పటికే సెబీకి డ్రాఫ్ట్ పత్రాలను సమర్పించింది. ఇది రూ.4,400 కోట్లను సమీకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. కొత్త షేర్ల జారీతో పాటు పాత షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా ఈ నిధులను పొందనుంది. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, గోల్డ్‌మన్ సాచ్స్, నోమురాలను తన బ్యాంకర్లుగా బోట్ నియమించుకుంది.

**జెప్టో :** క్విక్ కామర్స్ కంపెనీ జెప్టో కూడా ఐపీఓకు వస్తోంది. ఇది సైతం రూ.4,400 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెబీకి వీలైనంత త్వరగా డ్రాఫ్ట్ పేపర్లను సమర్పించేందుకు ప్రస్తుతం జెప్టో కసరత్తు చేస్తోంది. ఐపీఓ షేరు ధర, జారీ చేయనున్న షేర్ల సంఖ్య, కీలక తేదీల గురించి ఇప్పటిదాకా ప్రకటన వెలువడలేదు.

**ఎస్‌బీఐ మూచువల్ ఫండ్ :** ఎస్‌బీఐ, ఫ్రాన్స్‌కు చెందిన అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ అముండి కలిసి ఎస్‌బీఐ మూచువల్ ఫండ్‌ను ఐపీఓకు తెస్తున్నాయి. 2026 జూన్‌లోగా ఈ కంపెనీ ఐపీఓకు వచ్చే అవకాశం ఉంది. ఇది మన దేశంలోనే అతిపెద్ద మూచువల్ ఫండ్ కంపెనీ.

**2025 డిసెంబరు 29 – 2026 జనవరి 2లోగా ఏం జరగనుంది ?**

2025 డిసెంబరు 29 నుంచి 2026 జనవరి 2లోగా స్టాక్ మార్కెట్‌లో పలు కీలక పరిణామాలు జరగనున్నాయి.

**మోడర్న్ డయాగ్నస్టిక్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఐపీఓ** 2025 డిసెంబరు 31న మొదలుకానుంది. ఇది జనవరి 2 వరకు తెరిచి ఉంటుంది.

గుజరాత్ కిడ్నీ కంపెనీ, ఈపీడబ్ల్యూ ఇండియా, శ్యామ్ ధని ఇండస్ట్రీస్, సన్‌డ్రెక్స్ ఆయిల్ కో, దాచేపల్లి పబ్లిషర్స్ 2025 డిసెంబరు 30న ఎన్ఎస్ఈ లేదా బీఎస్ఈలలోని వివిధ లిస్ట్‌లలోకి ఎక్కనున్నాయి. డిసెంబరు 31న ధార రైల్ ప్రాజెక్ట్స్, నానా టెక్, యాడ్ మ్యాక్ సిస్టమ్స్, బాయి కాకాజీ పాలీమర్స్, అపోలో టెక్నో ఇండస్ట్రీస్ ఎన్ఎస్ఈ లేదా బీఎస్ఈలలోని వివిధ లిస్ట్‌లలోకి ఎక్కనున్నాయి.ఈ టు ఈ ట్రాన్స్‌పోర్టేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ జనవరి 2న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ విభాగంలోకి లిస్ట్ కానుంది.

## 2026లో కొత్త లేబర్ రూల్స్

**జీతం నుంచి పీఎఫ్ కటింగ్ వరకు పెనుమార్పులు**



కొత్త లేబర్ కోడ్ 2026లో పూర్తిగా అమల్లోకి రానుంది.. దీంతో.. జీతం నుంచి పీఎఫ్ కటింగ్‌లు.. సామాజిక భద్రత వరకు అనేక మార్పులు చోటుచేసుకోనున్నాయి.. అయితే, 2025లో లేబర్ కోడ్‌లో పెద్ద సవరణ జరిగింది.. 28 చట్టాలను రద్దు చేసి, నాలుగు కొత్త చట్టాలను మాత్రమే ప్రకటించింది. నవంబర్ 21, 2025 నుండి, నాలుగు లేబర్ కోడ్‌లు వేతన కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020), సామాజిక భద్రతా కోడ్ (2020) మరియు వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ (2020) అమలులోకి రానున్నాయి.. ఈ చట్టాలు ఉద్యోగుల జీతం, పెన్షన్, సామాజిక భద్రత, ఆరోగ్యం వంటి నియమాలను పరిగణలోకి తీసుకోనుంది.. ఈ చట్టం 2026 కొత్త ఆర్థిక సంవత్సరం నుండి పూర్తిగా అమలు చేయబడుతుంది. తత్ఫలితంగా, మీ జీతం, విషయంలో మార్పులు సంభవిస్తాయి. ఈ నియమం మీ జీతంపై ఎలాంటి ప్రభావాన్ని చూపనుంది అనేది ఓసారి పరిశీలిద్దాం..

50 శాతం జీతం నిబంధనతో ఎలాంటి మార్పులు రానున్నాయి..?

కొత్త చట్టం జీతం నిర్మాణాన్ని కూడా స్పష్టం చేస్తుంది. కొత్త వ్యవస్థ ప్రకారం, జీతంలో ప్రాథమిక జీతం, డియర్‌నెస్ అలవెన్స్ మరియు ఇతర అలవెన్సులు మాత్రమే ఉంటాయి. ఈ భాగాలు కలిసి ఉద్యోగి మొత్తం జీతంలో కనీసం 50 శాతం లేదా కంపెనీకి అయ్యే ఖర్చు ఉండాలి మిగిలిన 50 శాతంలో హెచ్‌ఆర్ఏ, బోనస్‌లు, కమీషన్లు, పిఎఫ్ , ఓవర్‌టైమ్ మరియు ఇతర అంశాలు ఉంటాయి. ఈ భత్యాలు నిర్దేశించిన పరిమితిని మించి ఉంటే, అదనపు మొత్తం జీతంలో చేర్చబడుతుంది. ఇది వారి టేక్-హోమ్ జీతంపై ప్రభావం చూపుతుందని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. అయితే, ఉద్యోగులు కోరుకుంటే వారి పిఫ్ తగ్గింపులను రూ. 15,000 ప్రాథమిక జీతం వరకు వర్తింపజేయవచ్చని ప్రభుత్వం పేర్కొంది. ఈ పరిమితిని మించిన ఏవైనా తగ్గింపులు వారి కోరిక మేరకు ఉండనున్నాయి..

జీతాలపై ఎలాంటి ప్రభావం ఉండబోతుంది..?

50 శాతం వేతన నియమం యొక్క తక్షణ ప్రభావం ఏమిటంటే, యజమానులు వేతన అంతరాన్ని తొలగించడానికి ప్రాథమిక వేతనం మరియు కరవు భత్యం () పెంచాల్సి ఉంటుంది. ఈ నియమం ప్రావిడెంట్ ఫండ్ (పిఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, ఇతర సామాజిక భద్రతా ప్రయోజనాలతో సహా వేతన సంబంధిత తగ్గింపులను పెంచుతుంది. ఈ పరిణామాలపై ఆర్థిక నిపుణులు మాట్లాడుతూ.. ఇటువంటి పునర్నిర్మాణం జీతంలో పన్ను విధించదగిన భాగాన్ని పెంచుతుందని అన్నారు . 50 శాతం జీత పరిమితిని పాటించడం వల్ల పన్ను మినహాయింపులు పెరిగే అవకాశం ఉందని, ఇది ఉద్యోగుల బడ్జెట్‌లపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు.. అంటే, గతంలో పన్ను భాగాలుగా పరిగణించబడిన భత్యాలను ఇప్పుడు జీతంలో చేర్చవచ్చు. ఇది ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 15 ప్రకారం మొత్తం పన్ను విధించదగిన జీతం పెరుగుతుంది, విస్తరించిన జీతం బేస్ కారణంగా యజమాని మరియు ఉద్యోగి పిఫ్ సహకారాలను పెంచుతుందని పేర్కొంటున్నారు..

## కంపెనీ అమ్మేసి ఉద్యోగులకు రూ.2వేల కోట్ల బోనస్!

**ఒక్కొక్కరికీ రూ.4 కోట్ల మేర బెనిఫిట్! దాదాపు 540 మంది ఉద్యోగులకు ఈ మొత్తం అందేలా ప్లాన్**



సాధారణంగా కొన్ని కంపెనీలు ఉద్యోగులకు పండుగల సమయంలో బహుమతులు, బోనస్‌లు ప్రకటిస్తుంటాయి. అచ్చం అలానే క్రిస్మస్ వేళ తన ఉద్యోగులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు ఓ కంపెనీ సీఈఓ. ఏకంగా రూ.2000కోట్ల బోనస్‌ను కేటాయించి ఆశ్చర్యపరిచారు. దాదాపు 540 మంది ఉద్యోగులకు ఈ మొత్తం అందేలా చూశారు. ఇంతకీ ఆ కంపెనీ ఏంటి? ఎవరా సీఈఓ ఇప్పుడు తెలుసుకుందాం.

అమెరికాలోని లూసియానా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫైబర్‌బాండ్ సంస్థకు గ్రాహమ్ వాకర్ సీఈఓగా వ్యవహరిస్తున్నారు. తన తండ్రి స్థాపించిన ఈ నిర్మాణ రంగ సంస్థను 1.7 బిలియన్ డాలర్లకు ఇటీవల అమ్మేశారు. అయితే, ఈ విక్రయానికి ముందే కొనుగోలుదారైన ఈటన్ సంస్థకు ఒక షరతు విధించారు. ఇందులో 15 శాతం వాటా (సుమారు రూ.2వేల కోట్లు)ను కొన్నేళ్లుగా ఈ సంస్థలోనే కొనసాగుతోన్న 540 మంది ఉద్యోగులకు కేటాయించాలని స్పష్టం చేశారు. అందుకు ఈటన్ అంగీకరించడంతో రానున్న ఐదేళ్ల కాలంలో ఆ సిబ్బంది ఒక్కొక్కరికీ రూ.4 కోట్ల మేర అందనుంది. ఇప్పటికే అది వారి ఖాతాల్లో జమ కావడం మొదలైంది. ఆ ఉద్యోగులు కొత్త యాజమాన్యం కింద దీర్ఘకాలం ఉద్యోగంలో కొనసాగితే, వారికి అందే మొత్తం ఇంకా పెరగనుంది.

మొదట ఈ వార్తను ఎవరూ నమ్మలేదు. ఇదంతా ఆశ్చర్యంగా అనిపించింది. ఇది మాకు లాటరీనే అని బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తోన్న హెక్టర్ మొరెనో అన్నారు. 1995 నుంచి ఆ సంస్థలో పనిచేస్తోన్న లేసియాకీ, తమకు కేటాయించిన మొత్తం గురించి తెలుసుకొని ఉద్వేగానికి లోనయ్యారు. ఈ డబ్బుతో తన అప్పులు తీర్చుకుంటానని తెలిపారు. ఇలా ఉద్యోగులు ఒక్కోలా తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. గ్రాహమ్ తండ్రి క్లాడ్ వాకర్ ఈ ఫైబర్‌బాండ్ సంస్థను 1982లో స్థాపించగా, డిసెంబర్ 31న సీఈఓ పదవి నుంచి గ్రాహమ్ దిగిపోనున్నారు. ప్రస్తుతం ఈ బోనస్ వార్త నెట్టింట్లో వైరల్‌గా మారింది. దీనిపై ఇది మంచి క్రిస్మస్ స్టోరీ. ఇలాంటి పెట్టుబడిదారీ విధానం మనకు చాలా అవసరం. ఈ బాస్ తన ఉద్యోగుల్ని కుటుంబంలా భావించారు అని నెటిజన్లు స్పందిస్తున్నారు. అంతకుముందు ఓ ఫార్మా కంపెనీ యజమాని కూడా క్రిస్మస్ సందర్భంగా తన ఉద్యోగులకు ఏకంగా కార్లను కానుకగా ఇచ్చారు. హరియాణాకు చెందిన ఎమ్‌కే భాటియా తన సంస్థను విజయవంతంగా నడిపించిన ఉద్యోగులకు ఇలా కార్లను కానుకగా ఇచ్చి అందరినీ ఆశ్చర్య పరిచారు. ఇందుకు ఆ యజమాని ఇటీవల బాలీవుడ్‌లో విడుదలైన ధురంధర్ సినిమా నుంచి ప్రేరణ పొందినట్లు చెప్పారు.

ఇప్పుడు మాత్రమే కాదు

అయితే ఎమ్‌కే భాటియా ఇలా కార్లను కానుకగా ఇవ్వడం ఇదే మొదటిసారేం కాదు. ఈ ఏడాది దీపావళికి కూడా ఇలాంటి ఉత్తమ ఉద్యోగులకు కార్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. కంపెనీలో స్టార్ పెర్‌ఫార్మర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచిన 15 మంది ఉద్యోగులకు అక్టోబర్ 14న కార్లను కానుకగా ఇచ్చారు. టాటా పంచ్, మారుతి గ్రాండ్ విటారా వాహనాలను ఉద్యోగులకు అందించారు. ఈ కార్లను కంపెనీ పేరు మీదే కొని వాటికి ప్రతి నెలా ఫైనాన్స్ చెల్లిస్తారు. అయితే, ఉద్యోగులకు ఇచ్చిన వాహనాలు కూడా కంపెనీ వద్దే ఉంటాయి. కానీ వాటిని ఉద్యోగులు వివిధ పనులకు ఉపయోగించుకోవచ్చు. కంపెనీ అవసరం కోసం వాటిని వాడితే ఇంధనం ఖర్చును కూడా సంస్థ భరిస్తుంది. వ్యక్తిగతంగా కారును వినియోగిస్తే మాత్రం ఉద్యోగే ఇంధన ఖర్చును పెట్టుకోవాలి.

## హెచ్‌ఎన్ హాస్పిటల్‌లో క్యాన్సర్, డయాలసిస్ సేవలు

**ప్రారంభించిన రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ**




**ముంబయి:** రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ గొప్ప మనసు చాటుకున్నారు. ముంబయిలోని సర్ హెచ్‌ఎన్ రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్‌లో 'జీవన్' పేరిట కొత్త విభాగాన్ని ప్రారంభించారు. ఇందులో క్యాన్సర్, డయాలసిస్ పేషెంట్లకు సేవలు అందించనున్నారు. తన భర్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీతో కలిసి ఈ సేవలు అందుబాటులోకి తెచ్చారు. ఈ విభాగాన్ని తన తండ్రి రవీంద్రభాయ్ దలాల్‌కు అంకితమిచ్చారు. తోటివారిపై దయ, సేవాదృక్పథం కలిగిఉండాలని తన తండ్రి నేర్పించారని గుర్తుచేసుకున్నారు. ఆస్పత్రి విశేషాలతో కూడిన ఓ వీడియోను పంచుకున్నారు.

"రిలయన్స్ ఫౌండేషన్ హాస్పిటల్ ద్వారా ఇప్పటివరకు 33 లక్షల మంది రోగులకు, 16 లక్షల మంది చిన్నారులకు వైద్యం అందించాం. ఈ హాస్పిటల్‌లో కొత్తగా జీవన్ విభాగాన్ని తీసుకొస్తున్నాం. ఈ విభాగాన్ని నా తండ్రి రవీంద్రభాయ్ దలాల్‌కు అంకితమిస్తున్నా. ఈ విభాగంలో అత్యాధునిక కీమోథెరపీ, ఇమ్యునోథెరపీ, డయాలసిస్ వంటి వైద్య సేవలు ఒకేచోట లభిస్తాయి. ఇందులో పిల్లలకు ప్రత్యేకంగా కీమోథెరపీ వార్డ్ ఉంది. ఈ విభాగానికి వచ్చే ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా చిన్న పిల్లలు మెరుగైన ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తుపై నమ్మకంతో తిరిగి వెళ్లాలన్నదే మా సంకల్పం" అని నీతాఅంబానీ పేర్కొన్నారు.

## అదానీ వెసర్స్ అంబానీ



భారతదేశంలోని అత్యంత ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీకి 2025 సంవత్సరం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఆయన భారతదేశంలో అత్యంత ధనవంతుడిగా తన నంబర్ వన్ స్థానాన్ని నిలుపుకోవడమే కాకుండా, ఈ ఏడాదిలో సంపద అత్యధికంగా పెరగడంతో బిలియనీర్ కూడా అయ్యాడు. మరోవైపు గౌతమ్ అదానీకి కూడా ఈ ఏడాది చాలా కీలకంగా మారిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

**రిలయన్స్ బలంతో పెరిగిన అంబానీ సంపద ..**

2025లో ముఖేష్ అంబానీ సంపద పెరగడానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేర్లలో పెరుగుదల ప్రముఖ పాత్ర పోషించింది. ఈ సంవత్సరంలో ఆర్ ఐ ఎల్ షేర్లు దాదాపు 30% పెరిగాయి. ఈ పెరుగుదల అంబానీ నికర ఆస్తి విలువకు సుమారు 15 బిలియన్లు జోడించాయి. ఈ ఏడాది చివరి నాటికి, ఆయన నికర విలువ 105 108 బిలియన్ల మధ్య ఉంటుందని అంచనా. రిలయన్స్ టెలికాం వ్యాపారం, జియో, రిటైల్ రంగం బలమైన పనితీరు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించింది. 2025 లో భవిష్యత్తు సంసిద్ధతకు ముఖేష్ అంబానీ అధిక ప్రాధాన్యతనిచ్చారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రధాన పెట్టుబడులు పెట్టడం, కృత్రిమ మేధస్సుపై దృష్టి సారించి రిలయన్స్ ఇంటెలిజెన్స్ అనే కంపెనీ ప్రారంభం వంటివి మార్కెట్‌కు సానుకూల సంకేతాలను అందించాయి. ఇంకా 2026 లో రిలయన్స్ జియో గురించి ఊహాగానాలు కూడా పెట్టుబడిదారుల ఉత్సాహాన్ని రేకెత్తించాయి. ఇది అంబానీ సంపద పెరగడానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చిందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**రేసులో వచ్చిన గౌతమ్ అదానీ..**

గౌతమ్ అదానీకి 2025 సంవత్సరం కోలుకునే ఏడాదిగా మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఆయన గతంలో ఎదుర్కొన్న సవాళ్ల తర్వాత, ఈ ఏడాది అదానీ గ్రూప్‌నకు చెందిన అనేక స్టాక్‌లు తిరిగి బలపడ్డాయి. అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్ వంటి స్టాక్‌లలో బలమైన లాభాలు ఆయన సంపదకు సుమారు 14.2 బిలియన్లను జోడించాయి. అయినప్పటికీ గౌతమ్ అదానీ నికర విలువ ఈ సంవత్సరం ముగిసే సమయానికి ముఖేష్ అంబానీ కంటే దాదాపు 92 బిలియన్లు వెనుకబడి ఉంది.

**145 బిలియన్ల పెట్టుబడికి ప్లాన్స్..**

అదానీ గ్రూప్ రాబోయే ఆరు సంవత్సరాలలో మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక ఇంధన రంగాలలో 145 బిలియన్లను పెట్టుబడి పెట్టడానికి ఒక ప్రధాన ప్రణాళికను ప్రకటించింది. ఈ ప్రణాళిక భారతదేశ ఇంధన, మౌలిక సదుపాయాల రంగాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లగలదని అంచనా. ఈ వ్యూహం విజయవంతమైతే గౌతమ్ అదానీ రాబోయే కొన్ని సంవత్సరాల్లో వేగంగా సంపదను కూడబెట్టుకోగలదని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. 2025 లో ముఖేష్ అంబానీ భారతదేశంలో మొదటి అత్యంత ధనవంతుడుగా నిలిచి చరిత్ర సృష్టించాడు. రెండవ స్థానంలో గౌతమ్ అదానీ అత్యంత ధనవంతుడిగా ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారి ర్యాంకింగ్‌లు కూడా దగ్గరగా ఉన్నాయి, కానీ ఈ ర్యాంకింగ్ అంబానీ ఆధిక్యం స్పష్టంగా కనిపించింది. అయితే గౌతమ్ అదానీ పెద్ద పెట్టుబడి ప్రణాళికలు ఆశాజనకమైన భవిష్యత్తు అవకాశాలను అందిస్తున్నప్పటికీ, 2025 పూర్తిగా ముఖేష్ అంబానీ సంవత్సరంగా మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. రిలయన్స్ బలమైన పనితీరు, కొత్త వ్యాపార రంగాలలో పెట్టుబడులు, మార్కెట్ విశ్వాసం ఆయన్ను భారతదేశ బిలియనీర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిపాయని వెల్లడించారు.

## కిలో వెండి ధర రూ.2.50 లక్షలు.. ఆ గని పుత్తడి పరుగులు




హైదరాబాద్: నగరంలో వెండి, బంగారం ధరలు భారీగా పెరిగాయి . కిలో వెండి ధర రూ.2.50 లక్షలకు చేరింది. నెల రోజుల్లోనే దాదాపు రూ.80 వేలు పెరగడం గమనార్హం. 10 గ్రాముల బంగారం 24 క్యారెట్ల ధర రూ.1.43 లక్షలు, 22 క్యారెట్ల ధర రూ.1.31 లక్షలుగా ఉంది. అమెరికాలో ద్రవ్యోల్బణం అంచనాల కంటే తగ్గిన నేపథ్యంలో, తదుపరి సమీక్షలోనూ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత విధిస్తుందనే అంచనాలు పెరిగాయి. ఆర్థిక అనిశ్చితులు తొలగకపోవడంతో, సుస్థిరమనే భావనతో విలువైన బంగారం, వెండి పైకి పెట్టుబడులు తరలివస్తూనే ఉన్నాయి. గిరాకీకి తగ్గట్లు వెండి సరఫరా లేదని, అందువల్ల ధరలు పెరుగుతాయనే అంచనాలను దృష్టిలోపెట్టుకొని ఎక్కువమంది వెండిపై పెట్టుబడులు పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.. ఇక ఈ ఏడాది ఇప్పటికే పుత్తడి ( ధర దాదాపు 70 శాతానికి పైగా ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

## ఎస్ఐఐ రోబోటిక్ టెలిసర్జరీ మారథాన్



న్యూఢిల్లీ: భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ సర్జికల్ రోబోటిక్ వ్యవస్థ డెవలపర్ అయిన మంత్ర, 100 రోబోటిక్ టెలిసర్జరీలను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఒక మైలురాయి విజయాన్ని ప్రకటించింది. ఈ మైలురాయి సాంకేతికత-ఆధారిత ఆరోగ్య సంరక్షణ పరిణామంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది, స్వదేశీ ఆవిష్కరణల ద్వారా అధునాతన శస్త్రచికిత్స నైపుణ్యాన్ని దూరాలకు ఎలా విశ్వసనీయంగా అందించవచ్చో ప్రదర్శిస్తుంది. "ఎస్ ఎస్ఐఐ మంత్రంతో 100 టెలిసర్జరీలను పూర్తి చేయడం భారతీయ మెడ్‌టెక్ ఆవిష్కరణకు ఒక నిర్ణయాత్మక క్షణాన్ని సూచిస్తుంది" అని ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, ఇంక్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ మరియు డాక్టర్ సుధీర్ శ్రీవాస్తవ అన్నారు, "ఈ మారథాన్ రోబోటిక్ టెలిసర్జరీ స్కేల్ ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతకు నిజమైన క్లినికల్ ప్రదర్శన. అధునాతన శస్త్రచికిత్స సంరక్షణ ఇకపై భౌగోళిక ప్రాంతాలచే పరిమితం చేయబడదని మరియు భారతదేశంలో అభివృద్ధి చేయబడిన ప్రపంచ స్థాయి నైపుణ్యం సురక్షితమైన మరియు నమ్మదగిన సాంకేతికత ద్వారా ప్రతిచోటా రోగులను చేరుకోగలదని నిర్ధారించడం మా లక్ష్యం." మారథాన్ రోబోటిక్ టెలిసర్జరీలో అన్ని ప్రత్యేకతల నుండి ప్రముఖ సర్జన్లు ఉన్నారు.




# కాంగ్రెస్‌లో దిగ్విజయ్ ప్రకంపనలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ ఎంపీ దిగ్విజయ్ సింగ్ చేసిన సోషల్ మీడియా పోస్ట్ హస్తం పార్టీకి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టింది. ప్రధాని నరేంద్ర మోదీ పాత ఫొటోను షేర్ చేస్తూ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత బలాన్ని ఆయన ప్రశంసించడం రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ ఈ పోస్ట్ చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకొన్నది.

**అసలేం జరిగింది?**

- బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై దిగ్విజయ్ ప్రశంసలు
- మరో తలనొప్పి గా మారిన డిగ్గుభాయ్ వ్యవహారం
- మొన్నటివరకు కేంద్రం, మోదీపై ప్రశంసలు కురిపిస్తూ వచ్చిన శశిథరూర్

కాంగ్రెస్ సీనియర్ నేత అయిన దిగ్విజయ్ సింగ్ 1990ల నాటి ఓ అరుదైన ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అందులో బీజేపీ దిగ్గజం ఎల్కే అద్వాణి కుర్చీలో కూర్చొని ఉండగా, ఆయన పాదాల చెంతలో నేలపై ఒక సామాన్య కార్యకర్తలా (నేటి ప్రధాని) నరేంద్ర మోదీ కూర్చొన్నారు. ఆ చిత్రం కింద దిగ్విజయ్ సింగ్ ఓ ఆసక్తికరమైన విషయం చెప్పారు. "ఒక సమాన్య ఆర్‌ఎస్‌ఎస్ స్వయంసేవక్, జన్సంఘ్/బీజేపీ కార్యకర్త- నేల మీద కూర్చునే స్థాయి నుంచి దేశ ప్రధాని స్థాయికి ఎదిగారంటే, అది ఆ సంస్థ క్రమశిక్షణకు, బలానికి నిదర్శనం" అని అన్నారు.

**అధిష్టానమే టార్గెట్?**

'దిగ్విజయ్ పెట్టిన ఈ పోస్టును కేవలం ఒక ప్రశంసగా మాత్రమే చూడలేం. ఎందుకంటే ఆయన ఈ ట్వీట్ను నేరుగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీలకు ట్యాగ్ చేశారు. అంటే ఆయన నేరుగా అధిష్టానాన్నే టార్గెట్ చేశారు. బీజేపీలా కాంగ్రెస్ సంస్థాగతంగా బలంగా లేదని సూటిగానే చెప్పారు. కాంగ్రెస్లో కింది స్థాయి కార్యకర్తలకు గుర్తింపు లేదని, పార్టీలో సంస్థాగత లోపాలు ఉన్నాయని ఆయన పరోక్షంగా చురకలు అంటించారు' అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**రాహుల్ గాంధీని ఒప్పించడం కష్టం!**

తాను పెట్టిన ఈ పోస్టు గురించి తీవ్రస్థాయిలో దుమారం చెలరేగిన నేపథ్యంలో దిగ్విజయ్ సింగ్ తాజాగా దీనిపై స్పందించారు. "నేను కేవలం ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీల సంస్థాగత నిర్మాణం గురించి మాత్రమే చెప్పాను. బీజేపీ భావజాలాన్ని ఎప్పటికీ వ్యతిరేకిస్తూనే ఉంటాను" అని స్పష్టం చేశారు.

కానీ ఇక్కడే ఒక విషయాన్ని గమనించాలి. ఆయన రాహుల్ను పరోక్షంగా హెచ్చరించడం ఇదే మొదటిసారి కాదు. ఓ వారం క్రితం ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ, "మిమ్మల్ని ఒప్పించడం అంత సులభం కాదు. కానీ మన కాంగ్రెస్ పార్టీలో కచ్చితంగా అధికార వికేంద్రీకరణ జరగాలి" అని అన్నారు. ఇది కూడా పార్టీలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది.

**రాహుల్ దీనిపై స్పందించగలరా?**

దిగ్విజయ్ సింగ్ పోస్టును ఆసరాగా చేసుకుని బీజేపీ రాహుల్ గాంధీపై, కాంగ్రెస్ పార్టీపై సెటైర్లు వేసింది. "కాంగ్రెస్లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, ఒకే కుటుంబం చేతిలో ఆ పార్టీ బందీ అయ్యిందని దిగ్విజయ్ సింగ్ మాటలే నిరూపిస్తున్నాయి. మరి ఆయన వేసిన ట్రూత్ బాంబుపై రాహుల్ గాంధీ స్పందించగలరా?" అని బీజేపీ ప్రతినిధి సీఆర్ కేశవన్ ఎద్దేవా చేశారు.

మొత్తంగా చూసుకుంటే, ఓ వైపు కేరళకు చెందిన పార్టీ సీనియర్ నేత శశిథరూర్ పలు సందర్భాల్లో ప్రధాని మోదీని ప్రశంసించడం కాంగ్రెస్కు పెద్దతలనొప్పిగా మారింది. కాగా ఇప్పుడు దిగ్విజయ్ సింగ్ లాంటి సీనియర్లు బాహాటంగా పార్టీ అధిష్టానంపై అసంతృప్తి వెళ్లగక్కడం, ఆ పార్టీని తీవ్ర ఇరకాటంలోకి నెట్టేసింది. మరి దీనిపై రాహుల్, ప్రియాంక గాంధీలు ఎలా స్పందిస్తారో చూడాలి. అయితే పార్టీలో సంస్కరణలు కావాలంటూ ఆయన రాసిన లేఖను పాజిటివ్గా తీసుకుంటే, అది ఆ పార్టీకే లాభం చేకూరుస్తుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## 'హెచ్‌1-బీ' వీసాలపై మోసపోవద్దు

**అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు**




న్యూఢిల్లీ : వీసా దరఖాస్తుదారులకు భారత్లోని అమెరికా రాయబార కార్యాలయం హెచ్చరికలు జారీ చేసింది . అమెరికా ఆంక్షల నేపథ్యంలో హెచ్-1బీ వీసా ప్రాసెసింగ్, రెన్యువల్స్ ఆలస్యమవుతుండటంపై యూఎస్ ఎంబసీ స్పందించింది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకొని కొందరు నకిలీ ఏజెంట్లు మోసాలకు పాల్పడుతున్నారని పేర్కొంది. ఎలాంటి జాప్యాలకు తావు లేకుండా వీసా లభించేలా చూస్తామంటూ ఆ నకిలీ ఏజెంట్లు దరఖాస్తుదారుల్ని సంప్రదిస్తున్నారని అప్రమత్తం చేసింది. అలాంటి హామీలను నమ్మొద్దని, దానివల్ల ఆర్థికంగా నష్టం, ప్రయాణ ప్రణాళికల్లో ఇబ్బందులు తలెత్తవచ్చని ఎక్స్ వేదికగా అడ్వైజరీ జారీ చేసింది.
వీసా అపాయింట్మెంట్లు అధికారిక వెబ్సైట్ల ద్వారానే షెడ్యూల్ అవుతాయని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ ద్వారా కాకుండా ఇతర మార్గాల్లో ఎవరైనా వీసా (%ఎఖయి%) ఇప్పిస్తామంటే అది మోసం కిందికే వస్తుందని హెచ్చరించింది. అధికారిక ప్రక్రియలో భాగంగా పేర్కొన్న ఫీజు కంటే ఎక్కువ మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని సూచించింది. అమెరికా తీసుకొచ్చిన కొత్త సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ కారణంగా భారత హెచ్-1బీ దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతోన్న సంగతి తెలిసిందే. దాని కారణంగా కొన్ని నెలల పాటు వీసా ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి. ఈ వ్యవహారంపై మన దేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ అంశంపై అమెరికా వర్గాలతో చర్చిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

# ఎంజీనరేగా రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం

- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం నిర్ణయం
- ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళిక
- ఉద్దేశపూర్వకంగానే ఎస్ఐఆ ర్‌ను తీసుకొచ్చారన్న ఖర్గే



న్యూఢిల్లీ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీనరేగా) రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు.
పేద, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించకుండా చూసుకోవడానికి ఇంటింటిని సందర్శించాలని కాంగ్రెస్ నేతలను కోరారు. ఎంజీనరేగాపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం, దేశవ్యాప్తంగా ప్రజా ప్రచారాన్ని ప్రారంభించడం కాంగ్రెస్ నాయకుల సమష్టి బాధ్యత అని తెలిపారు. దిల్లీలో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మల్లికార్జున ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు.
ఎస్ఐఆర్ విషయంలో బీజేపీ, ఎన్నికల సంఘం కుట్ర స్పష్టంగా ఉందని, కాంగ్రెస్ తమ కార్యకర్తల ఓట్లు తొలగించకుండా చూసుకోవాలన్నారు మల్లికార్జున ఖర్గే. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలపై అందరం ఐక్యంగా పోరాడాలని సూచించారు. అలాగే బంగ్లాదేశ్లో మైనార్టీలైన హిందులవుపై జరుగుతున్న దాడులకు తాము ఖండిస్తున్నామని తెలిపారు. యావత్ దేశం వారి గురించి ఆందోళన చెందుతోందన్నారు.
'ఎంజీనరేగా రద్దు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమం'
ఎంజీనరేగా రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం కోసం నిర్దిష్ట ప్రణాళికను రూపొందించాలని పార్టీ నాయకులకు ఖర్గే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పౌరుల హక్కులు తీవ్రమైన ముప్పులో ఉన్న సమయంలో ఈ సీడబ్ల్యూసీ సమావేశం జరుగుతోందని అన్నారు. ఎంజీనరేగా యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన దార్శనిక చట్టమని కొనియాడారు.
ఈ స్కీమ్కు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయని అన్నారు. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండానే మోదీ సర్కార్ ఎంజీనరేగా చట్టాన్ని రద్దు చేసిందన్నారు. బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్తో సంబంధం ఉన్న సంస్థలు క్రిస్మస్ వేడుకలపై జరిపిన దాడులు మత సామరస్యాన్ని దెబ్బతీశాయని ఆరోపించారు. ఈ దాడులు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రతిష్టను దెబ్బతీశాయని విమర్శించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అనేది తీవ్రమైన సమస్య అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్ను ప్రజాస్వామ్య హక్కులను పరిమితం చేయడానికి పక్కా ప్రణాళికతో తీసుకొచ్చిన కుట్రగా అభివర్ణించారు. పేద, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లను ఓటరు జాబితా నుంచి తొలగించకుండా చూసుకోవడానికి ఇంటింటిని సందర్శించాలని కాంగ్రెస్ నేతలను కోరారు. ఎంజీనరేగాపై నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించడం, దేశవ్యాప్తంగా ప్రజా ప్రచారాన్ని ప్రారంభించడం కాంగ్రెస్ నాయకుల సమష్టి బాధ్యత అని తెలిపారు. దిల్లీలో శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో మల్లికార్జున ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు.
"ఇటీవల ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో మోదీ ప్రభుత్వం ఎంజీనరేగాను రద్దు చేసింది. దీంతో లక్షలాది మంది పేదలకు మోదీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది. ఎంజీనరేగాను రద్దు చేయడం జాతిపిత మహాత్మా గాంధీకి అవమానం. యూపీఏ ప్రభుత్వం పని చేసే హక్కు, ఆహార హక్కు, విద్యా హక్కు, ఆరోగ్య హక్కు వంటి ముఖ్యమైన చర్యలు తీసుకుంది. మోదీ ప్రభుత్వం పని చేసే హక్కుపై ముందస్తుగా క్రూరమైన దాడిని ప్రారంభించింది. అందుకు నేను చాలా బాధపడ్డాను. మోదీ ప్రభుత్వం పేదల పట్ల శ్రద్ధ చూపడం లేదు. కొంతమంది పెద్ద పెట్టుబడిదారుల లాభాల పట్ల మాత్రమే శ్రద్ధ చూపుతోంది" అని ఖర్గే వ్యాఖ్యానించారు.
ఈ యుద్ధంలో మనం గెలుస్తాం : ఖర్గే "ఎంజీనరేగా రద్దుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఒక ఉద్యమం చేపట్టడం కోసం ఒక నిర్దిష్ట ప్రణాళికను రూపొందించడం మన సమష్టి బాధ్యత. ఈ యుద్ధంలో మనం గెలుస్తాం. ఈ క్లిష్ట సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. అంతకుముందు, 2015 జనవరిలో కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం భూసేకరణ చట్టాన్ని సవరించినప్పుడు, కాంగ్రెస్ కార్యకర్తలు వీధుల్లోకి వచ్చారు. దీంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చింది. 2020 జూన్లో మోదీ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చారు. వీటిని పార్లమెంటులో ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి' : 'అయిన ఈ చట్టాలు ఉభయసభల్లో ఆమోదం పొందాయి. ఈ చట్టాలకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన 700 మందికి పైగా రైతులు చనిపోయారు. అప్పుడు మేము రైతులకు అండగా నిలిచాం. దీంతో 2021 నవంబర్లో ప్రధాని మోదీ రైతులకు క్షమాపణలు చెప్పి చట్టాలను రద్దు చేశారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేస్తారని చాలా ముందుగానే రాహుల్ గాంధీ అంచనా వేశారు. ఎంజీనరేగాను మళ్లీ మోదీ ప్రభుత్వం పునరుద్ధరిస్తుందని కూడా రాహుల్ ఇటీవలే అంచనా వేశారు" అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.
అగ్రనాయకులు హాజరు : దిల్లీలోని ఇందిరా భవన్లోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరిగింది. ఈ మీటింగ్కు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, సహా అనేకమంది నాయకులు పాల్గొన్నారు. అయితే కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ మీటింగ్ హాజరుకాలేదు. కొన్నాళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న శశిథరూర్ ఈ మీటింగ్కు హాజరయ్యారు.

## 2027 నాటికి 40 శాతానికి బంగ్లాదేశ్ ముస్లింలు

- అసోం సీఎం హిమంత వ్యాఖ్యలు
- అసోంలో సగటున 4శాతం పెరుగుతున్న బంగ్లా ముస్లింలు
- ఇది అసోం అస్థిత్వానికి ముప్పుగా పరిణమిస్తోంది
- ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడి హెచ్చరిక.



డిస్పూర్ : అసోం జనాభాలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని ఆ రాష్ట్ర సీఎం హిమంత బిస్వ శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా నిష్పత్తిపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 2027లో జనాభా లెక్కల నాటికి రాష్ట్రంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లింల జనాభా ఏకంగా 40 శాతానికి చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఏళ్ల తరబడి అనుసరించిన 'బుజ్జగింపు రాజకీయాల' వల్లే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చాయని మండిపడ్డారు. గువాహాటిలోని శ్రీమంత శంకరదేవ కళాక్షేత్రంలో శనివారం జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు. 2011 జనగణన నాటికి అసోంలో ముస్లింల జనాభా సుమారు 34 శాతంగా ఉందని, అందులో సుమారు 3 శాతం మంది స్థానిక అస్సామీ ముస్లింలను మినహాయిస్తే, బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా దాదాపు 31 శాతంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. గత జనగణనల నివేదికలను పరిశీలిస్తే అసోంలో ముస్లిం జనాభా సగటున 4 శాతం చొప్పున పెరుగుతోందన్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే, 2027లో జగనణన నాటికి బంగ్లాదేశ్ మూలాల ముస్లింల జనాభా సుమారు 40 శాతానికి చేరవచ్చని అంచనా వేశారు.
నాగరికతకు ముప్పు : అసోంలో బంగ్లాదేశ్ మూలాలున్న ముస్లిం జనాభా పెరగడం అనేది ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, నాగరికతకు సంబంధించిన సమస్య అని హిమంత స్పష్టం చేశారు. "మన సమాజాన్ని బలహీనపరిచేందుకు జరుగుతున్న కుట్ర ఇది. కాంగ్రెస్ పార్టీ అనుసరించిన బుజ్జగింపు విధానాల వల్ల దాదాపు 1.5 కోట్ల మందితో కూడిన ఒక 'కొత్త నాగరికత' (న్యూ సివిలిసాటిన్) క్రమంగా తయారైంది. ఇది అసోం సామాజిక, సాంస్కృతిక అస్థిత్వానికే ముప్పుగా పరిణమిస్తోంది. ఈ పరిణామాలు రాష్ట్ర భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.
శంకర్-అజాన్ సంస్కృతి లేదు : అసోం సాంస్కృతిక వారసత్వంపైనా సీఎం హిమంత స్పష్టమైన వైఖరిని వెల్లడించారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను ఆయన తప్పుబట్టారు. "అసోంలో కేవలం శంకర్ దేవ్, మాధవ్ దేవ్ (ప్రముఖ వైష్ణవ గురువులు) వారసత్వం మాత్రమే ఉంది. ఇక్కడ 'శంకర్-అజాన్' (హిందూ-ముస్లిం మిశ్రమ సంస్కృతి) అనే భావన లేదు" అని తేల్చి చెప్పారు. చరిత్రలో అజాన్ ఫకీర్ ఉన్నప్పటికీ, ఆయన సేవలను ఆ కోణంలోనే చూడాలని సూచించారు. దాన్ని అసోం ప్రధాన సంస్కృతితో ముడిపెట్టకూడదని పరోక్షంగా వ్యాఖ్యానించారు.
మొఘలులను ఓడించిన గొప్ప యోధుడు లచిత్ బోర్ఫుకాన్ గురించి కూడా సీఎం ప్రస్తావించారు. "లచిత్ బోర్ఫుకాన్ వారసత్వానికి సంబంధం లేని వ్యక్తులను ఆపాదించి మన పోరాటాన్ని బలహీనపరచకూడదు. మొఘలులను తరిమికొట్టిన ఏకైక వీరుడిగా లచిత్ను మనం చూడాలి" అని పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించి, అనవసరమైన పాత్రలను ఇరికించే ప్రయత్నాలను ఆయన ఖండించారు. మొత్తానికి జనాభా మార్పులు, కాంగ్రెస్ విధానాలపై అసోం సీఎం చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు.
సోం అసెంబ్లీ ఎన్నికల వేళ హిమంత బిస్వ శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అసోంలో జనాభా మార్పులపై ఆయన కొత్త చర్చకు దారితీశారు. రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక%-%సాంస్కృతిక అంశాలు మరోసారి కేంద్రబిందువుగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ను ఇరుకున పెట్టేందుకు ఈ అంశాలను ప్రచారాస్త్రాలు హిమంత బిస్వ శర్మ ఎంచుకునే అవకాశాలు ఉన్నట్లు తలుస్తోంది.

# తైవాన్‌కు ఆయుధాలు అమ్మొద్దు



- అమ్మితే మూల్యం చెల్లించుకుంటారు
- అమెరికాకు చైనా హెచ్చరిక
- ఇప్పటికే ఆయుధాల సరఫరాలో సహకరించిన 20 అమెరికా కంపెనీలపై ఆంక్షలు

బీజింగ్ : తైవాన్కు ఆయుధాలను విక్రయించాలని అమెరికా తీసుకున్న నిర్ణయంపై చైనా మండిపడింది. తైవాన్కు ఆయుధాలను విక్రయిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. అంతేకాదు, తైవాన్కు గత కొన్నేళ్లుగా ఆయుధాల సరఫరాలో పాల్గొన్న 20 రక్షణ కంపెనీలు, 10 మంది సీనియర్ ఎగ్జిక్యూటివ్లపై చైనా విదేశాంగ శాఖ ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షలు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రకటించింది. ఈ మేరకు గ్లోబల్ టైమ్స్ వార్త సంస్థ నివేదించింది. అమెరికా తైవాన్కు ఆయుధాలు సరఫరా చేయడం అంటే 'వన్-చైనా సిద్ధాంతం'తో పాటు చైనా-అమెరికా సంయుక్త ఒప్పందాలకు విరుద్ధంగా వ్యవహరించడమే అని బీజింగ్ ఆరోపించింది. ఈ చర్యలు చైనా అంతర్గత వ్యవహారాల్లో జోక్యమేనని, దేశ సార్వభౌమాధికారాన్ని, భౌగోళిక సమగ్రతను దెబ్బతీస్తున్నాయని వెల్లడించింది. చైనా ఆంక్షలు విధించిన కంపెనీల జాబితాలో నార్త్రోప్ గ్రుమ్మన్, బోయింగ్ (సెయింట్ లూయిస్), ఎల్3 హారిస్ మ్యారిటైమ్ సర్వీసెస్, గిబ్స్ అండ్ కాక్స్, రెడ్ క్యాట్ హోల్డింగ్స్, టీల్ డ్రోన్స్ వంటి 20 దిగ్గజ కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి. చైనాలో ఈ కంపెనీలకు ఉన్న స్థిర, చరాస్తులన్నింటినీ స్తంభింపజేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే, చైనా వ్యక్తులు లేదా సంస్థలు ఈ కంపెనీలతో ఎలాంటి వ్యాపార ఒప్పందాలు చేసుకోకూడదని నిషేధించింది. తైవాన్కు ఆయుధాల సరఫరాలో కీలకంగా వ్యవహరించిన ఆండూరిల్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు పామర్ లక్కీతో సహా 10 మంది ఎగ్జిక్యూటివ్ల విషయంలో కూడా బీజింగ్ కీలక కామెంట్లు చేసింది. వీరు చైనాలోకి ప్రవేశించడంపై పరిమితులు విధించడమే కాకుండా, చైనాలో ఉన్న వీరి ఆస్తులపై ఆంక్షలు విధించింది.
తైవాన్ అంశం చైనా జాతీయ ప్రయోజనాల్లో అత్యంత కీలకమైనదని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు. తైవాన్ విషయాన్ని అమెరికా-చైనా సంబంధాల మధ్య ఒక 'రెడ్ లైన్'గా అభివర్ణించారు. రెడ్ లైన్ దాటొద్దని హెచ్చరించింది. తైవాన్కు ఆయుధాలు విక్రయించే ఏ కంపెనీ అయినా, వ్యక్తి అయినా తమ తప్పుడు నిర్ణయానికి తగిన మూల్యం చెల్లించుకుంటారని స్పష్టం చేసింది. చైనా సార్వభౌమాధికారాన్ని తక్కువ అంచనా వేయవద్దని చెప్పింది.
గతవారం తైవాన్కు భారీ ఆయుధాల విక్రయానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆమోదం తెలిపారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రకారం, ఈ ప్రతిపాదిత ఆయుధ విక్రయాల విలువ 10 బిలియన్ డాలర్ల(సుమారు రూ.84,000 కోట్లు)ఉంటుంది. తైవాన్కు విక్రయించే వాటిలో మధ్యశ్రేణి క్షిపణులు, హౌవిట్జర్ ఫిరంగులు, అత్యాధునిక డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థలు, యాంటీ-ఆర్మడ్ డ్రోన్లు వంటి ఎనిమిది ఆయుధ ప్యాకేజీలు ఉన్నాయి. ఎనిమిది ఆయుధ ప్యాకేజీలలో ఐదు అయితే ఎం109ఏ7 హోవిట్జర్లు, హెచ్ఐఎంఏఆర్ఎస్ రాకెట్ వ్యవస్థలు, టీఓడబ్ల్యూ2బీ యాంటీ ట్యాంక్ క్షిపణులు, యాంటీ ఆర్మర్ డ్రోన్లు, ఎఫ్జీఎం-14బీ జావెలిన్ యాంటీ ట్యాంక్ క్షిపణులు తైవాన్ ఇప్పటికే బడ్జెట్ను కేటాయించింది. దీనికి తైవాన్ చట్ట సభ ఆమోదం మాత్రమే తెలపాల్సి ఉందని తైవాన్ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ఇటీవల తెలిపింది.

## విపత్తులు మిగిల్చిన నష్టం రూ.10లక్షల కోట్లు!

**ప్రకృతి ప్రకోపం కారణంగా ప్రపంచమంతా పలు ఘటనలు**

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాదిలో సంభవించిన పలు ప్రకృతి విపత్తులు తీవ్ర నష్టాలనే మిగిల్చాయి. ఆయా దేశాల్లో వడగాల్పులు, కార్చిచ్చులు, కరువు, తుపాన్లకు సంబంధించిన పది ఘటనల వల్ల దాదాపు 120 బిలియన్ డాలర్లకు (రూ.10.77లక్షల కోట్లు) పైగా నష్టం వాటిల్లినట్లు వెల్లడైంది. వాతావరణ మార్పులు, ప్రకృతి ప్రకోపం కారణంగా సంభవించిన ఈ పరిణామాలను విశ్లేషించిన బ్రిటన్కు చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ.. ఈ ఆర్థిక నష్టాల అంచనాలను రూపొందించింది. ఈ ఏడాదిలో ఎక్కువ ఆర్థిక నష్టానికి కారణమైన ఘటనల విషయానికొస్తే.. అమెరికాకు కాలిఫోర్నియా కార్చిచ్చు తీవ్రనష్టాన్ని కలిగించింది. దీని కారణంగా సుమారు 60 బి.డాలర్ల నష్టం జరిగినట్లు అంచనా. 400కుపైగా మరణాలు సంభవించాయి. ఆగ్నేయాసియాను తుపాన్లు, వరదలు అతలాకుతలం చేయగా.. వీటివల్ల 25బి.డాలర్ల నష్టంతోపాటు 1750 మంది ప్రాణాలు కోల్పోయారు. థాయ్లాండ్, ఇండోనేసియా, శ్రీలంక, వియత్నాం, మలేసియాల్లోనూ విపత్తుల వల్ల కలిగిన ఆర్థిక నష్టం ఎక్కువగానే ఉంది. చైనాలో వరదల కారణంగా 11.7బి.డా నష్టం జరగ్గా.. వేలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. బ్రెజిల్లో కరువు.. స్పెయిన్, పోర్చుగల్లలో కార్చిచ్చులు.. ఆస్ట్రేలియా, ఆఫ్రికా తీర ప్రాంతాల్లో తుపానులు.. ఇలా ప్రపంచ నలుమూలల ఇలాంటి ఉపద్రవాలు తీవ్ర ప్రభావం చూపాయి. భారత్లోనూ భారీ వరదలు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టాయి. పాకిస్థాన్లో వరదల కారణంగా 1860 మంది మరణించగా దాదాపు 70లక్షల మంది ప్రభావితమయ్యారు. మొత్తంగా ఇక్కడ 6 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్లు అంచనా. ఫిలిప్పీన్స్లో టైఫూన్ల కారణంగా లక్షలాది మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోగా.. దాదాపు 5బి.డాలర్ల కంటే ఎక్కువ నష్టం జరిగినట్లు అంచనా.

## భారతీయుల బహిష్కరణలో సౌదీ ది అగ్రస్థానం

- అదే బాటలో టాప్ 2లో అమెరికా
- 81 దేశాల నుంచి 24,600 మందికి భారతీయుల వెలి

న్యూఢిల్లీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. వీసా నిబంధనలు కూడా కఠినతరం చేశారు. ఈ క్రమంలోనే అక్రమంగా ప్రవేశించారన్న కారణంతో అమెరికాలోని వేలాది మంది భారతీయులను ఆ దేశం నిర్దాక్షిణ్యంగా మనదేశానికి పంపించింది. అయితే, మరో దేశం కూడా ఇదే బాటలో నడుస్తోంది. అదే సౌదీ అరేబియా. 2025లో 81 దేశాలు 24,600 మందికిపైగా భారతీయులను తమ దేశాల చట్టాలను, నిబంధనలను అతిక్రమించారంటూ స్వదేశానికి పంపించాయని ఇటీవల పార్లమెంటులో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ జాబితాలో సౌదీ అరేబియా అగ్రస్థానంలో ఉందని తెలిపింది. సౌదీ అరేబియా ఈ సంవత్సరంలో 11,000 మంది భారతీయులను తిరిగి పంపించిందని వెల్లడించింది. ఈ సంఖ్య అమెరికా బహిష్కరించిన దానికంటే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ ఏడాది అమెరికా 3800 మంది భారతీయ ప్రైవేట్ ఉద్యోగులను ఇండియాకు తిరిగి పంపించింది. ఇది గత ఐదేళ్లలో అమెరికా నుంచి బహిష్కరించబడిన సంఖ్య కంటే ఎక్కువే.

**ఏ దేశం నుంచి ఎంతమంది భారతీయులు వెనక్కి వచ్చారంటే?**

అమెరికాలోని వాషింగ్టన్ డీసీ నుంచి 3414 మందిని, హూస్టన్ నుంచి 234 మందిని తిరిగి భారతదేశానికి పంపించారు. ఇక ఇతర దేశాల విషయానికొస్తే మయన్మార్ 1591 మంది భారతీయులను, మలేషియా 1485, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 1469, బహ్రెయిన్ 764, థాయ్లాండ్ 481, కాంబోడియా 305 మంది భారతీయులను వెనక్కి పంపించాయి. విద్యార్థుల పరంగా చూస్తే యూకే నుంచి అత్యధికంగా 170, ఆస్ట్రేలియా నుంచి 114, నుంచి 45 మంది విద్యార్థులను.

# 'హిందువులు ఏకమవ్వండి

- బంగ్లాలో పరిస్థితిపై బిజేపీ ఆందోళన
- బంగాలో కాగడాల ర్యాలీ

ఢాకా: బంగ్లాదేశ్లో మైనారిటీలపై, ముఖ్యంగా హిందువులపై జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. ఈ ఘటనలకు నిరసనగా బీజేపీ శ్రేణులు బంగాల్లోని సిలిగురిలో కాగడాల ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేత అనితా మహతో మాట్లాడుతూ, "హిందువులు ఏకమవకపోతే ఇలాంటి హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉంటాయి. బంగ్లాదేశ్లో సనాతన హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు బాధాకరమైనవి. మతం కోసం కూడా మనం జీవనాధారాల కోసం పోరాడినట్లే పోరాడాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించారు.

**దాడులు ఆపాలని డిమాండ్ :** బంగ్లాదేశ్లో ఇటీవల ఇద్దరు హిందువులు మూక దాడి, హత్యకు గురికావడం భారత రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బంగాల్తో పాటు అసోం రాష్ట్రాల్లోనూ ఆందోళనలు జరిగాయి. కోల్కతా వీధుల్లో శుక్రవారం పెద్ద సంఖ్యలో నిరసనకారులు, ముఖ్యంగా కాషాయ దుస్తులు ధరించిన హిందూ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు. మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని వారు డిమాండ్ చేశారు.
ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్లో మైనారిటీలపై కొనసాగుతున్న హింసపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) ప్రతినిధి రంధీర్ జైస్వాల్, "బంగ్లాదేశ్లో హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు వంటి మైనారిటీలు ఎదుర్కొంటున్న నిరంతర శత్రుత్వం మాకు తీవ్రంగా కలవరపెడుతోంది. మైమెన్సింగ్లో ఇటీవల ఓ హిందూ యువకుడి హత్యను మేం ఖండిస్తున్నాం. ఈ నేరానికి పాల్పడినవారిని చట్టం ముందు నిలబెట్టాలని ఆశిస్తున్నాం" అని తెలిపారు.

**పౌర యుద్ధంలాంటి పరిస్థితులు :** ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ మంత్రి జయవీర్ సింగ్ కూడా స్పందించారు. "బంగ్లాదేశ్లో అధికార మార్పు తర్వాత అక్కడ పరిస్థితులు పౌరయుద్ధంలా తయారయ్యాయి. ముఖ్యంగా హిందూ సమాజమే ఎక్కువగా లక్ష్యంగా మారుతోంది. వారి ఆస్తులను తగలబెడుతున్నారు. ఇది తీవ్ర ఆందోళనకరమైన విషయం. ఈ అంశంపై దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. భారత్ ఈ పరిస్థితిని సహించదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

**మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతే**

మరోవైపు, బీజేపీ నేత షాజియా ఇల్మీ కూడా బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న హింసను తీవ్రంగా ఖండించారు. "అతివాదులు హిందువులను హత్యలు చేయడం, లించింగ్కు పాల్పడటం తాత్కాలిక ప్రభుత్వ నాయకత్వం కళ్లముందే లేదా వారి ప్రోత్సాహంతోనే జరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇది అత్యంత దురదృష్టకరం. ఏ నాగరిక సమాజంలోనూ ఇది ఆమోదయోగ్యం కాదు" అని ఆమె అన్నారు. బంగ్లాదేశ్లోని మైనారిటీల రక్షణ అక్కడి ప్రభుత్వ బాధ్యతేనని, ఈ విషయంలో మానవ హక్కుల సంస్థలు, ప్రతిపక్షాలు ఎంపిక చేసిన విధంగా స్పందించకూడదని ఆమె సూచించారు.



**నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే!**

కాంగ్రెస్ పార్టీ కూడా ఈ అంశంపై స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ మాట్లాడుతూ, "బంగ్లాదేశ్లో హిందువుల భద్రతను నిర్ధరించాల్సిన బాధ్యత భారత ప్రభుత్వానిదే. ఈ సమస్యను సంభాషణల ద్వారా పరిష్కరించాలి. విదేశాంగ మంత్రి, ప్రధాని మోదీ వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వంతో మాట్లాడాలి" అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత హరీశ్ రావత్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని అన్ని నాగరిక దేశాలు బంగ్లాదేశ్లో జరుగుతున్న హింసను ఖండిస్తున్నాయి. ఈ అంశంపై మన హైకమిషన్లు, రాయబార కార్యాలయాల ద్వారా అంతర్జాతీయంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి" అని అన్నారు. బంగ్లాదేశ్లోని జరుగుతున్న ఘటనలపై కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షిస్తోంది. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ను కోరుతోంది.




# కరోనాలో నమోదైన కేసు

● నాంపల్లి ప్రజాప్రతినిదుల కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్
● తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కరోనా కాలంలో నమోదైన కేసుకు సంబంధించి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఇతర నేతలు శనివారం నాడు నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసు విచారణలో భాగంగా కోర్టు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.
ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 2020లో కరోనా సమయంలో నిబంధనలను ఉల్లంఘించామనే ఆరోపణలతో గత ప్రభుత్వం తమపై తప్పుడు కేసులు బనాయించిందని తెలిపారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చాలని, సామాన్య ప్రజలపై చికిత్స భారం తగ్గించాలని డిమాండ్ చేసినందుకే అక్రమ కేసులు పెట్టారని చెప్పారు.
ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నామంటూ తమపై అభియోగాలు మోపడం అన్యాయమని పేర్కొన్నారు.కరోనా నిబంధనలను పూర్తిగా పాటిస్తూ ప్రజల పక్షాన శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశామని, ఎక్కడా నిబంధనల ఉల్లంఘన జరగలేదని కోర్టుకు తమ న్యాయవాదులు స్పష్టంగా వివరించారని మంత్రి తెలిపారు. కరోనా చికిత్స సామాన్యులకు భారంగా మారిన నేపథ్యంలో గత ప్రభుత్వానికి ఆ విషయం తెలియజేయడానికే నిరసన చేపట్టాల్సి వచ్చిందని కోర్టుకు వివరించినట్టు వెల్లడించారు.తమ వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసిందని, న్యాయస్థానాలపై తమకు పూర్తి నమ్మకం ఉందని, తప్పకుండా న్యాయం జరుగుతుందన్న విశ్వాసం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మంత్రి సీతక్క, ఇతర నేతల తరపున సీనియర్ న్యాయవాదులు నాగులూరి కృష్ణ కుమార్ గౌడ్, కూర్మ నరేందర్, ఎస్.ఎస్. రావు కోర్టులో వాదనలు వినిపించారు.

## మహిళా కమిషన్ విచారణకు నటుడు శివాజీ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: నటుడు శివాజీ బుద్ధభవన్‌లో మహిళా కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. హీరోయిన్స్‌ను ఉద్దేశించి శివాజీ చేసిన అభ్యంతర వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్ వివరణ ఇవ్వాలని శివాజీకి నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో విచారణకు హాజరైన శివాజీ.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. శివాజీ స్టేట్‌మెంట్‌ను మహిళా కమిషన్ రికార్డ్ చేసుకుంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా శివాజీ క్షమాపణలు చెప్పారు. అనుకోకుండా మాటలు దొర్లాయని మహిళా కమిషన్ ముందు శివాజీ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటామని నటుడు చెప్పినట్లు సమాచారం. కాగా.. ఇటీవల దండోరా చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరోయిన్‌ల వస్త్రధారణను ఉద్దేశించి నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దానిపై సోషల్ మీడియాలో స్పందించిన శివాజీ.. తాను అన్న మాటలను వెనక్కి తీసుకుంటున్నాను.. క్షమించాలని కోరారు.
అయినప్పటికీ మహిళా కమిషన్ మాత్రం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సిందే అంటూ నటుడికి నోటీసులు ఇచ్చింది. దీంతో శివాజీ వ్యక్తిగతంగా విచారణకు హాజరై.. మహిళా కమిషన్‌కు వివరణ ఇచ్చారు.

## జర్నలిస్టుల అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తున్నాం..

● అక్రిడిటేషన్ కార్డులపై మెలిక దుర్మార్గమైన చర్య..!
● బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టుల న్యాయమైన పోరాటానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. జీవో 252 సవరణను డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్న జర్నలిస్టులను అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తున్నాం. స్తున్నాం. జర్నలిస్టులకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 26,000 అక్రిడిటేషన్ కార్డు లు ఇచ్చారు. రిపోర్టింగ్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు అనే బేధం లేకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారు కేసీఆర్. కానీ, రేవంత్ రెడ్డి అక్రిడిటేషన్ కార్డులను 10 వేలకు తగ్గిస్తామని చెప్పడం దుర్మార్గం. డెస్క్ జర్నలిస్టులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం. సోషల్ మీడియా, యూట్యూబ్ జర్నలిస్టులను టెర్రరిస్టులుగా పోల్చడం దారుణం. జర్నలిస్టుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తిగా మద్దతు తెలుపుతుంది. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో జర్నలిస్టుల తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని ఎమ్మెల్యే వెల్లడించారు.

# బీసీలు ఒక శక్తిగా ఏర్పడాలి

● రిజర్వేషన్లకై ఉద్యమ పంథాను మార్చాలి ● బీసీ వ్యతిరేక రాజకీయ పార్టీల్లో వణుకు పుట్టించాలి
● బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లకై ఉద్యమ బాట పట్టాలి ● హై కోర్టులో బీసీల బలమైన వాదన వినిపించాలి
● ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలి ● భవిష్యత్తులో బీసీ బిడ్డలకు రాజ్యాంగ ఫలాలు అందించాలి
● 80 కుల సంఘాలు, 36 బీసీ సంఘాలు, 28 ఉద్యోగ సంఘాలు, న్యాయవాదుల, విద్యార్థి, మహిళ, కళామండలి, ప్రజా సంఘాలతో ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం ● పాలకులపై విమర్శలు గుప్పించిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల, మాజీ స్పీకర్ మధుసూధనాచారి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలు ఒక శక్తిగా ఏర్పడాలని, బీసీ వ్యతిరేక రాజకీయ పార్టీల్లో వణుకు పుట్టించాలని బీసీ నేతలు హెచ్చరించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం..సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు కేవలం 17శాతం రిజర్వేషన్లు కేటాయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో బీసీల వాదం బలంగా వినిపించాలని వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ఖచ్చితంగా 42% రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో రాష్ట్రంలో అగ్గిరాజేస్తమని హెచ్చరించారు. శనివారం 80 కుల సంఘాలు, 36 బీసీ సంఘాలు, 28 ఉద్యోగ సంఘాలు, న్యాయవాదుల , విద్యార్థి, మహిళ, కళామండలి, ప్రజా సంఘాలతో ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమాలాకర్, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, నందగోపాల్, అనంతయ్య తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ బీసి బిల్లుకై వత్తిడి తేవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకే పరిమితం అయ్యారని, అసెంబ్లీలో చట్టం చేసి హడావుడిగా ఎన్నికలు నిర్వహించారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో బీసీలకు పెంచిన రిజర్వషన్తోనే ఎన్నికలు నిర్వహించాలని, హైకోర్టులో కూడా ప్రభుత్వం గట్టి వాదలను వినిపించాలన్నారు. తెలంగాణలో బీసీలు నిర్వహించిన బంద్‌తో రాజకీయ పార్టీల వైఖరిలో మార్పు వచ్చిందన్నారు. పార్టీలకతీతంగా బీసీలు ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తే..ఢిల్లీలో బీసీ బిల్లుకు బాటులు పడుతాయన్నారు.
స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి రాజ్యాధికారంలో పెరగాల్సిన వాటా క్రమంగా తగ్గుతూ వస్తుందన్నారు. బీసీల్లో ఉన్న అనైక్యత, శత్రుత్వం, బీసీల బలహీనతలని, వీటిని అధిగమిస్తే..బీసీలకు తిరుగే ఉండదన్నారు. కొన్ని రాష్ట్రాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని, బీసీల రిజర్వేషన్ల లెక్క తేల్చిన తరువాతే ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్రానికి స్పష్టం చేశాయని, అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల లెక్క తేల్చిన తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని బీసీలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆయిల్ వెంకన్న బిసి పొలిటికల్ ఫ్రెండ్ కన్వీనర్, కోలా జనార్దన్ బీసీ డెమొక్రటిక్ జేఏసీ నాగుల శ్రీనివాస్ యాదవ్ అడ్వకేట్ల జేఏసీ, వేముల రామకృష్ణ అధ్యక్షులు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం, బీసీ కళ మండలి దప్పు స్వామి, ఉద్యోగ సంఘాలు మహిళా సంఘాలు ప్రజా సంఘాలు పాల్గొన్నారు

## 79 దేశాల భాగస్వామ్యంతో కన్హా శాంతి వనంలో 7వ 'విశ్వ సంఘ్ శిబిరం' ప్రారంభం

● హర్యానా, అస్సాం, పంజాబ్, తమిళనాడు మాజీ గవర్నర్లు హాజరు
● హిందువులు జ్ఞానం, తత్వ శాస్త్రంపై కొనసాగుతారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీకి చెందిన శ్రీ విశ్వ నికేతన్ ట్రస్ట్, భాగ్యనగర్ (హైదరాబాద్) సమీపంలోని ప్రశాంతమైన, విశాలమైన కన్హా శాంతి వనంలో 7వ విశ్వ సంఘ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నది. ఐదు రోజుల ఈ ప్రపంచ స్థాయి సమ్మేళనానికి అన్ని ఖండాలలోని 79 దేశాల నుండి 1,610 మంది కార్యకర్తలు, స్వయంసేవకులు, ప్రతినిధులు హాజరయ్యారు. శిబిరంలో పాల్గొన్న వారందరికీ శ్రీ విశ్వ నికేతన్ తరపున స్వాగతం పలికిన శ్యామ్ పరాండే మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి ముఖ్య కార్యకర్తలు ఒకచోట చేరి, పరస్పరం అనుసంధానమై తమ అనుభవాలను పంచుకుంటూ, సామూహిక సంకల్పాన్ని బలోపేతం చేసుకునే ఒక విశిష్టమైన వేదిక ఈ విశ్వ సంఘ్ శిబిరం అని పేర్కొన్నారు. "ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు, మన ఉమ్మడి లక్ష్యాన్ని, నిబద్ధతను పునరుద్ఘాటించే ఒక ఆనందదాయకమైన సమ్మేళనం అని అన్నారు. అయోధ్యలోని శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర న్యాస్ కోశాధికారి పూజనీయ స్వామి గోవింద దేవగిరి జీ డిసెంబర్ 25 సాయంత్రం 5:00 గంటలకు మొదలైన ప్రారంభ సమావేశానికి ఆశీస్సులు అందించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ కార్యవాహ దత్తాత్రేయ, హొసబళే కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి హార్ట్‌ఫుల్‌నెస్ మూవ్‌మెంట్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక మార్గదర్శి పూజనీయ శ్రీ దాజీ గౌరవ అతిథిగా విచ్చేశారు. భారతీయ విద్యాభవన్ అధ్యక్షులు, అస్సాం, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల మాజీ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ ఈ సమావేశానికి శిబిరాధికారిగా అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా ప్రముఖ రచయిత డాక్టర్ రతన్ శారదా రచించిన నాలుగు పుస్తకాలను కూడా విడుదల చేశారు. ఇవి, వివిధ దేశాల్లో హిందూ సంఘటనా కార్య చరిత్రను విస్తృత పరిశోధనలు, ఇంటర్వ్యూల ద్వారా నమోదు చేసినవి. వీటికి అదనంగా, పూజనీయ శ్రీ దాజీ రచించిన "ది హార్ట్ ఆఫ్ లార్డ్ రామ్", "హోలీ తీర్థంకరాస్" అనే రెండు కొత్త పుస్తకాలను మాన్య దత్తాత్రేయ హొసబళే ఆవిష్కరించారు.
ప్రపంచవ్యాప్తంగా హెచ్ ఎస్ ఎస్ కార్యక్రమాలలో ఆలపించే 'విశ్వ ప్రార్థన'కు ప్రసిద్ధ సంగీత దర్శకుడు రాహుల్ రణదే బాణీలు సమకూర్చగా, శంకర్ మహదేవన్ ఆలపించిన ప్రత్యేక వెర్షన్‌ను విడుదల చేశారు. ఫిల్‌హార్మోనిక్ ఆర్కెస్ట్రా నేపథ్యంతో ఈ రికార్డింగ్ ఆధారంగా రూపొందించిన ఒక థీమ్ వీడియోను కూడా ప్రదర్శించారు. సభికులను ఉద్దేశించి మాన్య దత్తాత్రేయ హొసబలే మాట్లాడుతూ హెచ్. ఎస్. ఎస్, ఇతర హిందూ సంస్థల కార్యకర్తలు తాము నివసించే దేశంతో సంబంధం లేకుండా ధర్మానికి అనుగుణంగా జీవించాలని, పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి, శ్రేయస్సును తీసుకువచ్చే సామర్థ్యం ధర్మానికి ఉందని ఆయన పేర్కొన్నారు. హిందువులు కేవలం జ్ఞానం, తత్వశాస్త్రం, సంస్కృతి, విజ్ఞాన శాస్త్రం ద్వారానే తప్ప తమ ప్రభావాన్ని ఎప్పుడూ బలప్రయోగంతో విస్తరించలేదు, ప్రకృతితో, సమాజంతో సామరస్య పూర్వక సహజీవనం ద్వారానే వారు విస్తరించారు" అని ఆయన అన్నారు. శిబిర నేపథ్యాన్ని నొక్కి చెబుతూ, "ధర్మ దృష్టి, సంఘ లక్ష్యం విడదీయలేనివి. సమాజ సేవ, ప్రకృతి పట్ల శ్రద్ధ అనేవి శాఖ నుండి వెలువడే ప్రధాన సందేశాలు" అని ఆయన తెలిపారు. డిసెంబర్ 28, ఆదివారం సాయంత్రం 4:30 గంటలకు కన్హా శాంతి వనంలో సార్వజనిక కార్యక్రమం (బహిరంగ కార్యక్రమం) జరుగుతుంది. పూజనీయ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ జీ, పూజ్య శ్రీ దాజీ సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ ఎల్లా ముఖ్య అతిథిగా హాజరవుతారు.

# సీఎం రేవంత్ పుస్తెల తాడు ఎత్తుకపోయే రకం

● మహబూబాబాద్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ ఎద్దేవా ● తెల్లారి లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు తప్ప చేసిందేం లేదని విమర్శ ● రూ.15 వేల రైతుబంధు ఏమైందని ప్రశ్నిస్తే విమర్శలా అని మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే వారి మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మహబూబాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇచ్చే బాపతు కాదని, అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మహబూబాబాద్‌లో జరిగిన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయిన రేవంత్‌రెడ్డి సంతోషంగా ఉండక.. పొద్దున లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, ఏడ్సుడు తప్ప ఇంకో పని చేస్తలేడని ఎద్దేవా చేశారు. అయనేదో అడ్డిమార్ గుడ్డిదెబ్బల సీఎం అయ్యిండు. అయినప్పుడు సంతోషంగా ఉండొచ్చుగదా..? తెల్లారి లేస్తే కేసీఆర్‌ను తిట్టుడు, మనమీదే ఏడుసుడు తప్ప చేసిందేం లేదు. కొన్ని రోజులు కాళేశ్వరం అంటడు. కొన్ని రోజులు ఫోన్ ట్యాపింగ్ అంటడు. కొన్ని రోజులు ఫార్ములా-ఈ అంటడు. ఎనకటికి ఎవడో ముఖం బాగలేక అద్దం పగులగొట్టుకున్నడట. రేవంత్‌రెడ్డి తీరు గూడా గట్లనే ఉన్నది. తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది.. 'కట్టిన ఇళ్లు, పెట్టిన పొయ్యి' లెక్క చేతుల పెడితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు' అని కేటీఆర్ మండిపడ్డారు.
'ఆడబిడ్డలకు ఇస్తనన్న నెలకు రూ.2,500 సంగతి ఏమైందంటే.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుత అంటడు. రైతులకు ఇస్తనన్న రూ.15 వేల రైతుబంధు ఏమైందంటే.. నీ పేగులు తీసి మెడల ఏసుకుంట అంటడు. ఇసుంటి మాటలే తప్ప, పని చేసుడు చేతగాదు. అత్తకు రూ.4 వేలు అంటివి, కోడలికి రూ.2 వేలు అంటివి. నిరుద్యోగులకు రూ.4 వేల నిరుద్యోగ భృతి అంటివి. తులం బంగారం అంటివి. నీ బొంద అంటివి. ఏడబాయె ఇయ్యన్నీ' అని దుమ్మెత్తి పోశారు.



'ఈయన (సీఎం) తులం బంగారం ఇచ్చే బాపతుగాదు.. అవసరమైతే మీ మెడల పుస్తెల తాడు ఎత్తుకపోయే రకం. ఈ సంగతి నేను ఎప్పుడో చెప్పిన ఆడబిడ్డలకు. ఇయ్యాల గదే పరిస్థితి కనబడుతున్నది. ఈయన తీరుతో ప్రజలు.. 'పాలిచ్చే బర్రెను అమ్మి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నం' అని బాధపడుతున్నరు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి. కేసీఆర్ ఎవరికి బీఫామ్ ఇస్తే వాళ్లనే గెలిపించండి. ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఫామ్ ఇచ్చిన నేతలనే గెలిపించాలె. ఎందుకంటే మీరంతా ఒక్కటే గుర్తుపెట్టుకోవాలె.. 'ఇదర్ హై కార్.. ఉదర్ సబ్ భేకార్'. కారు గుర్తు చూడాలె. ఓటెయ్యాలె. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలె' అని కేటీఆర్ అన్నారు.



# నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మరు

● ఇంట్లో పంచాయతీతో బిఆర్ఎస్ ప్రమాదంలో పడింది ● పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ అయోమయంలో పడింది
● హరీష్ రావు కేటీఆర్‌లతో ఏమీ అవుతలేదని కేసీఆర్ బయటకు వచ్చారు ● తెలంగాణ రాజకీయాల్లో కెసిఆర్‌తో ఎలాంటి ప్రభావం ఉండదు ● మెదక్ ఎంపీ రఘునందన్ రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దేశంలో నకిలీ గాంధీల మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గాంధీ పేరు లేకుంటే నకిలీ గాంధీలకు మనుగడ ఉండదని భయపడుతున్నారని విమర్శించారు.
సోనియాగాంధీ కుటుంబానికి చిత్తశుద్ధి ఉంటే వారి హయంలో గాంధీ పేరుతో ప్రవేశ పెట్టిన పథకాల శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 150 పథకాల్లో రెండు, మూడు పథకాలు మాత్రమే కాంగ్రెస్ గాంధీ పేరు పెట్టిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగే హింసపై కాంగ్రెస్ కనీసం ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తండ్రి ఈవీఎంలు ప్రవేశపెడితే కొడుకు దాన్ని వ్యతిరేకిస్తాడు. మీరు గెలిస్తే ఈవీఎంలు పని చేస్తున్నట్లా.. మేము గెలిస్తే పని చేయనట్లా?. ఇదెక్కడి సంస్కృతి ? రాహుల్ గాంధీకి తండ్రి అంటే గౌరవం, విశ్వాసం లేదు.
ముక్కలైన కాంగ్రెస్.. దేశాన్ని ముక్కలుగా చేయాలని చూస్తోంది. గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు , కంప్యూటర్ ఆపరేటర్‌లకు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఇంకెవరికి పైసలు ఇవ్వదు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రూపాయి అందడం లేదు. లోకల్ అడ్మినిస్ట్రేషన్ అనే పదానికి అర్థం లేకుండా కాంగ్రెస్ చేసింది. గతంలో కాంగ్రెస్ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చింది. మల్లికార్జున ఖర్గే ముందు.. మీ సొంత రాష్ట్రంలో పంచాయతీ చూసుకోండి. అక్కడ రేపు ఎన్నికలు వస్తే ఏమవుతుందో అది చూసుకోండి' అని రఘునందన్ రావు విమర్శించారు. బావ, బామ్మర్థులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.
కేసీఆర్ బయటికి వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదని విమర్శించారు. డబ్బులు ఉన్నాయి కాబట్టి కేసీఆర్ సభలు పెడుతున్నారని ఆరోపించారు.
బావ, బామ్మర్థులతో అవ్వట్లేదని కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. కేసీఆర్ బయటకు వచ్చిన తెలంగాణ రాజకీయంలో ఎలాంటి ప్రభావం ఉండదు. డబ్బులు ఉన్నాయి కాబట్టి సభలు పెడుతున్నారు. డబ్బులు పెట్టిన జూబ్లీహిల్స్ , కంటోన్మెంట్‌లో ఏమి జరిగిందో అదే అవుతాది తప్ప ఒరిగేదేమీ లేదు. ఇంట్లో పంచాయితీతో బీఆర్ఎస్ ప్రమాదంలో పడింది.
అందుకే కేసీఆర్‌ను బయటకు తెచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాతో చెప్పిన మాటలు నిజం. మా నాయకుడు మాతో మాట్లాడితే దానికి బ్రేకింగ్‌లు, స్క్రోలింగ్‌లు ఎందుకు..?. మోదీ తమను ఒక్కసారి మజ్లిస్‌తో కంపేర్ చేయడం అనేది వాస్తవం. మా లీడర్ల ఇంట్లో మేము భోజనానికి వెళ్తే తప్ప ?. ఎంపీ అరవింద్ కొత్త ఇల్లు కట్టారని ఎంపీ భోజనానికి పిలిచారు. అలా ఏదైనా వేడుక ఉంటే అందరం కలుస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

## అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించండి

ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డుల జారీ కోసం విడుదల చేసిన జీవో 252 ను సవరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) విజ్ఞప్తి చేసింది. ఫెడరేషన్ ప్రతినిధి వర్గం శనివారం సమాచార భవన్ లో రాష్ట్ర సమాచార,పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ సిహెచ్. ప్రియాంకను కలసి 252 జీవో లో తీసుకు రావలసిన మార్పులను సూచించింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, కో- కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, బండి విజయకుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడి బాపురావులతో పాటు నాయకులు రఘురాం, పద్మనాభరావు తదితరులు కమీషనర్ తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అక్రిడిటేషన్ల జీవోకు తగిన సూచనలు చేస్తూ మార్పులు సూచించాల్సిందిగా ఫెడరేషన్ ప్రతినిధి వర్గానికి కమిషనర్ సూచించారు. డెస్క్ జర్నలిస్టులకు, రిపోర్టర్లకు వేర్వేరు రకాల కార్డులు జారీ చేయడం పట్ల ఫెడరేషన్ ప్రతినిధి వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది.అదే విధంగా వార, పక్ష,మాస దినపత్రికల అర్హతకు సంబంధించి జారీ చేసిన నిబంధనలో మార్పులు తీసుకురావాలని కోరారు. వార పత్రికలకు కనీసం 45 సంచికలు పక్షపత్రికలకు కనీసం 22 సంచికలు, మాసపత్రికలకు కనీసం 11 సంచికలు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని కోరారు. ఈ విధానం పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడుతుందని, న్యాయమైన జర్నలిస్టులను తొలి దశలోనే వృత్తికి దూరం చేసేందుకు ఈ జీవో తోడ్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దినపత్రికలు ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(పీఆర్ జీఐ) నుండి సర్టిఫికెట్ దాఖలు చేయాలనే నిబంధన చేర్చడం పట్ల అభ్యంతరం తెలిపారు. కేబుల్ చానళ్ళకు విధించిన కఠినమైన నిబంధనను సడలించాలని సూచించారు. జీవో 252 పాత్రికేయులపై సెన్సార్‌షిప్ విధించినట్లుగా ఉందని వారు పేర్కొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

మంత్రి సీతక్కను కలిసిన రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న "వికసిత్ భారత్ -గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)" చట్టాన్ని రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ఏలభద్రి లింగయ్య ఆధ్వర్యంలో జేఏసీ ప్రతినిధి బృందం గ్రామీణాభివృద్ధి మంత్రిని కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. ప్రతినిధులు మాట్లాడుతూ, కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీ పథకపు అసలు లక్ష్యాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని, ముఖ్యంగా కూలీలకు హామీ ఉన్న ఉపాధి, వేతన భద్రత దెబ్బతింటుందని పేర్కొన్నారు. కొత్త చట్టంలోని నిధుల పంపిణీ విధానంలో రాష్ట్రాలపై 40 శాతం భారం మోపే ప్రతిపాదన అమలు సాధ్యం కాదని, ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలకు ఇది తీవ్రమైన భారం అవుతుందని జేఏసీ నాయకులు చెప్పారు. ఇప్పటివరకు కేంద్రం అధిక భాగం వ్యయం భరించగా, ఇప్పుడు 60:40 నిష్పత్తి విధించడం వల్ల పథకం అమలు కష్టసాధ్యమవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ సిబ్బందికి పెండింగ్ వేతనాల్ని వెంటనే విడుదల చేయాలని గౌరవ మంత్రిగారిని జేఏసీ ప్రతినిధులు కోరారు. చట్టబద్ధ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ఏకపక్ష నిర్ణయాలను రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. శనివారం ఉద్యోగులు మంత్రివర్యులు పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ధనసరి సీతక్కను పలు సమస్యల పరిష్కారం కొరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎలబద్రి లింగయ్య, రాష్ట్ర జేఏసీ కో చైర్మన్లు ఏ.పి.ఓ ల గౌరవాధ్యక్షులు మోహన్ రావు, ఏ.పి.ఓ రాష్ట్ర అధ్యక్షులు అంజిరెడ్డి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, కంప్యూటర్ అండ్ అకౌంట్ అసిస్టెంట్ ల రాష్ట్ర అధ్యక్షులు మురహరి విజయకుమార్, టెక్నికల్ అసిస్టెంట్ల రాష్ట్ర అధ్యక్షులు వెంకటరామరెడ్డి మరియు రాష్ట్ర జేఏసీ కో-చైర్మన్లు గిరి గౌడ్, రామకృష్ణ, రఘు, గురు చరణ్ సింగ్, కృష్ణ గౌడ్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## దళితుల భూములపై దౌర్జన్యం

కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత ఫైర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని విమర్శలు చేశారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాలో జనం బాటలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. మెడికల్ కాలేజీకి 40 ఎకరాల దళితుల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకువచ్చారని ఆక్షేపించారు. దుందిబీ నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటాపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. అభివృద్ధి అవకాశాలు అందరికీ సమానంగా రావాలని సూచించారు. సామాజిక తెలంగాణ సాధనకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని పరుగులు పెట్టించినట్లుగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. నల్ల మట్టి తీసేందుకు రైతుల వద్ద తీసుకున్న900 ఎకరాల భూమిని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో డిండి ప్రాజెక్టుకి నీటిని తరలించలేదని.. ప్రభుత్వం మారిన కూడా ఇంకా సర్వేలే జరుగుతున్నాయని కవిత విమర్శించారు.

## కామర్స్, ఫైనాన్స్ గ్రాడ్యుయేట్లకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఉచిత ఉపాధి శిక్షణ



కరీంనగర్ : తెలంగాణలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు -కార్పొరేట్ రంగంలో ప్రారంభ స్థాయి అవకాశాలను కోరుకునే కామర్స్ మరియు ఫైనాన్స్ గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత ఉపాధి-ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించాయి.దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 30 డిసెంబర్ 2025. ఈ బ్యాచ్ జనవరి 2026 మొదటి వారం నుండి ప్రారంభమవుతుంది. శిక్షణ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో నిర్వహించబడుతుంది. ఆసక్తి మరియు నిబద్ధత కలిగిన అభ్యర్థులు 9052372023కి కాల్ చేసి దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో 100 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించిన డేటా ఇంజినీరింగ్ కార్యక్రమాల విజయంతో, ఈ సంస్థ ఇప్పుడు నిరుద్యోగులైన కామర్స్ మరియు ఫైనాన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ల కోసం ఈ కొత్త చొరవ ద్వారా తన సేవలను విస్తరిస్తోంది. ఈ కార్యక్రమం కార్పొరేట్ రంగం లేదా సీఏసంస్థలలో కెరీర్‌ను ప్రారంభించాలనుకునే ఎంబీఏ (ఫైనాన్స్) మరియు ఎం.కామ్ గ్రాడ్యుయేట్ల కోసం ఉద్దేశించినది. ప్రస్తుతం సీఏ లేదా సీఎంఏ వంటి వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న అభ్యర్థులు ఈ బ్యాచ్‌కు అర్హులు కారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఈ శిక్షణ పాఠ్యాంశాలను చాలా జాగ్రత్తగా రూపొందించారు. ఇందులో కార్పొరేట్ అకౌంటింగ్ ప్రాథమికాంశాలు, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, కార్పొరేట్ నైతిక విలువలు పని ప్రదేశంలో ఉండాల్సిన సంసిద్ధత, మరియు ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం వంటి అంశాలు ఉంటాయి. ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలు, కార్పొరేట్ సేవా రంగాలు మరియు సీఏ సంస్థలలో ప్రారంభ స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.యువత సాధికారత మరియు సేవా ఆధారిత విద్య పట్ల సంస్థకు ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ, ఈ కోర్సును పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు.



# కలర్స్

LIFE IS A RAINBOW



# తెలంగాణ రాజకీయాల్లో పదనిసలు

**వరుస విజయకేతనాలు ఎగరేస్తున్న కాంగ్రెస్**

**ప్రజల నమ్మకాన్ని తిరిగి చూరగొనే పనిలో బిఆర్ ఎస్**

**క్రమక్రమంగా బలహీన పడుతున్న కమలం పార్టీ**

**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా దూసుకెళ్తోంది. అధికారంలోకి వచ్చి రెండవ 20 25 సంవత్సరంలో రాజకీయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు వెళ్తుది. అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఎనిమిది ఎంపీ స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ పార్టీకి సమయం, కమ్యూనిస్టు పార్టీలు, టీజేఎస్ మద్దతు ఇవ్వడంతో ఆ తదుపరి జరిగిన కంటోన్మెంట్ ఉపా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం ఒక్క స్థానం విజయం సాధించి మెరుగైన ఓట్లు సాధించింది. రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా సాధించలేకపోయింది. ఇక బిజెపి ఎనిమిది ఎంపీ స్థానాలు గెలుపొంది కాంగ్రెస్ కు డీ అంటే డి అని రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలుపొందింది. 20 25 లో జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో స్థానంలో బిఆర్ఎస్ నిలిచి బిజెపి డిపాజిట్ దక్కించుకోలేకపోయింది. ఆ తదుపరి జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఎనిమిది వేల కు పైగా స్థానాలు గెలుపొంది ముందు వరుసలో ఉంది. రెండో స్థానంలో బిఆర్ఎస్, మూడో స్థానంలో బిజెపి, నాలుగో స్థానంలో కమ్యూనిస్టులు ఇతర పార్టీలకు చెందిన అభ్యర్థులు గెలుపొందారు. 2025 సంవత్సరాన్ని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైసింగ్ అంటూ 2047 సమ్మిట్ ఏర్పాటుచేసి సుమారు 150 దేశాల విదేశీ ప్రతినిధులను ఆహ్వానించగా హాజరయ్యారు. దీంతో మరింత ఉత్సాహంగా కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్తోంది.**

## 2025 అవలోకనం

### పట్టు నిలుపుకున్న ఎంఐఎ

హైదరాబాద్ మహానగరంలో 7 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందిన ఎంఐఎం పార్టీ తన పట్టును నిలుపుకుంటుంది. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో స్నేహస్థం అందించే ఎంఐఎం తెలంగాణలో జరిగిన కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పక్షానికి మద్దతు పలికింది. ఏకంగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎంఐ ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని విస్తృత ప్రచారం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అధికారపక్షం విజయం సాధించడంతో ఎంఐఎం కు కాంగ్రెస్ పార్టీతో మరింత దోస్తాన పెరిగింది అని చెప్పాలి.






తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడోసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు ప్రయోగాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ఒకవైపు భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులను కలుస్తూనే, రాష్ట్రంలో సైతం విమర్శలు చేస్తూ తనదైన శైలిలో ముందుకు వెళ్తూ రాష్ట్ర రాజకీయాల్లో పై చేయి సాధిస్తున్నారు. 20 25 సంవత్సరం తెలంగాణ రాజకీయాలకు మైలురాయిగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ పోటీలు ప్రధానాంశాలుగా నిలిచాయి. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ విజన్‌తో గ్లోబల్ సమ్మిట్ నిరవహించారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచారు. పంచాయతీ ఎన్నికల్లో ఆధిక్యం చూపించారు.

### బీజేపీ విమర్శలే ఎక్కువ, పనులు తక్కువ?



లంగాణలో పార్టీని బలోపేతం చేసేందుకు వ్యూహాన్ని రూపొందించాలని బీజేపీ అధిష్ఠానం పావులు కదుపుతోంది. అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్రంలో ఎక్కువ అవకాశాలు ఉన్నాయని భావిస్తున్న పార్టీ.. తాజా పరిణామాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తోంది. ప్రజా బలం ఉన్న నాయకులను చేర్చుకోవడమే కాకుండా.. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులతో సమన్వయానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈనెల తొమ్మిదిన ఉప రాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించాలని భావిస్తోంది. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న పార్టీ అగ్ర నేతలు.. 10, 11 తేదీల్లో రాష్ట్ర నాయకులతో ఢిల్లీలో చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీజేపీపై ప్రజల్లో ఉన్న ప్రధాన విమర్శ ఏమిటంటే తెలంగాణలో పెద్దగా ఏ పనీ చేయలేదన్నది. రాష్ట్రం నుంచి ఎంపీలు గెలిచినా, ప్రజల ప్రయోజన బిల్లులు రాష్ట్రపతి లేదా గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉంటే వాటిని క్లియర్ చేయించేందుకు పెద్దగా కృషి చేయలేదని ప్రజాభిప్రాయం.
దీంతో "బీజేపీకి విమర్శించడం తప్ప వేరే పని తెలియదన్న భావన" బలపడుతోంది. ఇదంతా చూస్తున్న నెటిజన్లు మాత్రం తెలంగాణ రాజకీయం మళ్ళీ వేడెక్కుతుందని కామెంట్లు చెయ్యగా, కొంతమంది రాజకీయ విశ్లేషకులు మాత్రం ఈ పరిణామాలపై విభిన్నమైన అభిప్రాయాలు తెలుపుతున్నారు. సీనియర్ నాయకులు ఇలా పరస్పరం వివాదాస్పద వ్యాఖలు చేస్తూ ఉంటే రాష్ట్ర ప్రజల సమస్యలను పట్టించుకునేదెవరని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తం మీద 2025 తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలిచింది. పాలక పక్షం తన హామీల అమలులో నిలదొక్కుకోగా, ప్రతిపక్షాలు ఉనికి చాటుకోవడానికి తీవ్రంగా శ్రమించిన ఏడాది ఇది.

**జూబ్లిహిల్స్ ఉపఎన్నిక**
తెలంగాణ రాజకీయాల్లో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అత్యంత ఉత్కంఠ రేపింది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉపఎన్నిక అనివార్యమయింది. ఈ కారణంగా ఆరు నెలల పాటు రాజకీయంగా ఉత్కంఠ రేపింది. చివరికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పాతిక వేల ఓట్ల తేడాతో ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నిక బూస్ట్ ఇచ్చింది. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికి ఈ ఎన్నికల ఫలితం మరింత బలాన్నిచ్చిందని అనుకోవచ్చు.

**స్థానిక సంస్థల సమరం**
వాయిదా పడుతూ వచ్చిన గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఈ ఏడాది అతిపెద్ద ఘట్టం. పల్లెల్లో పట్టు కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య జరిగిన త్రిముఖ పోరు ఈ ఏడాది ప్రధాన హైలైట్. ప్రభుత్వ పనితీరుకు ఇది రెఫరెండంగా మారగా, గ్రామీణ స్థాయిలో తన పట్టు నిలుపుకోవడానికి బీఆర్ఎస్, విస్తరించడానికి బీజేపీ, పట్టు సాధించడానికి కాంగ్రెస్ చేసిన పోరాటం రాజకీయ వేడిని పెంచింది. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పైచేయి సాధించింది. రేవంత్ రెడ్డి తన నాయకత్వ విజయాల్లో మరొకటి చేరినట్లయింది.

**ఎమ్మెల్యేల అనర్హత – స్పీకర్ నిర్ణయంపై కోర్టు ఆదేశాలు**
పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై కోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం పడింది. ఈ అంశంపై సుప్రంకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించాయి. ఇది పార్టీల మధ్య ఫిరాయింపుల సంస్కృతిపై చర్చకు దారితీయడమే కాకుండా, ఫిరాయించిన నేతల రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసింది. ఇప్పటికే ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి అయింది. కోర్టు స్పందనను బట్టి స్పీకర్ నిర్ణయం ప్రకటించనున్నారు. వచ్చే ఎన్నికల్లో ఇది కీలకం.

**కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ నివేదిక**
రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ ఘోష్ కమిషన్ తన తుది నివేదికను ఈ ఏడాది సమర్పించింది. బాధ్యులపై చర్యలకు సిఫార్సు చేయడం, దర్యాప్తు సంస్థల ఎంట్రీతో మాజీ ప్రభుత్వ పెద్దల చుట్టూ ఉచ్చు బిగియడం ఈ ఏడాది ప్రధాన హైలైట్. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీబీఐకి సిఫారసు చేసింది. సీబీఐ ఇంకా రంగంలోకి అడుగు పెట్టలేదు.

**కుల గణన నివేదిక వెల్లడి – రిజర్వేషన్ల రగడ**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన ఫలితాలను అధికారికంగా ప్రకటించింది. దీని ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచే ప్రక్రియ మొదలైంది. ఇది సామాజిక సమీకరణాల్లో పెద్ద మార్పులకు పునాది వేసింది. కానీ న్యాయపరమైన చిక్కుల వల్ల రిజర్వేషన్ల ప్రక్రియలో ప్రతిష్టంభన ఏర్పడింది. ఇది రాజకీయంగా ప్రకంపనలకు కారణం అవుతోంది. వచ్చే ఏడాది కూడా ఇవి కీలకంగా మారనున్నాయి.

**రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణ**
పాలనలో వేగం పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది క్యాబినెట్ విస్తరణ చేపట్టారు. సామాజిక వర్గాలు, ప్రాంతీయ సమతుల్యత పాటిస్తూ కొత్త మంత్రులను తీసుకోవడం, ఆశావహుల్లో వ్యక్తమైన అసంతృప్తిని చల్లార్చడం ప్రభుత్వానికి ఒక పరీక్షగా మారింది. రెండు సార్లు మంత్రివర్గాన్ని విస్తరించి కొత్తగా నలుగురికి పదవులు ఇచ్చారు. వారంతా బీసీ,ఎస్సీ, మైనార్టీ వర్గానికి చెందినవారే.

**రైతు భరోసా అండ్ రుణమాఫీ పూర్తి స్థాయి అమలు**
గతంలో మిగిలిపోయిన రైతులకు రుణమాఫీ పూర్తి చేయడం , రైతు భరోసా కింద ఎకరానికి రూ.15,000 పెట్టుబడి సాయాన్ని పక్కాగా అమల్లోకి తేవడం ద్వారా ప్రభుత్వం రైతుల్లో విశ్వాసం నింపే ప్రయత్నం చేసింది. అయితే విపక్షాలు మాత్రం క్షేత్రస్థాయి లోపాలపై నిరసనలు కొనసాగించాయి.

**గ్రూప్–1 నియామకాలు & ఉపాధ్యాయ కొలువులు**
నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటం ఫలించి, గ్రూప్–1 అధికారుల నియామక పత్రాల అందజేత మరియు మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు రావడం ఈ ఏడాది సానుకూల పరిణామం. యువత ఓట్లను ఆకట్టుకోవడంలో ప్రభుత్వం ఒక మెట్టు ఎక్కినట్లయింది.

**హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి**
పెట్టుబడుల సంగతి ఎలా ఉన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ పోటీల సందడి మాత్రం సర్వాంగ సుందరంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగాయి తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల్లో మిస్ వరల్డ్‌గా నిలిచిన సుందరీమణి పాల్గొనటం విశేషం.

**8 మంది ఎంపీలు, ఎమ్మెల్సీలు గెలుపొందిన దిగజారిన బిజెపి**
ఈ పరిణామాన్ని తమకు అనుకూలంగా మలచుకోవాల్సిన తెలంగాణ బీజేపీ నాయకత్వం అక్కడ కూడా విఫలమైంది. కేంద్రంలో అధికారంలో ఉన్నందున ఈ ప్రచారం వల్ల లబ్ధి పొందాల్సిన పార్టీ ఆ దిశగా కృషి చేయలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమని ప్రజలను నమ్మించే దిశగా భారత రాష్ట్ర సమితి వివిధ కార్యక్రమాలు చేపట్టింది. మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల నాటికి పొత్తులు ఉంటాయా లేదా అన్నది పట్టించుకోకుండా సొంతంగా తన కాళ్ల మీద నిలబడడం కోసం భారత రాష్ట్ర సమితి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. క్షేత్ర స్థాయిలో బలం లేకపోయినా ఆరెస్సెస్ నేపథ్యం ఉన్న వారి మాట పార్టీలో చెల్లుబాటు కావడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించే కేంద్ర నాయకులు కూడా స్థానిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడంలో విఫలమయ్యారు. ఉత్తరాది రాష్ట్రాలలో అమలు చేసిన ఫార్ములానే తెలంగాణలోనూ అమలు చేశారు. దీంతో ప్రజా బలం ఉన్న నాయకులు పార్టీలో చేరినప్పటికీ సైలెంట్‌గా ఉండిపోయారు. ఈ నేపథ్యంలోనే బీసీ నాయకత్వం అంశం కూడా తెరపైకి వచ్చింది. పార్టీకి బీసీలే నాయకత్వం వహించాలన్న డిమాండ్ అంతర్గతంగా బలపడుతూ వచ్చింది.

**చాన్స్ వచ్చినా అందుకోరే..**
నిజానికి తెలంగాణలో భారతీయ జనతా పార్టీ బలపడడానికి ఇప్పుడు మంచి అవకాశం వచ్చింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తొమ్మిదిన్నరేళ్ల పాటు అధికారం చెలాయించిన భారత రాష్ట్ర సమితి ప్రస్తుతం అంతర్గత కుమ్ములాటలతో సతమతం అవుతోంది. ఇంటి గుట్టు లంకకు చేటు అన్నట్టుగా ఆ పార్టీ పరిస్థితి తయారైంది. బీఆర్ఎస్ నుంచి సస్పెండైన కేసీఆర్ కుమార్తె, జాగృతి అధ్యక్షురాలు కవిత ఆ పార్టీకి తలపోటుగా మారారు. అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతి, అక్రమాలను ఆమె ఒక్కొక్కటిగా బయటపెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అక్రమాల చిట్టా విప్పడం మొదలుపెట్టారు. ంగ్రెస్ నాయకులు స్పందించారు. భారతీయ జనతా పార్టీ తరఫున ఒక్కరు కూడా స్పందించలేదు.

విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో
9391618181

### బిఆర్ఎస్ అడుగులు



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దమ్ముంటే పాలనచేయాలని, సంక్షేమాన్ని అమలు చేయాలని, లేకుంటే అధికారాన్ని కేసీఆర్ కు అప్పగిస్తే పాలనఎలా చేయాలో చూపిస్తామనిమతాను చర్చకు సిద్ధమని మవస్తే తోకముడుచుకు పోయారంటూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేస్తూ అబద్ధపు పాలన చేసే రేవంత్ రెడ్డికి అధికారంలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. ఏ వేదిక అయినా.. ఏ ప్లేస్ అయినా తాను చర్చకు రావడానికి సిద్ధమని కేటీఆర్ ప్రకటించారు. ఢిల్లీకి తిరుగుతూ ముడుపులు అందిస్తూ పదవులను కాపాడుకోవడానికే రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, ప్రజా సంక్షేమాన్నిపక్కనపెట్టి పదవులను కాపాడుకోవడానికే కాలాన్నివెచ్చిస్తున్నారన్నారు.
**కుటుంబ వివాదాల్లో ఇరుక్కున్న కేసీఆర్** మరోవైపు, కేసీఆర్ కుటుంబ వివాదాలు కూడా బీఆర్ఎస్ ప్రతిష్టపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కుమార్తె కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేయడం, ఆమె బహిరంగంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించడం పార్టీని ఇరకాటంలో పెట్టింది. జూబ్లీహిల్స్‌లో ఓటమి తర్వాత కవిత 'కర్మ హిట్స్ బ్యాక్' అని ట్వీట్ చేయడం కుటుంబంలో నెలకొన్న తీవ్రమైన గ్యాప్‌ను స్పష్టం చేస్తోంది. సొంత కూతురికే న్యాయం చేయలేని వాళ్లు రాష్ట్రానికి ఏం చేస్తారు? అనే విమర్శలకు బీఆర్ఎస్ నేతల వద్ద సమాధానం లేకుండా పోయింది. బీఆర్ఎస్ ఓటమికి, ప్రస్తుత కష్టకాలానికి కేసీఆర్ కుటుంబ అవినీతిపై వచ్చిన ఆరోపణలు కూడా ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో కవిత, ఫార్ములా ఈ రేస్ విషయంలో కేటీఆర్, కాళేశ్వరం కేసులో కేసీఆర్ వంటివారు ఆరోపణలు ఎదుర్కోవడం ప్రజల్లో పార్టీపై వ్యతిరేకత పెరగడానికి దారితీసింది. అంతేకాకుండా, కాంగ్రెస్ పార్టీ పదేపదే చేసిన బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అనే ఆరోపణలు కూడా ఆ పార్టీకి సమస్యగా మారాయి.
**బిఆర్ఎస్ కు దూరంగా సెటిలర్స్ :** మరో కీలకమైన అంశం సీమాంధ్రులు, సెటిలర్ల వైఖరిలో మార్పు. అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఈ వర్గం, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మారినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభిమానుల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. వీళ్లంతా కాంగ్రెస్ వైపు ఆకర్షితులయ్యారు. ఎన్టీఆర్ లాంటి వారికి విగ్రహం పెడతామని రేవంత్ ప్రకటించడం, టీడీపీపై గతంలో బీఆర్ఎస్ చేసిన విమర్శలను ప్రజలు గుర్తు చేసుకోవడం, ఆ విమర్శలు ఇప్పుడు బీఆర్ఎస్‌కు బూమరాంగ్ అయినట్లు స్పష్టమవుతోంది. బీఆర్ఎస్ డైలమాలో పడింది. మొత్తంగా చూస్తే, బీఆర్ఎస్ ఎదుర్కొంటున్న సవాలక్ష కారణాలకు.. సీఎం రేవంత్ రెడ్డి దూకుడు, వ్యక్తిగత వ్యూహాలు కూడా తోడయ్యాయి. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలు, దూకుడుగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో ఆదరణ పొందాయి. రేవంత్ దూకుడు ముందు బీఆర్ఎస్ నిలదొక్కుకోలేక పోతోంది. సరైన ప్రణాళిక, అధినాయకుడి చురుకైన భాగస్వామ్యం, ప్రజా సమస్యలపై పోరాటం లేకపోవడం వంటి కారణాల వల్ల, పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం తన రాజకీయ భవిష్యత్తు కోసం తీవ్రంగా పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# స్వాన్సీపై విజయం



శుక్రవారం జరిగిన ఛాంపియన్‌షిప్లో కోవెంట్రీ ఛేజింగ్ ప్యాక్ నుండి మరింత వెనక్కి తగ్గింది, ఫ్రాంక్ లాంపార్డ్ జట్టు స్వాన్సీని 1-0 తేడాతో ఓడించి అగ్రస్థానంలో ఎనిమిది పాయింట్ల ఆధిక్యాన్ని ప్రారంభించింది. ప్రీమియర్ లీగ్ ఫుట్బాల్ కోసం 25 సంవత్సరాల నిరీక్షణకు ముగింపు పలికేందుకు ప్రయత్నిస్తున్న స్కై బ్లూస్, మిడిల్స్బ్రోపై తమ ఆధిక్యాన్ని విస్తరించింది మరియు మూడవ స్థానంలో ఉన్న ఇప్స్విచ్పై 13 పాయింట్ల మెప్పును కలిగి ఉంది. లాంపార్డ్ తన ఫ్రీ-స్కోరింగ్ జట్టు తమ అత్యుత్తమ ప్రదర్శనకు దూరంగా ఉందని ఒప్పుకున్నాడు, కానీ హాఫ్ టైమ్కు ముందు ఎఫ్రాన్ మాసన్-క్లార్క్ యొక్క దృఢమైన ముగింపుకు ధన్యవాదాలు, వారు మూడు పాయింట్లకు తగినంతగా చేసారు. లియామ్ కల్లెన్ మరియు మెల్కర్ వైడెల్ ఇద్దరూ ముగింపు దశలలో సమం చేయడానికి మంచి అవకాశాలను వృధా చేసుకున్నారు,కానీ కోవెంట్రీ వరుసగా ఎనిమిదో హోమ్ విజయాన్ని కొనసాగించింది.”సీజన్లో మీరు ఆడే ఆటలు ఉన్నాయి, అక్కడ ప్రతిదీ లోపలికి వెళుతుంది మరియు మరికొన్నింటిలో మీకు అవకాశాలు ఉంటాయి మరియు అది పూర్తిగా తగ్గదు లేదా లోపలికి వెళ్లదు” అని చెల్సియా మాజీ బాస్ లాంపార్డ్ అన్నారు.”మాకు ఆ రెండవ గోల్ సాధించే అవకాశాలు ఉన్నాయి కానీ అది పెద్దగా దెబ్బతినలేదు. ఈరోజు మేము సాధారణంగా బంతిని కోల్పోయేంత బాగా ఆడలేదు.”మిడిల్స్బ్రో యొక్క ప్రమోషన్ పుష్ బ్లాక్బర్న్లో హోమ్లో 0-0తో డ్రాగా ముగిసింది.కిమ్ హెల్బర్గ్ బాధ్యత వహించిన మొదటి నాలుగు ఆటలను గెలిచిన తర్వాత, గతసారి బ్రిస్టల్ సిటీతో జరిగిన 2-0 ఓటమి తర్వాత వారు తమ చివరి రెండు ఆటలలో గోల్ చేయలేకపోయారు.”గత కాలంలో మేము చాలా మంచి ప్రదర్శనలు ఇచ్చాము, కానీ ఈ ఫలితం చాలా న్యాయంగా ఉందని నేను భావిస్తున్నాను ఎందుకంటే మేము డ్రా కంటే ఎక్కువ అర్హత కలిగి లేము” అని హెల్బర్గ్ అన్నారు.మిల్వాల్లో జరిగిన 0-0తో ముగిసిన తర్వాత ఇప్స్విచ్ మొదటి రెండు స్థానాల్లో ఒత్తిడిని వర్తింపజేయడంలో విఫలమైంది.వ్రెక్స్హామ్ ఆ రోజు ఆటలో 3-1 తేడాతో వెనుకబడి షెఫీల్డ్ యునైటెడ్ను 5-3 తేడాతో ఓడించింది.హాలీవుడ్ స్టార్లు ర్యాన్ రేనాల్డ్స్ మరియు రాబ్ మెక్ఎల్హెన్నీ మద్దతుతో, వెల్ష్ జట్టు వరుసగా నాల్గవ ప్రమోషన్ కోసం లక్ష్యంగా పెట్టుకుంది.కీఫర్ మూర్ చేసిన డబుల్ గోల్ తో ఐదు మ్యాచ్ లలో విజయం లేకుండా రెక్స్ హామ్13 పాయింట్ల మెప్పును కలిగి ఉంది. లాంపార్డ్ తన ఫ్రీ-స్కోరింగ్ జట్టు తమ అత్యుత్తమ ప్రదర్శనకు దూరంగా ఉందని ఒప్పుకున్నాడు, కానీ హాఫ్ టైమ్కు ముందు ఎఫ్రాన్ మాసన్-క్లార్క్ యొక్క దృఢమైన ముగింపుకు ధన్యవాదాలు, వారు మూడు పాయింట్లకు తగినంతగా చేసారు. లియామ్ కల్లెన్ మరియు మెల్కర్ వైడెల్ ఇద్దరూ ముగింపు దశలలో సమం చేయడానికి జట్టు 13వ స్థానానికి చేరుకుంది మరియు ప్లే-ఆఫ్ స్థానాలకు ఐదు పాయింట్ల దూరంలో ఉంది.షెఫీల్డ్ అక్కడ ప్రతిదీ లోపలికి వెళుతుంది మరియు మరికొన్నింటిలో మీకు అవకాశాలు ఉంటాయి మరియు అది పూర్తిగా తగ్గదు లేదా లోపలికి వెళ్లదు” అని చెల్సియా మాజీ బాస్ లాంపార్డ్ అన్నారు.”మాకు ఆ రెండవ గోల్ సాధించే అవకాశాలు ఉన్నాయి కానీ అది పెద్దగా దెబ్బతినలేదు. ఈరోజు మేము సాధారణంగా బంతిని బుధవారం మరియు హల్ లలో వరుసగా డ్రాగా ముగిసినప్పటికీ హల్ మరియు ప్రెస్టన్ ప్లే-ఆఫ్ స్థానాల్లోనే ఉన్నారు.కోవెంట్రీ కాకుండా టాప్ 6లో గెలిచిన మరో జట్టు బ్రిస్టల్ సిటీ మాత్రమే. వెస్ట్ బ్రోమ్ పై 2-1 విజయం టోటెన్ హామ్ మాజీ మిడ్ఫీల్డర్ ర్యాన్ మాసన్ పై మరింత ఒత్తిడిని పెంచింది.వాట్ఫోర్డ్లో జరిగిన సొంత మైదానంలో 2-1 తేడాతో ఓటమి పాలైన లీసెస్టర్ జట్టు 14వ ఇది నేరుగా అగ్రస్థానానికి చేరుకునే అవకాశాలకు మరింత దెబ్బ.



# సూర్య చరిష్మా సంచలనం



జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్ మహిళల సింగిల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ అమ్మాయి తమరి సూర్య చరిష్మా సంచలన ప్రదర్శన కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో ఐదో సీడ్ సూర్య చరిష్మా 21-12, 21-15తో టాప్ సీడ్, ప్రపంచ 23వ ర్యాంకర్ ఉన్నతి హుడా (హరియాణా)ను బోల్తా కొట్టించి సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. 36 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్లో ఆమె తొలి గేమ్లో ఒకసారి వరుసగా నాలుగు పాయింట్లు, మరోసారి వరుసగా ఆరు పాయింట్లు గెలిచి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. రెండో గేమ్లో స్కోరు 10-8 వద్ద సూర్య చరిష్మా ఒక్కసారిగా విజృంభించి వరుసగా ఐదు పాయింట్లు సాధించి 15%-%8తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని కాపాడుకున్న ఆంధ్ర షట్లర్ విజయాన్ని ఖాయం చేసుకుంది. సెమీఫైనల్ చేరే క్రమంలో సూర్య చరిష్మా తన ప్రత్యర్థులకు ఒక్క గేమ్ కూడా కోల్పోకపోవడం విశేషం. నేడు జరిగే సెమీఫైనల్లో రక్షిత శ్రీ (తమిళనాడు)తో ఆమె ఆడుతుంది.

ఇతర క్వార్టర్ ఫైనల్స్లో రక్షిత శ్రీ 16-21, 21-14, 21-18తో తన్వీ శర్మ (పంజాబ్)పై, తన్వీ పత్రి (ఒడిశా) 21-16, 12-21, 22-20తో ఆకర్షి కశ్యప్ (ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా)పై, శ్రుతి ముందాడ (మహారాష్ట్ర) 22-20, 21-12తో రెండో సీడ్ అనుపమ (ఢిల్లీ)పై గెలిచారు.

తరుణ్ జోరు: పురుషుల సింగిల్స్ విభాగంలో తెలంగాణ ప్లేయర్, రెండో సీడ్ తరుణ్ మన్నేపల్లి సెమీఫైనల్లోకి ప్రవేశించాడు. మన్రాజ్ సింగ్ (హరియాణా)తో 42 నిమిషాలపాటు జరిగిన క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 43వ ర్యాంకర్ తరుణ్ 21-13, 22-20తో గెలుపొందాడు. నేడు జరిగే సెమీఫైనల్లో భరత్ రాఘవ్ (హరియాణా)తో తరుణ్ ఆడతాడు.

ఇతర క్వార్టర్ ఫైనల్స్లో టాప్ సీడ్ కిరణ్ జార్జి (కేరళ) 21-18, 21-18తో రౌనక్ చౌహాన్ (ఛత్తీస్గఢ్)పై, రిత్విక్ సంజీవి (తమిళనాడు) 21-13, 22-20తో సతీశ్ కుమార్ కరుణాకరన్ (తమిళనాడు)పై, భరత్ రాఘవ్ 21-17, 21-13తో జిన్పాల్ సోనా (ఢిల్లీ)పై గెలిచారు. మహిళల డబుల్స్లో కలగోట్ల వెన్నెల (తెలంగాణ)-రేక (తమిళనాడు) జోడీ... మిక్స్ డబుల్స్లో సాత్విక్ రెడ్డి (తెలంగాణ)-రాధిక శర్మ (పంజాబ్) జంట సెమీఫైనల్లోకి ప్రవేశించాయి.

# జమ్మూ కాశ్మీర్ క్రికెట్ ఉత్థానం



2024-25 రంజీ ట్రోఫీ సీజన్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు చేరి అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో, జమ్మూ కాశ్మీర్ క్రికెట్ ఈ సంవత్సరం కూడా కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది మరియు భారత క్రికెట్ దేశీయ రంగంలో ఒక బలమైన శక్తిగా ఆవిర్భవించింది.జమ్మూ కాశ్మీర్ నలుమూలల నుండి వచ్చిన ప్రతిభావంతులైన క్రికెటర్ల బృందం ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉన్న రాష్ట్రాల జట్లతో తలపడి, తమ సత్తాను నిరూపించుకోవడానికి అన్ని సవాళ్లను అధిగమించింది.2025 ప్రారంభం జమ్మూ కాశ్మీర్ క్రికెట్కు శుభప్రదంగా ఉంది, ఫిబ్రవరిలో సీనియర్ జట్టు రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్ ఆడింది, కానీ మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ, కేరళ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఒక పరుగుతో ఉండటంతో సెమీ-ఫైనల్స్కు చేరుకోలేకపోయింది. 2025-26 రంజీ ట్రోఫీ కొత్త సీజన్ ప్రారంభమైన తర్వాత, అక్టోబర్ 15 నుండి 18 వరకు శ్రీనగర్లోని షేర్-ఎ-కాశ్మీర్ క్రికెట్ స్టేడియంలో ముంబైతో జరిగిన మొదటి మ్యాచ్లో జమ్మూ కాశ్మీర్ జట్టు 35 పరుగుల తేడాతో ఓటమి పాలైంది, కానీ ఇది జట్టును మెరుగైన ప్రదర్శన చేయకుండా నిరోధించలేకపోయింది. ఆ తర్వాతి మ్యాచ్లోనే, అక్టోబర్ 25 నుండి 27 వరకు అదే వేదికపై జరిగిన మ్యాచ్లో జమ్మూ కాశ్మీర్ జట్టు బలమైన రాజస్థాన్ జట్టును ఒక ఇన్నింగ్స్ మరియు 41 పరుగుల తేడాతో ఓడించింది.నవంబర్ 1-4 మధ్య రాయపూర్లో జరిగిన ఛత్తీస్గఢ్తో జరిగిన మ్యాచ్లో, జమ్మూ కాశ్మీర్ జట్టు కొద్దిగా తడబడి తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కోల్పోయింది. మ్యాచ్ డ్రాగా ముగిసినప్పటికీ, ఛత్తీస్గఢ్కు మూడు పాయింట్లు, జమ్మూ కాశ్మీర్కు కేవలం ఒక పాయింట్ మాత్రమే లభించాయి.జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ (జేకేసీఏ) సీనియర్ పురుషుల జట్టు తదుపరి లక్ష్యం అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియంలో ఢిల్లీని వారి సొంత గడ్డపై ఓడించడం. ఎందుకంటే గత చరిత్ర సందర్శకులకు వ్యతిరేకంగా ఉంది. రంజీ ట్రోఫీలో జమ్మూ కాశ్మీర్ జట్టు ఢిల్లీని ఎప్పుడూ ఓడించలేదు మరియు వారి మనసులో ఈ అపఖ్యాతిని తొలగించుకోవాలని కోరుకున్నారు, వారు దానిని సాధించారు. నవంబర్ 8-11 మధ్య జరిగిన మ్యాచ్లో, జమ్మూ కాశ్మీర్ జట్టు యొక్క అద్భుతమైన ప్రదర్శన ఢిల్లీని వారి సొంత గడ్డపై నిలదొక్కుకోవడానికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు మరియు ఖమ్రాన్ ఇక్బాల్ చేసిన అజేయమైన 133 పరుగుల కారణంగా సందర్శకులు ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించారు. ఇది భారత క్రికెట్ దేశీయ రంగంలో ప్రకంపనలు సృష్టించింది, ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ను ఇకపై చిన్న జట్టుగా పరిగణించడం లేదు మరియు భారత క్రికెట్లో ఉదయిస్తున్న ఈ సూర్యుడిని ఓడించాలంటే ఇతర జట్లు బాగా సిద్ధం కావాలి. తదుపరి వంతు హైదరాబాద్ జట్టుది, వారు విరామానికి ముందు సీజన్లోని మొదటి దశ రంజీ ట్రోఫీ చివరి మ్యాచ్ ఆడటానికి జమ్మూను సందర్శించారు. నవంబర్ 16-19 మధ్య ఇక్కడ జరిగిన ఈ మ్యాచ్లో, జమ్మూ కాశ్మీర్ జట్టు మొదటి రోజు నుంచే ఆధిపత్యం చెలాయించింది. మొదటి ఇన్నింగ్స్లో కేవలం 170 పరుగులకే ఆలౌట్ అయినప్పటికీ, ఔకిబ్ నబీ మరియు సునీల్ కుమార్ నేతృత్వంలోని జమ్మూ కాశ్మీర్ బౌలర్లు హైదరాబాద్ను కేవలం 121 పరుగులకే ఆలౌట్ చేశారు. రెండో ఇన్నింగ్స్లో, జమ్మూ కాశ్మీర్ సందర్శకులకు 472 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించి, వారిని 190 పరుగులకే ఆలౌట్ చేసి 281 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచింది. రెండో ఇన్నింగ్స్లో అబ్దుల్ సమద్ చేసిన 125 పరుగులు, ఆ తర్వాత ఎడమచేతి వాటం స్పిన్నర్ అబిద్ ముస్తాక్ ఏడు వికెట్లు తీయడం ఆతిథ్య జట్టుకు గ్రూప్ డిలో రెండో స్థానాన్ని నిలబెట్టుకోవడానికి సహాయపడింది.గత సీజన్ మాదిరిగానే, ఉత్తర కాశ్మీర్లోని బారాముల్లా జిల్లాకు చెందిన ఫాస్ట్ బౌలింగ్ సంచలనం ఔకిబ్ నబీ బంతితో తన సత్తా చాటుతూనే ఉన్నాడు మరియు ఇప్పటివరకు ఐదు మ్యాచ్లలో 29 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్లో అతను రాజస్థాన్తో జరిగిన మ్యాచ్లో ఒకే ఇన్నింగ్స్లో 10 వికెట్లు తీశాడు.క్రికెట్ మ్యాచ్ సందర్భంగా వికెట్ పడగొట్టిన తర్వాత సంబరాలు చేసుకుంటున్న జమ్మూ కాశ్మీర్ బౌలర్ ఔకిబ్ నబీ ఫైల్ ఫోటో క్రికెట్ మ్యాచ్ సందర్భంగా వికెట్ పడగొట్టిన తర్వాత సంబరాలు చేసుకుంటున్న జమ్మూ కాశ్మీర్ బౌలర్ ఔకిబ్ నబీ ఫైల్ ఫోటో ఇతర అద్భుత ప్రదర్శనలలో, కామ్రాన్ ఇక్బాల్ ఢిల్లీపై 133 పరుగులతో నాటౌట్గా నిలిచి మ్యాచ్ గెలిపించడం, అబ్దుల్ సమద్ 125 పరుగులతో మ్యాచ్ గెలిపించడం, కెప్టెన్ పరాస్ డోగ్రా మొదటి ఇన్నింగ్స్లో ఢిల్లీపై 106 పరుగులు చేయడం, అబిద్ ముస్తాక్ హైదరాబాద్పై ఏడు వికెట్లు తీయడం మరియు వికెట్ కీపర్-బ్యాట్స్మెన్ కన్హయ్య వధవాన్ హైదరాబాద్పై 95 పరుగులు చేయడం ఉన్నాయి. ఎడమచేతి వాటం పేసర్ సునీల్ కుమార్ మరియు కుడిచేతి వాటం బౌలర్ యుధ్వీర్ సింగ్ చరక్ కూడా రాజస్థాన్పై విజయంలో పాలుపంచుకున్నారు, అయితే అబ్దుల్ సమద్ 76 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచాడు.ఇటీవల జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో జమ్మూ కాశ్మీర్ మంచి ఆరంభం చేసి చండీగఢ్ మరియు బీహార్ వంటి జట్లను ఓడించింది, కానీ ఉత్తరప్రదేశ్, హైదరాబాద్ మరియు గోవా వంటి బలమైన జట్ల చేతిలో ఓడిపోవడం వల్ల తదుపరి దశకు వెళ్లే అవకాశాలు దెబ్బతిన్నాయి. చివరి గ్రూప్ మ్యాచ్లో, జమ్మూ కాశ్మీర్ మధ్యప్రదేశ్ను ఓడించి ఉన్నత నైతిక స్థైర్యంతో తిరిగి వచ్చింది. ఈ సంవత్సరం చివరిలో, పేస్ బౌలింగ్ సంచలనం ఔకిబ్ నబీ నిరీక్షణకు ముగింపు పలికి, అబుదాబిలోని ఎతిహాద్ అరీనాలో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతన్ని రూ. 8.40 కోట్లకు కొనుగోలు చేయడంతో క్రికెట్ ఎంతో విలువైనదిగా మారింది. ఈ సంవత్సరాల్లో అతని స్థిరమైన ప్రదర్శన మరియు ముఖ్యంగా ఆగస్టు 29న తూర్పు జోన్తో జరిగిన దులీప్ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్లో అతను నార్త్ జోన్కు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు పడగొట్టడం.మొత్తంమీద 2025 సంవత్సరం క్రికెట్ అభివృద్ధి చెందడాన్ని చూసింది మరియు భారత క్రికెట్లోని దేశీయ వర్గాలలో ఆ జట్టు లెక్కించదగిన శక్తిగా మారింది.

# ధోనీ-సల్మాన్ సందడి



క్రీడాకారులకు బాలీవుడ్ ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉండటం తరచుగా కనిపిస్తుంది. డిసెంబర్ 27, శనివారం నాడు మరో ఉదాహరణ స్పష్టమైంది, ఎందుకంటే మాజీ భారత కెప్టెన్ ఎంఎస్ ధోనీ తన పుట్టినరోజు సందర్భంగా ఒక భారీ వేడుకను నిర్వహించారు, ఇందులో అతని కుటుంబ సభ్యులతో పాటు బాలీవుడ్లోని కొంతమంది పెద్ద తారలు కూడా పాల్గొన్నారు.ఈ తారల సందడితో కూడిన అతిథుల జాబితాలో స్టార్ భారత క్రికెటర్ ఎంఎస్ ధోనీ కూడా ఉన్నారు, అతను తన భార్య సాక్షి ధోనీ మరియు కుమార్తె జీవా ధోనీతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.44 ఏళ్ల ధోనీ, తాను రికార్డు స్థాయిలో ఐదుసార్లు టైటిల్ గెలిపించిన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి మరో సీజన్ అలాగే, జట్టులో యువ ఆటగాళ్లను చేర్చడంతో, ఫ్రాంచైజీ భవిష్యత్తు కోసం తమ జట్టును నిర్మించుకోవాలని చూస్తున్నట్లు అనిపిస్తుంది. వారు 2026 సీజన్ కోసం ప్రశాంత్ వీర్ మరియు కార్తీక్ శర్మ వంటి యువకులను జట్టులోకి తీసుకున్నారు, ఈ సీజన్ వచ్చే ఏడాది మార్చి మరియు మే మధ్యలో జరిగే అవకాశం ఉంది.

ఈ ఇద్దరు ప్రముఖులను ఒక్కసారి చూడటానికి సల్మాన్ ఫామ్హౌస్ వెలుపల భారీ సంఖ్యలో జనం గుమిగూడారు. అలాగే, సల్మాన్ మరియు ఎంఎస్ ధోనీల ఫోటో వైరల్ అయింది, ఈ ఇద్దరికీ పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ధోనీ రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్లో క్రికెట్ మైదానంలోకి తిరిగి రానున్నాడు. 44 ఏళ్ల ధోనీ, తాను రికార్డు స్థాయిలో ఐదుసార్లు టైటిల్ గెలిపించిన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి మరో సీజన్ ఆడనున్నాడు.ధోనీ రిటైర్మెంట్పై చర్చ జరుగుతోంది గత రెండు సంవత్సరాలుగా, ఐపీఎల్తో సహా అన్ని ఫార్మాట్ల నుండి ధోనీ రిటైర్ అవుతాడని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, 44 ఏళ్ల అతను ఫ్రాంచైజీలో భాగంగా కొనసాగుతున్నాడు మరియు మోచేతి గాయం కారణంగా రుతురాజ్ గైక్వాడ్ టోర్నమెంట్ నుండి వైదొలగడంతో 2025లో జట్టుకు నాయకత్వం వహించాడు.రాబోయే సీజన్కు ముందు, తమ జట్టులో వికెట్ కీపింగ్ ఎంపికను జోడించింది. మినీ వేలానికి ముందు రాజస్థాన్ రాయల్స్తో జరిగిన ట్రేడ్లో వారు సంజూ శాంసన్ను జట్టులోకి తీసుకున్నారు. వారు కార్తీక్ శర్మ సేవలను కూడా భారీ మొత్తంలో 14.20 కోట్లకు సొంతం చేసుకున్నారు, ఇది వారి వికెట్ కీపింగ్ ఎంపికలను మరింత బలోపేతం చేస్తుంది.మాజీ భారత క్రికెటర్ రాబిన్ ఉతప్ప, మాజీ భారత బ్యాట్స్మెన్ 2026 సీజన్ ముగిసిన తర్వాత రిటైర్ అవుతాడని అభిప్రాయపడ్డాడు.ఈ ఇద్దరు ప్రముఖులను ఒక్కసారి చూడటానికి సల్మాన్ ఫామ్హౌస్ వెలుపల భారీ సంఖ్యలో జనం గుమిగూడారు. అలాగే, సల్మాన్ మరియు ఎంఎస్ ధోనీల ఫోటో వైరల్ అయింది, ఈ ఇద్దరికీ పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు. ధోనీ రాబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్లో క్రికెట్ మైదానంలోకి తిరిగి రానున్నాడు. 44 ఏళ్ల ధోనీ, తాను రికార్డు స్థాయిలో ఐదుసార్లు టైటిల్ గెలిపించిన చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి మరో సీజన్ అలాగే, జట్టులో యువ ఆటగాళ్లను చేర్చడంతో, ఫ్రాంచైజీ భవిష్యత్తు కోసం తమ జట్టును నిర్మించుకోవాలని చూస్తున్నట్లు అనిపిస్తుంది. వారు 2026 సీజన్ కోసంమార్చి మరియు మే మధ్యలో జరిగే అవకాశం ఉంది.

## సాకిబుల్ ఘనీ

# సంకల్పం నుంచి సంచలనం



సాకిబుల్ ఘనీ సోదరుడు మరియు కోచ్ అయిన ఫైసల్ ఘనీ, అతనికి బీహార్ జెర్సీని ఇచ్చి వేసుకోమన్నాడు. సాకిబుల్ సంకల్పం ఎంత దృఢంగా ఉందంటే, తాను రాష్ట్ర జట్టు తరపున ఆడి, తన సొంత జెర్సీని తానే ధరిస్తానని ప్రకటించాడు.

సాకిబుల్ కష్టాలలో మరో కోణం కూడా ఉంది. అతనికి ఎనిమిదేళ్ల వయసు ఉన్నప్పుడు, బ్యాట్ కొనడానికి కూడా వారి కుటుంబం వద్ద డబ్బు లేదుబీ ఆ సమయంలోనే అతని తల్లి, అస్మా ఖాతూన్, ముందుకు వచ్చి తన నగలను అమ్మింది. సాకిబుల్ తన కుటుంబ సభ్యులను నిరాశపరచలేదు మరియు అరుణాచల్ ప్రదేశ్తో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్లో రికార్డుల పుస్తకాల్లోకి దూసుకెళ్లాడు.రాంచీలోని జార?ండ్ స్టేట్ క్రికెట్ అసోనియేషన్ (జేకేసీఏ) ఓవల్ గ్రౌండ్లో సాకిబుల్ 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. అతను అందరి దృష్టిని ఆకర్షించాడు మరియు ఉత్సాహంగా అరుణాచల్ ప్రదేశ్ బలహీనమైన బౌలింగ్ను ఎదుర్కొన్నాడు. అతను 40 బంతుల్లో 128 పరుగులు చేసి నాటౌట్గా నిలిచి బీహార్కు విజయాన్ని అందించాడు.అదే రోజు, ఇషాన్ కిషన్ కర్ణాటకపై 33 బంతుల్లో సెంచరీ సాధించాడు. సాకిబుల్ 10 ఫోర్లు మరియు 12 సిక్సర్ల వర్షం కురిపించి ఈ రికార్డును బద్దలు కొట్టాడు.సాకిబుల్ సెప్టెంబర్ 2, 1999న మోతిహారిలోని అగర్వాలో జన్మించాడు. అతని కుటుంబం ఒక సాధారణ నేపథ్యం నుండి వచ్చింది. అతని తండ్రి, మహమ్మద్ మన్నన్ ఘనీ, ఒక క్రీడా వస్తువుల దుకాణాన్ని నడుపుతున్నాడు, అతని తల్లి గృహిణి. సాకిబుల్కు నలుగురు సోదరులు మరియు ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. అతని సోదరులలో ఒకరైన ఫైసల్ ఘనీ, ఒక క్రికెట్ అకాడమీని నడుపుతున్నాడు.ఫైసల్ కూడా క్రికెట్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నాడు, రాష్ట్ర స్థాయిలో మరియు విజయ్ హజారే ట్రోఫీలో కూడా ఆడాడు. కానీ 2009లో, బీహార్ క్రికెట్ అసోసియేషన్ను బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) గుర్తించలేదు. రంజీ ట్రోఫీ మ్యాప్ నుండి బీహార్ జట్టు అదృశ్యమైంది మరియు దాని స్థానంలో జార?ండ్ వచ్చింది. అందువల్ల, ఫైసల్ రంజీ ట్రోఫీ మ్యాచ్లలో ఆడలేకపోయాడు, ఇది అతని కెరీర్కు ఆటంకం కలిగించింది.అతను పిల్లలకు కోచింగ్ ఇస్తాడు మరియు సాకిబుల్కు కూడా శిక్షణ ఇచ్చాడు. తనను చూసే సాకిబుల్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని ఫైసల్ చెప్పాడు. అతను ఎనిమిదేళ్ల వయసులో బ్యాట్ పట్టుకున్నాడు.ఒక పాత సంఘటనను గుర్తుచేసుకుంటూ, తాను ఒకసారి తన రాష్ట్ర స్థాయి జెర్సీని సాకిబుల్కు వేసుకోమని ఇచ్చినప్పుడు, అతను “లేదు, నేను స్వయంగా ఆడి నా సొంత జెర్సీని ధరిస్తాను” అని చెప్పాడని తెలిపాడు. “నేను అతన్ని ఒక గొప్ప క్రికెటర్గా తీర్చిదిద్దాలని నిర్ణయించుకుని శిక్షణ ఇచ్చాను. అతను మోతిహారిలోని గాంధీ మైదానంలో ప్రాక్టీస్ చేసేవాడు. ఈ రోజు అతను చాలా బాగా రాణిస్తున్నాడు. అతను ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆడి దేశానికి కీర్తి తీసుకురావడమే మా కల,” అని ఫైసల్ చెప్పాడు.సాకిబుల్ విజయం పట్ల అతని తల్లి అస్మా ఖాటూన్ చాలా సంతోషంగా ఉంది. అతను భారత జట్టులో చేరి దేశం తరపున ఆడటం చూడటమే ఆమె కల. తన కల నెరవేరుతుందని ఆమె ఆశాభావంతో ఉంది. సాకిబుల్ ఇప్పటికే ఒక ఆదర్శంగా నిలిచాడు, ఫిబ్రవరి 2022లో తన ఫస్ట్-క్లాస్ అరంగేట్రం చేసి రికార్డులు సృష్టించాడు.2022లో అతను తన ఫస్ట్-క్లాస్ అరంగేట్రం కోసం వెళ్తున్నప్పుడు, తాను అతనికి మూడు బ్యాట్లను బహుమతిగా ఇచ్చానని అస్మా ఖాటూన్ గుర్తుచేసుకుంది. అతను బయలుదేరేటప్పుడు, దిష్టి తగలకుండా ఆవాలు కాల్చి, “వెళ్ళు నాయనా, సెంచరీ చెయ్యి” అని దీవించింది. సాకిబుల్ సరిగ్గా అదే చేశాడు.తన అరంగేట్రం మ్యాచ్లోనే సాకిబుల్ అదే బ్యాట్తో 341 పరుగుల చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. ఫస్ట్-క్లాస్ అరంగేట్రంలో ఇదే అత్యధిక స్కోరు. తన తదుపరి రెండు ఇన్నింగ్స్లలో అతను 98 మరియు 101 పరుగులు చేశాడు. తన మొదటి మూడు ఫస్ట్-క్లాస్ మ్యాచ్లలో మొత్తం 540 పరుగులు చేసి, క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన ఘనతను సాధించాడు.”అతను ఎనిమిదేళ్ల వయస్సు నుంచే క్రికెట్ ఆడుతున్నాడు. ఈ రోజు నేను చాలా సంతోషంగా ఉన్నాను. అతను బాగా రాణించి ఐపీఎల్లో ఆడాలి. ఇప్పుడు మేము అతన్ని భారత జట్టులో చూడాలనుకుంటున్నాము,” అని అస్మా ఖాటూన్ ఈటీవీ భారత్తో అన్నారు.సాకిబుల్ తండ్రి కూడా చాలా సంతోషంగా ఉన్నాడు మరియు సాకిబుల్ భారత జట్టులో భాగమై బాగా ఆడాలని కలలు కంటున్నాడు. “అతను ఇంత బాగా రాణించడం దేవుడి ఆశీర్వాదం. నేను చాలా సంతోషంగా ఉన్నాను,” అని ఆయన అన్నారు.క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆఫ్రికన్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్, అతను 2015లో దక్షిణాఫ్రికా వర్సెస్ వెస్టిండీస్ మ్యాచ్లో 31 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాడు జేక్ ఫ్రేజర్ మెక్గర్క్ 2023-24లో సౌత్ ఆస్ట్రేలియా వర్సెస్ టాస్మానియా మ్యాచ్లో 29 బంతుల్లో సెంచరీ సాధించాడు.2024-25లో అరుణాచల్ ప్రదేశ్పై పంజాబ్ తరపున ఆడుతున్న అన్మోల్ప్రీత్ సింగ్ 35 బంతుల్లో 100 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2025లో జార?ండ్ తరపున కర్ణాటకపై ఇషాన్ కిషన్ 33 బంతుల్లో 100 పరుగులు చేశాడు. అదే రోజు, సాకిబుల్ 32 బంతుల్లో సెంచరీ చేసి ఇషాన్ కిషన్ రికార్డును బద్దలు కొట్టాడు.అతని ఫస్ట్ క్లాస్ సగటు 50కి పైగా ఉంది. అతను బీహార్కు అనేక మ్యాచ్లు గెలిపించాడు. అతను 2023-24 సీజన్లో దేశవాళీ సర్క్యూట్లో కూడా పరుగులు సాధించాడు. సాకిబుల్ స్ట్రైక్ రేట్ మరియు పవర్ హిట్టింగ్ డబ్బున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)కు సరిగ్గా సరిపోతాయని క్రికెట్ నిపుణులు భావిస్తున్నారు. అతని బ్యాటింగ్ విభిన్నంగా ఉంటుంది. అతను కట్స్, పుల్స్, లాఫ్టెడ్ కవర్ డ్రైవ్లను ఉపయోగిస్తాడు మరియు బౌలింగ్ చేస్తూ వికెట్లు కూడా తీస్తాడు.పాట్నాలోని మొయినుల్ హక్ స్టేడియంలో జరిగిన ట్రయల్స్ సమయంలో మాజీ భారత క్రికెటర్ అజయ్ రాత్రా అతన్ని గుర్తించడంతో సాకిబుల్ అదృష్టం మారింది. 2018-19లో, సాకిబుల్ బీహార్ అండర్-13 జట్టు తరపున ఒకే ఇన్నింగ్స్లో 282 పరుగులు చేయగా, మొత్తం 685 పరుగులు సాధించాడు.అతను అక్టోబర్ 2019లో జైపూర్లో జరిగిన విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్లో బీహార్ తరపున అరంగేట్రం చేశాడు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా అతని రంజీ ట్రోఫీ అరంగేట్రం ఆలస్యమైనప్పటికీ, అతను 2022లో రికార్డు ట్రిపుల్ సెంచరీ సాధించి తన సామర్థ్యాన్ని త్వరగా నిరూపించుకున్నాడు.అద్భుతమైన రికార్డులు ఉన్నప్పటికీ, అతన్ని ఐపీఎల్ నుండి పక్కన పెట్టారు. అతను 2022, 2023, 2024 మరియు 2025 వేలంలో అమ్ముడుపోలేదు, కానీ అతని విజయ్ హజారే ట్రోఫీ ప్రదర్శన అతనికి ఐపీఎల్లో చోటు సంపాదించి పెట్టగలదు. మార్పు తీసుకురండి.

సూర్య www.suryaa.com

# సినిమా

## 'అనగనగా ఒక రాజు' నుంచి 'రాజు గారి పెళ్లిరో' గీతం

వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న స్టార్ ఎంటర్‌టైనర్ నవీన్ పొలిశెట్టి, 2026 సంక్రాంతికి తన తదుపరి చిత్రం 'అనగనగా ఒక రాజు'తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన మొదటి గీతం 'భీమవరం బాల్మా' ఆకట్టుకుంది. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతంగా 'రాజు గారి పెళ్లిరో' విడుదలైంది.
'అనగనగా ఒక రాజు' నుంచి డ్యాన్స్ నంబర్‌గా విడుదలైన 'రాజు గారి పెళ్లిరో' పాట కట్టిపడేస్తోంది. మాస్‌తో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చేలా ఉత్సాహభరితంగా సాగిన ఈ గీతం.. పండగ వాతావరణాన్ని ముందే తీసుకొని వచ్చింది. తెలుగు ప్రేక్షకుల హృదయాలలో ఎప్పటికీ నిలిచిపోయే పెళ్లి పాటలలో ఒకటిగా ఇది నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. ఈ పాటలో నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. తమ అసాధారణ ఎనర్జీతో పాటను మరో స్థాయికి తీసుకొని వెళ్లారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ సమకూర్చిన అద్భుతమైన నృత్య రీతులతో ఈ పాటను భారీ స్థాయిలో తెరకెక్కించారు. రావు రమేష్ సహా ప్రధాన నటీనటులంతా పాల్గొనడంతో దృశ్య పరంగా ఈ పాట మరింత సంపన్నంగా, సంబరంగా మారింది.



## తెలుగు సినిమా ఆత్మగౌరవ రక్షణ



**మన ఇల్లు... మన హక్కు! (చాంబర్ భవనంపై కుట్ర)**
వాస్తవం: ఈ బిల్డింగ్ మన అమ్మ లాంటిది. 1978లో ప్రభుత్వం ఈ భూమి ఇచ్చింది సినిమా ఇండస్ట్రీ ఇక్కడ బతకాలని, ఎవరో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవడానికి కాదు. కుట్ర: 'మన ప్యానెల్' పేరుతో కొందరు ఇప్పుడు హౌసింగ్ సొసైటీ బ్రోకర్లలా మాట్లాడుతున్నారు. మనం ఇక్కడ అద్దెకు ఉంటున్నామని, మనకు హక్కు లేదని మన మీదే నిందలు వేస్తున్నారు. బ్రోకర్ల కమీషన్ల కోసం మన సొంత ఇంటిని కూల్చేస్తామంటే చూస్తూ ఊరుకోం. ఇది అద్దె కొంప కాదు.. మన సొంత ఇల్లు!
**గిల్డ్ ఎందుకు? (పని చేసే వారికే పవర్ ఉండాలి)**
నిజం: 20 ఏళ్లుగా ఒక్క సినిమా తీయని ఆ 1% మంది, రాత్రి పగలు కష్టపడి సినిమాలు తీసే 99% మంది యాక్టివ్ నిర్మాతలను శాసించాలని చూడటం వల్లే ఆత్మరక్షణ కోసం గిల్డ్ ఏర్పడింది. చేతలు: క్యూబ్ (Qube), యు.ఎఫ్.ఓ (UFO)ల దోపిడీపై ప్రెస్ మీట్లలో ప్రసంగాలు ఇవ్వడం కాదు.. CCI Courtలో కేసు వేసి న్యాయపోరాటం చేస్తున్నది కేవలం యాక్టివ్ నిర్మాతలే. వాళ్ళది ఒట్టి మాటలు.. మాది చేతలు.
**ఆస్తులను కాపాడాం (మూవీ టవర్ కుంభకోణం)**
నిజం: ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు మూవీ టవర్లో ఉన్న వాటాను దొంగచాటుగా అమ్మేసి బ్లాక్ మనీ డీల్ చేయాలని చూసిన భారీ కుట్రను మేము అడ్డుకున్నాం. ఆ 'జాక్ పాట్' ఆగిపోయింది కాబట్టే.. కొందరు వారిని 'పావు' (Pawn)లా వాడుకుని మాపై ఏడుస్తున్నారు. వారికి అబద్ధాలు చెప్పే పాపం మిగిలితే, వారి వెనకున్న వారికి భూమి డీల్స్ లో లాభం దక్కుతుంది.
**ఇన్సూరెన్స్ ఆపలేదు- దోపిడీని ఆపాము!**
నిజం: మేము ఇన్సూరెన్స్ ఆపామని అబద్ధం చెబుతున్నారు. నిజానికి మేము ఆపింది దోపిడీని. గతంలో (ఇప్పటికీ) పేద నిర్మాతలకు అందాల్సిన మెడికల్ ఫండ్స్, కోట్లాది రూపాయల ఆస్తి ఉన్న ధనిక నిర్మాతలకు ఇచ్చి ఓట్లు కొనుక్కునేవారు. ఈ 'పరాన్నజీవుల' పద్ధతిని మేము ఆపాలనుకున్నాము. పేద నిర్మాతలకు నేరుగా ?4 లక్షల క్యాష్లెస్ కార్డు ఇవ్వాలన్నదే మా లక్ష్యం.
**చిన్న నిర్మాత మనుగడ (25% వేతన రాయితీ)**
నిజం: చిన్న సినిమా బతకాలంటే ఖర్చు తగ్గాలి. అందుకే చిన్న సినిమాల కోసం వర్కర్ల జీతాల్లో 25% తగ్గింపు ఉండాలని పోరాడుతున్నది మేమే. ఇప్పుడు మాపై విమర్శలు చేసేవారే అప్పట్లో దీన్ని అడ్డుకున్నారు. ఓట్ల కోసం కార్మికుల సానుభూతి కావాలి కానీ, చిన్న నిర్మాత నాశనమైపోయినా వీరికి పర్వాలేదు.

## '45 ది మూవీ' అందరినీ ఆకట్టుకుంటుంది

కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి స్టార్‌లతో అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రం '45 ది మూవీ'. ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మించారు. మైత్రి ద్వారా తెలుగులో జనవరి 1న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో



శనివారం నాడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. శివ రాజ్ కుమార్ మాట్లాడుతూలి .. "వేద' తరువాత మళ్లీ '45' మూవీ కోసం హైదరాబాద్‌కు వచ్చాను. నాలుగైదు నిమిషాల్లోనే అర్జున్ జన్య గారు అద్భుతంగా స్టోరీని నెరేట్ చేశారు. ఇంటర్వెల్, క్లైమాక్స్ అద్భుతంగా అనిపించింది. ఈ కథను మీరే డైరెక్ట్ చేయండని అర్జున్‌కి సలహా ఇచ్చాను. ముందుగా ఓ రెండు మూడే సీన్లు యానిమేషన్స్‌లో అర్జున్ చిత్రీకరించారు. రమేష్ ఆ సీన్లు చూసి సినిమా అవకాశం ఇచ్చారు.

## రోషన్‌తో సినిమా చేయనున్న అగ్ర నిర్మాత అల్లు అరవింద్

'చాంపియన్' బ్లాక్‌బస్టర్ విజయంతో యంగ్ హీరో రోషన్ కెరీర్ కీలక మలుపు తిరిగింది. స్వప్న సినిమాస్ సంస్థ భారీ స్థాయిలో నిర్మించిన ఈ స్పోర్ట్స్ డ్రామా భారీ అంచనాలతో విడుదలై, అంచనాలకి మించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ముఖ్యంగా మైఖేల్ పాత్రలో రోషన్ చూపించిన ఫిజికల్ ట్రాన్స్ ఫర్మేషన్, స్క్రీన్ ప్రెజెన్స్‌పై ప్రేక్షకులు, విమర్శకులు ప్రశంసల వర్షం కురిపి స్తున్నారు. తాజాగా గీతా ఆర్ట్స్ అధినేత, అగ్ర నిర్మాత అల్లు అరవింద్ 'చాంపియన్' చిత్రాన్ని వీక్షించి, రోషన్ నటనకు ఎంతగానో ముగ్ధులయ్యారు. ఆయన వ్యక్తిగతంగా రోషన్‌ను అభినందించడమే కాకుండా, తన బ్యానర్‌లో రోషన్‌తో ఒక ప్రాజెక్ట్ చేయనున్నారు. ఇది రోషన్ కెరీర్‌లో ఒక మైలురాయి కానుంది. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాతల్లో ఒకరైన అల్లు అర విండ్ నుంచి వచ్చిన ఈ అవకాశం రోషన్ టాలెంట్‌కు గొప్ప గుర్తింపుగా నిలుస్తోంది.



## "వానర" టైటిల్ "వనవీర"గా మార్పు

అవినాష్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా "వనవీర". ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. "వనవీర" చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్‌పై అవినాష్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్, వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతున్నాయి. మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో తెరకెక్కిన "వనవీర" సినిమా న్యూ ఇయర్ సందర్భంగా జనవరి 1న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో హీరో, డైరెక్టర్ అవినాష్ తిరువీధుల మాట్లాడుతూ – అన్ని నిబంధన ప్రకారమే మా మూవీ టైటిల్ రిజిస్టర్ చేసుకున్నాం. గతేడాది అనౌన్స్ చేశాం. ఇప్పుడు కొద్ది రోజుల్లో రిలీజ్ ఉంది అనగా టైటిల్ మార్చమని చెబితే మాలాంటి చిన్న మూవీస్ ప్రొడ్యూసర్స్ ఎంత ఇబ్బంది పడతారో ఆలోచించండి. గతంలో వాల్మీకి సినిమాను గద్దలకొండ గణేష్‌గా మార్చారు. పెద్ద హీరో, డైరెక్టర్, ప్రొడక్షన్ వల్ల ఆడియెన్స్ లోకి త్వరగా రీచ్ అయ్యింది. ఇప్పుడు ఐదు రోజుల్లో మా సినిమా రిలీజ్‌కు ఉంది. పబ్లిసిటీ మీద ఖర్చు చేశాం. హైదరాబాద్ తో పాటు ఏపీలో ప్రమోషనల్ టూర్స్ చేశాం.



## ఫుల్ ఎమోషన్స్‌తో "నీలకంఠ" ట్రైలర్

పలు తెలుగు, తమిళ సూపర్ హిట్ చిత్రాల్లో బాల నటుడిగా నటించిన మాస్టర్ మహేంద్రన్ హీరోగా మారి చేస్తున్న సినిమా "నీలకంఠ". ఈ చిత్రాన్ని శ్రీమతి ఎం.మమత, శ్రీమతి ఎం. రాజరాజేశ్వరి సమర్పణలో ఎల్ఎస్ ప్రొడక్షన్స్, గ్లోబల్ సినిమాస్ బ్యానర్స్ పై మర్లపల్లి శ్రీనివాసులు, వేణుగోపాల్ దీవి నిర్మిస్తున్నారు. రాకేష్ మాధవన్ దర్శకత్వం వహిస్తున్నారు. నేహా పఠాన్, యష్న ముతులూరి, స్నేహా ఉల్లాల్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. "నీలకంఠ" సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో జనవరి 2న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు.





## డిమాండ్ మేరకు 'బ్యాడ్ గాళ్స్' షోలు పెంపు

ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై రేణు దేశాయ్, అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, మొయిన్, రోహన్ సూర్య ముఖ్య తారాగణంతో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' చిత్ర దర్శకుడు ఫణి ప్రదీప్ ధూళిపూడి దర్శకత్వంలో వచ్చిన మరో ఎంటర్‌టైనర్ 'బ్యాడ్ గాళ్స్'. 'కానీ చాలా మంచోళ్లు' అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్ల, ఇమ్మడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఈ చిత్రం క్రిస్మస్ పండుగ కానుకగా డిసెంబర్ 25న విడుదలై మంచి టాక్‌తో సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ విజయోత్సవ వేడుకను నిర్వహించింది. ప్రస్తుతం థియేటర్లు పెంచే పనుల్లో నిర్మాతలున్నారు. మా సినిమాని ఎంతో నిజాయితీగా తీశాం. ఇది అమ్మాయిల కోసం తీసిన చిత్రం. జాతి రత్నాలు మూవీని అమ్మాయిలతో తీస్తే ఎలా ఉంటుందో మా చిత్రం అలా ఉంటుంది అని దర్శకుడు ఫణి ప్రదీప్ ధూళిపూడి అన్నారు.

# 2025 అత్యధిక కలెక్షన్లు సాధించిన తెలుగు సినిమాలు

**2025లో టాలీవుడ్ స్టార్ హీరోల చిత్రాలు బాక్సాఫీస్ వద్ద అదృష్టాన్ని పరీక్షించుకున్నాయి. పవన్ కళ్యాణ్ 'ఓజీ'.. వెంకటేష్ 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు ఈ ఏడాది తెలుగులో సంచలనం సృష్టించాయి. రూ. 300 కోట్ల క్లబ్ లో చేరాయి. రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' నిరాశపరిచింది. తేజ సజ్జా 'మిరాయ్' హిట్ కాగా, నాగ చైతన్య 'తండేల్' కెరీర్ మైలురాయిని అందుకుంది. చివరి చిత్రం 'అఖండ 2' కూడా అద్భుతమైన ఓపెనింగ్స్ సాధించింది. ఓవరాల్ గా 2025లో అత్యధిక గ్రాస్ వసూలు చేసిన తెలుగు సినిమాలు ఇవే..**







1. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'ఓజీ'. దసరాకి తెలుగుతో పాటుగా పలు ప్రధాన భారతీయ భాషల్లో థియేటర్లలో విడుదలైన ఈ పాన్ ఇండియా చిత్రం.. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను సాధించింది. మొదటి రోజే రికార్డు స్థాయి ఓపెనింగ్స్ రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం రూ.308 కోట్లు కలెక్ట్ చేసినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ లెక్కల ప్రకారం, 2025 సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమా ఇదే. ఇప్పటి వరకూ రూ.100 కోట్ల షేర్ లేని పవన్.. ఒకేసారి రూ.300 కోట్ల గ్రాస్ క్లబ్ లో చేరడం గమనార్హం.

2. విక్టరీ వెంకటేష్ హీరోగా డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదలైన ఈ సినిమా.. ప్రేక్షకులను విశేషంగా అలరించింది. ఎవరూ ఊహించని విధంగా వసూళ్లు రాబట్టింది. బాక్సాఫీస్ దగ్గర రూ.303 కోట్లు వసూలు చేసి, రీజనల్ సినిమాల్లో ఇండస్ట్రీ రికార్డ్ క్రియేట్ చేసిందని మేకర్స్ పేర్కొన్నారు. ఓజీ వచ్చే వరకూ వెంకీ మామ సినిమానే ఈ ఏడాది హయ్యెస్ట్ గ్రాస్ రాబట్టిన తెలుగు మూవీ.

3. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కలయికలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ చేంజర్'. భారీ అంచనాలతో సంక్రాంతికి విడుదలైన ఈ చిత్రం డిజాస్టర్ గా మారింది. మొదటి రోజే రూ.186 కోట్లు కలెక్ట్ చేసిందని పోస్టర్ రిలీజ్ చేయడంపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 195 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసిన ఈ సినిమా.. కలెక్షన్ల పరంగా మూడో స్థానంలో నిలిచింది. కాకపోతే పెట్టిన పెట్టుబడికి, వచ్చిన వసూళ్లను కంపేర్ చేసి చూస్తే మాత్రం, ఇది టాలీవుడ్ లో అతి పెద్ద పరాజయాలలో ఒకటిగా రికార్డులకెక్కింది.

4. తేజ సజ్జా హీరోగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందించిన ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'మిరాయ్'. పలు వాయిదాల అనంతరం సెప్టెంబర్ 12న పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్ల గ్రాస్ రాబట్టినట్లుగా చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఇది 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన నాలుగో తెలుగు సినిమా. ఒరిజినల్ గా రూ. 140 కోట్ల మేర గ్రాస్ వచ్చినట్లుగా ట్రేడ్ వర్గాలు పేర్కొన్నారు.

5. తమిళ హీరో ధనుష్, కింగ్ అక్కినేని నాగార్జున ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కుబేర'. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం.. జూన్ 20న పాన్ ఇండియా వైడ్ గా థియేటర్లలో రిలీజ్ చేయబడింది. దీనికి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. కమ్ముల టేకింగ్, ధనుష్, నాగ్ పర్ఫామెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ట్రేడ్ వర్గాల లెక్కల ప్రకారం, ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా రూ.137 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు తెలుస్తోంది.

6. నందమూరి బాలకృష్ణ, డైరెక్టర్ బాబీ కొల్లి కాంబోలో వచ్చిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డాకూ మహారాజ్'. భారీ అంచనాలతో సంక్రాంతి పండక్కి రిలీజైంది. తొలి రోజే హిట్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ఫస్ట్ డే మంచి ఓపెనింగ్స్ సాధించింది. కానీ ఆ తర్వాత నుంచి ఆశించిన స్థాయిలో వసూళు రాబట్టలేకపోయింది. రూ.100 కోట్ల షేర్ కొట్టాలనే అభిమానుల కోరిక తీరలేదు. రూ.100 కోట్ల గ్రాస్ పోస్టర్ దగ్గరే ఆగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ.122 కోట్ల వసూళ్లు అందుకొని, ఈ ఏడాది అత్యధిక కలెక్షన్స్ సాధించిన ఆరో చిత్రంగా నిలిచిందని ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

7. నేచురల్ స్టార్ నాని హీరోగా శైలేష్ కొలను డైరెక్షన్ లో రూపొందిన క్రైమ్ ఇన్వెస్టిగేషన్ మూవీ హిట్ 3: ది థర్డ్ కేస్.'హిట్' ఫ్రాంఛైజ్ లో మూడో భాగంగా విడుదలైన పాన్ ఇండియా సినిమా.. మే నెలలో రిలీజైంది. ప్రేక్షకులను అలరించింది. నాలుగు రోజుల్లోనే రూ.100 కోట్ల గ్రాస్ వచ్చినట్లుగా చిత్ర బృందం అధికారికంగా పోస్టర్ కూడా వదిలింది. ఓవరాల్ గా వరల్డ్ వైడ్ రూ.116 – 120 కోట్ల వరకూ కలెక్షన్స్ వచ్చాయని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నారు.

8. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, డైరెక్టర్ చందూ మొండేటి కాంబోలో వచ్చిన హ్యాట్రిక్ మూవీ తండేల్. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టినట్టు మేకర్స్ అధికారికంగా పోస్టర్ విడుదల చేశారు. ఇది నాగ చైతన్య కెరీర్ లోనే ఫస్ట్ రూ.100 కోట్ల సినిమా.

9. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కింగ్‌డమ్. జూలై 31న థియేటర్లలో విడుదలైంది. బాక్సాఫీస్ దగ్గర రూ.100 కోట్ల క్లబ్ లో చేరినట్లుగా అభిమానులు పోస్టులు అయితే పెట్టారు. ఈ మూవీ రూ.85 కోట్లు వసూలు చేసినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

10. నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కిన 'అఖండ 2' డిసెంబర్ 12న విడుదలయింది. ఇది 2025 లో తెలుగు నుంచి వచ్చిన చివరి పెద్ద సినిమా. భారీ అంచనాలతో రిలీజైన ఈ చిత్రం.. తొలి రోజు రూ.59 కోట్లకి పైగా వసూళ్లు రాబట్టినట్టు మేకర్స్ తెలిపారు. ఇది 2025లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రాల జాబితాలో చేరుతుందని అభిమానులు భావిస్తున్నారు.













PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044